# సులభశైలిలో దివ్యఖుర్ఆన్
# పందొమ్మిదవ కాండము

[ తెలుగు ]

## ترجمة معاني القرآن الكريم - الجزء 19

[اللغة التلغو]


రబువ జాలియాత్

الجاليات بالربوة

అనువాదం : - ఇఖ్బాల్ అహ్మద్

ترجمة: - إقبال أحمد

పునర్విమర్శ : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ

مراجعة: مولانا عبد السلام أمري



రబువ జాలియాత్ - రియాద్

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة بمدينة الرياض

2009 –1430

islamhouse.com

19

بسم الله الرحمن الرحيم

قَالَ رَسُوْلُ اللهِ: خَيْرُكُمْ مَنْ تَعَلَّمَ الْقُرْآنَ وَعَلَّمَهُ (بخاری)

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమాహూ

దైవప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం సెలవిచ్చారు:

"ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పినవాడే మీలో అందరికన్నా ఉత్తముడు." (బుఖారీ)

ادارہ فکر آخرت

Reg. No. 2164

# సులభశైలిలో ఖుర్ఆన్ వ్యాఖ్యానం

# పందొమ్మిదవ భాగం - వఖాలల్లజీన

ఇందులో ఖుర్ఆన్‌తోపాటు దాని అనువాదం, వ్యాఖ్యానం కూడా ఉన్నాయి. దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృత్‌సరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్‌పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కా ముకర్రమహ్ సౌదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం: మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రి
Ph : 9866752878

ప్రకాశకులు:

## ఇదార ఫిక్రె ఆఖిరత్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీగారు

Contact Address:

MOULANA ABDUL SALAM UMRI

Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.

Phone : 94407 24403

## 21-40 వాక్యాల అనువాదం:

21. మా సాన్నిధ్యంలో హాజరు కావలసి ఉన్నది అనే భయంలేని వారు ఇలా అంటారు, "దైవదూతలు మా వద్దకు ఎందుకు పంపబడటం లేదు? మేము మా ప్రభువును ఎందుకు చూడకూడదు?" వారి మనస్సులలో మిక్కిలి అహంభావం ఉన్నది. వారు తమ తలబిరుసుతనంతో హద్దులు మీరిపోయారు. 22. వారు దైవదూతలను చూసే రోజు నేరస్తులకు శుభవార్తల రోజేమీ కాదు - "అల్లాహ్ శరణు" అని వారు కేక వేస్తారు. 23. అప్పుడు వారు చేసి ఉన్న దానినంతటినీ మేము తీసుకుని దుమ్ముమాదిరిగా ఎగురవేస్తాము. 24. ఇక స్వర్గానికి అర్హులైన వారే ఆ రోజున మంచి స్థలంలో ఉంటారు. అంతేకాదు మధ్యాహ్నం విశ్రాంతి కొరకు చక్కని స్థలాన్ని పొందుతారు. 25. ఆకాశాన్ని చీలుస్తూ ఒకే మేఘం ఆ రోజున ప్రత్యక్షమవుతుంది. దైవదూతలు వరుసలు వరుసలుగా దింపబడతారు. 26. ఆ రోజున నిజమైన రాజ్యాధికారం కేవలం కరుణామయుని చేతులలో ఉంటుంది. అది అవిశ్వాసులకు ఎంతో కఠినమైన రోజు. 27. దుర్మార్గపు మానవుడు తన చేతులను కొరుక్కుంటూ ఇలా అంటాడు, "అయ్యో నేను దైవప్రవక్తకు తోడుగా ఉంటే ఎంతబాగుండేది! 28. అయ్యో నా దౌర్భాగ్యం! నేను ఫలానా వ్యక్తితో స్నేహం చేయకుండా ఉంటే ఎంత బాగుండేది! 29. అతడి మాయలోపడి నేను నా వద్దకు వచ్చిన హిత బోధను స్వీకరించలేదు. షైతాను మానవుని విషయంలో నమ్మకద్రోహి అని తేలిపోయింది." 30. దైవప్రవక్త ఇలా అంటాడు, "నా ప్రభూ! నా జాతి వారు ఈ ఖుర్ఆన్‌ను ఒక పరిహాస విషయంగా చేసుకున్నారు." 31. ప్రవక్తా! మేము ఇలానే అపరాధులను ప్రతిదైవప్రవక్తకు శత్రువులుగా చేశాము. నీ కొరకు నీ ప్రభువే మార్గదర్శకత్వం చేయటానికీ, సహాయపడటానికి సరిపోతాడు. 32. అవిశ్వాసులు ఇలా అడుగుతారు, "ఈ వ్యక్తిపై పూర్తి ఖుర్ఆన్ ఒకేసారి ఎందుకు అవతరింపబడలేదు?" అవును, అలా ఎందుకు చేయబడిందంటే, మేము దానిని నీ మనస్సులో నాటుకునేలా చేస్తూ ఉండాలని.

**وَقَالَ الَّذِينَ لَا يَرْجُونَ لِقَاءَنَا لَوْلَا أُنْزِلَ عَلَيْنَا**
الْمَلَائِكَةُ أَوْ نَرَىٰ رَبَّنَا ۗ لَقَدِ اسْتَكْبَرُوا فِي أَنْفُسِهِمْ
وَعَتَوْ عُتُوًّا كَبِيرًا ۝ يَوْمَ يَرَوْنَ الْمَلَائِكَةَ لَا بُشْرَىٰ
يَوْمَئِذٍ لِلْمُجْرِمِينَ وَيَقُولُونَ حِجْرًا مَحْجُورًا ۝ وَقَدِمْنَا
إِلَىٰ مَا عَمِلُوا مِنْ عَمَلٍ فَجَعَلْنَاهُ هَبَاءً مَنْثُورًا ۝ أَصْحَابُ
الْجَنَّةِ يَوْمَئِذٍ خَيْرٌ مُسْتَقَرًّا وَأَحْسَنُ مَقِيلًا ۝ وَيَوْمَ
تَشَقَّقُ السَّمَاءُ بِالْغَمَامِ وَنُزِّلَ الْمَلَائِكَةُ تَنْزِيلًا ۝
الْمُلْكُ يَوْمَئِذٍ الْحَقُّ لِلرَّحْمَٰنِ ۚ وَكَانَ يَوْمًا عَلَى
الْكَافِرِينَ عَسِيرًا ۝ وَيَوْمَ يَعَضُّ الظَّالِمُ عَلَىٰ يَدَيْهِ
يَقُولُ يَا لَيْتَنِي اتَّخَذْتُ مَعَ الرَّسُولِ سَبِيلًا ۝ يَا وَيْلَتَىٰ
لَيْتَنِي لَمْ أَتَّخِذْ فُلَانًا خَلِيلًا ۝ لَقَدْ أَضَلَّنِي عَنِ
الذِّكْرِ بَعْدَ إِذْ جَاءَنِي ۗ وَكَانَ الشَّيْطَانُ لِلْإِنْسَانِ
خَذُولًا ۝ وَقَالَ الرَّسُولُ يَا رَبِّ إِنَّ قَوْمِي اتَّخَذُوا
هَٰذَا الْقُرْآنَ مَهْجُورًا ۝ وَكَذَٰلِكَ جَعَلْنَا لِكُلِّ نَبِيٍّ
عَدُوًّا مِنَ الْمُجْرِمِينَ ۗ وَكَفَىٰ بِرَبِّكَ هَادِيًا وَنَصِيرًا ۝
وَقَالَ الَّذِينَ كَفَرُوا لَوْلَا نُزِّلَ عَلَيْهِ الْقُرْآنُ جُمْلَةً
وَاحِدَةً ۚ كَذَٰلِكَ لِنُثَبِّتَ بِهِ فُؤَادَكَ ۖ وَرَتَّلْنَاهُ
تَرْتِيلًا ۝ وَلَا يَأْتُونَكَ بِمَثَلٍ إِلَّا جِئْنَاكَ بِالْحَقِّ وَأَحْسَنَ
تَفْسِيرًا ۝ الَّذِينَ يُحْشَرُونَ عَلَىٰ وُجُوهِهِمْ إِلَىٰ
جَهَنَّمَ أُولَٰئِكَ شَرٌّ مَكَانًا وَأَضَلُّ سَبِيلًا ۝ وَلَقَدْ
آتَيْنَا مُوسَى الْكِتَابَ وَجَعَلْنَا مَعَهُ أَخَاهُ هَارُونَ

وَزِيرًا ﴿٣٥﴾ فَقُلْنَا اذْهَبَا إِلَى الْقَوْمِ الَّذِينَ كَذَّبُوا
بِآيَاتِنَا فَدَمَّرْنَاهُمْ تَدْمِيرًا ﴿٣٦﴾ وَقَوْمَ نُوحٍ لَمَّا كَذَّبُوا
الرُّسُلَ أَغْرَقْنَاهُمْ وَجَعَلْنَاهُمْ لِلنَّاسِ آيَةً ۖ وَأَعْتَدْنَا
لِلظَّالِمِينَ عَذَابًا أَلِيمًا ﴿٣٧﴾ وَعَادًا وَثَمُودَا وَأَصْحَابَ
الرَّسِّ وَقُرُونًا بَيْنَ ذَٰلِكَ كَثِيرًا ﴿٣٨﴾ وَكُلًّا ضَرَبْنَا لَهُ
الْأَمْثَالَ ۖ وَكُلًّا تَبَّرْنَا تَتْبِيرًا ﴿٣٩﴾ وَلَقَدْ أَتَوْا عَلَى الْقَرْيَةِ
الَّتِي أُمْطِرَتْ مَطَرَ السَّوْءِ ۚ أَفَلَمْ يَكُونُوا يَرَوْنَهَا ۚ بَلْ
كَانُوا لَا يَرْجُونَ نُشُورًا ﴿٤٠﴾ وَإِذَا رَأَوْكَ إِنْ يَتَّخِذُونَكَ

(ఈ ఉద్దేశంతోనే) మేము దానిని ఒక ప్రత్యేకమైన క్రమంతో వేర్వేరు భాగాలుగా రూపొందించాము. 33. ఇంకా (ఇందులో ఈ హేతువు కూడ ఉంది) వారు నీ ముందు ఏదైనా వినూత్న విషయాన్ని (వింత ప్రశ్నను) తీసుకువచ్చినప్పుడల్లా దానికి సరియైన జవాబును మేము సకాలంలో నీకు ఇచ్చాము. ఉత్తమమైన రీతిలో విషయాన్ని విస్పష్టం చేశాము. 34. బోర్లగా నరకం వైపునకు నెట్టబడనున్న వారి పరిస్థితి ఎంతో చెడ్డది, వారిమార్గం ఎంతో తప్పైనది. 35. మేము మూసాకు గ్రంథాన్ని ఇచ్చాము. అతని సోదరుడు హారూన్‌ను అతనికి సహాయకుడుగా చేశాము. 36. వారితో ఇలా అన్నాము, "మా ఆయతులను తిరస్కరించిన జాతి వద్దకు వెళ్లండి." చివరకు మేము ఆ జాతి ప్రజలను నాశనం చేసి వేశాము. 37. ఇదే గతి నూహు జాతి వారికి పట్టింది; వారు దైవప్రవక్తలను తిరస్కరించారు. మేము వారిని ముంచి వేశాము. ప్రపంచ ప్రజలందరికీ గుణపాఠం గరపే గుర్తుగా చేశాము. ఆ దుర్మార్గుల కొరకు ఒక వ్యధాభరితమైన శిక్షను సిద్ధపరచి ఉంచాము. 38. ఈ విధంగానే ఆద్ జాతివారు, సమూద్ జాతి వారు, అర్‌రస్ ప్రజలు, ఇంకా ఆ మధ్యకాలంలో ఎన్నో తరాల వారు నాశనం చేయబడ్డారు. 39. వారిలో ప్రతి ఒక్కరికీ మేము (పూర్వం నాశనమైనవారి) దృష్టాంతా లను ఇచ్చి నచ్చజెప్పాము. చివరకు ప్రతి ఒక్కరినీ నాశనం చేశాము. 40.వారు ఆ పట్టణం మీదుగా ప్రయాణం చేశారు. దాని మీద వినాశకరమైన వర్షం కురిపించబడింది. వారు దాని స్థితిని చూచి ఉండరా? అయినా వారు మరణానంతరం మరొక జీవితం సంభవ మని తలంచరు.

---

**వాక్యాల సంబంధం:** వెనుకటి వాక్యాల్లో ప్రవక్త (స) మరియు ఖుర్‌ఆన్ పట్ల అవిశ్వాసుల అభ్యంతరాలకు సాక్ష్యాధారాల ఆధారంగా సమాధానం ఇవ్వబడింది. ఈ వాక్యాల్లో ప్రవక్త ముహమ్మద్ (స)కు, విశ్వాసులకు సహనం పాటించమని, నిలకడగా ఉండమని అల్లాహ్ (త) తప్పకుండా వారికి సాఫల్యం ప్రసాదిస్తాడని ఉపదేశిస్తూ అవిశ్వాసులు, విగ్రహారాధకులు అసాఫల్యానికి గురిఅవుతారని తెలియజేయటం జరిగింది.

**21-40 వాక్యాల వ్యాఖ్యానం:**

21, 22.మక్కా అవిశ్వాసులు ప్రవక్త ముహమ్మద్ (స) యొక్క సత్యసంధతను శంకించేవారు. ఇదంతా వారి అహంకారం, మరణానంతర జీవితం పట్ల తిరస్కారం యొక్క ఫలితమే. ఒకవేళ ముహమ్మద్ (స) ప్రవక్త అయితే ఆకాశం నుండి దైవదూతలను మా వద్దకు ఎందుకు పంపించరు? వారు అతని దైవదౌత్యం గురించి సాక్ష్యం ఇవ్వటానికి లేదా ముహమ్మద్ (స) ప్రవక్త అని మా ప్రభువే వచ్చి ఎందుకు తెలియపర్చడు? అంటూ అనుమానాలు వ్యక్తం చేసేవారు.

ఇవన్నీ వారి అహంకారం ఫలితం అనీ, వీరు అహంభావం వల్ల ఇలా ప్రవర్తిస్తున్నారనీ, దైవదాస్యాన్ని, దైవవిధేయతను వదలి తలబిరుసుతనానికి గురయ్యారని అల్లాహ్ (త) సెలవిచ్చాడు. అందువల్లే భుజాలు ఎగురవేస్తూ నోటితో దురుసుతనంగా అల్లాహ్ వచ్చి అతను ప్రవక్త అని ధృవీకరించాలని పట్టుబడుతున్నారు. ఖుర్‌ఆన్ వంటి ఇంత గొప్ప గ్రంథం ముహమ్మద్ (స) దైవప్రవక్త అనే ధృవీకరణకు చాలదా? దైవదూతలు వారి వద్దకు ముహమ్మద్(స) దైవప్రవక్త అని సాక్ష్యం ఇవ్వటానికి రారు. అయితే మరణ సమయంలో, లేదా తీర్పు దినంనాడు దైవాగ్రహం, శిక్షల శుభవార్తలను తీసుకొని తప్పకుండా వారి వద్దకు వస్తారు. ఇంకా ఈనాడు మీ

కొరకు ఎటువంటి శుభవార్తగానీ, క్షమాపణగానీ లేదని పైగా స్వర్గం మీ కొరకు నిషేధించబడిందని తెలియజేస్తారు అని పేర్కొనబడింది.

23. తీర్పు మైదానంలోని అవిశ్వాసుల పరిస్థితిని తెలుపటం జరిగింది. ఇహలోకంలో వారు చూపుగోలు కోసం చేసిన కర్మలన్నిటినీ వ్యర్థం చేయటం జరుగుతుంది. వాటికి ఎటువంటి విలువ ఇవ్వటం జరుగదు. అవన్నీ గాలిలో ధూళిలా మారిపోతాయి. సూరె ఇబ్రాహీమ్‌లో అల్లాహ్ (త) ఈ విధంగా పేర్కొన్నాడు. "అవిశ్వాసుల కర్మలు తుఫాను గాలులు ఎగురవేసుకుపోయిన ధూళిలా మారిపోతాయి." (ఇబ్రాహీమ్-18) (తైసీరుర్రహ్మాన్)

స్వర్గవాసుల నివాస స్థలాలు, పడకలు అతి సుందరంగా ఉంటాయి. చూపులను ఆకట్టుకునేలా ఉంటాయి. సూరే హషర్‌లో అల్లాహ్ ఈ విధంగా పేర్కొన్నాడు: "నరకవాసులు, స్వర్గవాసులు సమానులుకాలేరు. స్వర్గ వాసులే సాఫల్యం పొందుతారు. (అల్ హష్ర్-20). స్వర్గవాసులు గొప్పగొప్ప స్థానాల్లో శాంతి భద్రతగలుగల బాల్కనీలలో సుఖాలను అనుభవిస్తూ ఉంటారు. అంతేకాక అక్కడ వారు శాశ్వతంగా ఉంటారు. (ఫుర్ఖాన్-76) వీరికి వ్యతిరేకంగా నరకవాసులు రకరకాల శిక్షలు అనుభవిస్తూ ఉంటారు. విచారిస్తూ అవమానం భరిస్తూ చేతులు నులుపుకుంటూ ఉంటారు. (ఫుర్ఖాన్-66) వీరి నివాస స్థలాలు అసహ్యంగా, అపరిశుద్ధంగా, నీచంగా, భయంకరంగా ఉంటాయి. స్వర్గవాసులకు వారి సత్కార్యాలకు బదులుగా స్వర్గం లభిస్తుంది. దానికి తోడు నరకవిముక్తి కూడా లభిస్తుంది. వీరు అదృష్టవంతులని నరకవాసులు దురదృష్టవంతులని సూచించడం జరిగింది.

తీర్పు దినం నాడు ఇద్దరు వ్యక్తుల్ని తీసుకురావటం జరుగుతుంది. వారిలో ఒకడు ఇహలోకంలో చక్రవర్తి అయి ఉంటాడు. అతన్ని విచారించడం జరుగుతుంది. అతని వద్ద ఒక్క పుణ్యం కూడా మిగలదు చివరికి అల్లాహ్ ఆదేశం మేరకు అతన్ని నరకంలో పడవేయటం జరుగుతుంది. వారిలో మరో వ్యక్తి బిచ్చగాడై ఉంటాడు. ఇహలోకంలో ఒక్క కంబలి మాత్రమే ఉండేది. అతన్ని విచారించడం జరుగుతుంది. అప్పుడతను, 'నీవు నాకు ఏమీ ప్రసాదించి ఉండలేదు ప్రభూ విచారించడానికి" అని విన్నవించుకుంటాడు. దానికి అల్లాహ్ (త) "నా దాసుడు సత్యం పలుకుతున్నాడు ఇతన్ని విడిచి పెట్టండి అని అంటాడు. అల్లాహ్ ఆదేశానుసారం అతన్ని స్వర్గంలోనికి తీసుకు వెళ్ళటం జరుగుతుంది. అల్లాహ్ తదుపరి ఆదేశం వరకు ఆ ఇద్దరూ స్వర్గ నరకాలలో ఉంటారు. ఆ తరువాత స్వర్గవాసిని (పూర్ణచంద్రుడిలా వెలుగుతూ ఉంటాడు) పిలిచి స్వర్గపరిస్థితులను గురించి ప్రశ్నించటం జరుగుతుంది. దానికి అతను అది చాలా గొప్ప నివాస స్థలం అని అంటాడు. ఆ తరువాత అతన్ని మళ్ళీ స్వర్గంలోనికి వెళ్ళవలసిందిగా ఆదేశించటం జరుగుతుంది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

తీర్పు దినం నాడు ఆకాశం పగిలిపోతుంది. అంతా మేఘాలుగా ఉంటుంది. సృష్టితాలు, దైవదూతలు ఉన్న తీర్పు మైదానంలో విచారించేందుకు అల్లాహ్ ప్రత్యక్షమవుతాడు. (అల్‌బఖరహ్-210లో కూడా దీని గురించి ప్రస్తావించటం జరిగింది.) (అహ్సనుల్ బయాన్)

తీర్పు దినం నాడు ప్రవక్త (స) తన సంఘానికి వ్యతిరేకంగా ఫిర్యాదు చేస్తారు. తీర్పుదినం నాడు ప్రవక్త (స) తన సంఘంలోని అవిధేయులపై ఫిర్యాదు చేస్తారు. ఓ ప్రభూ! నా సంఘం ఖుర్ఆన్‌ను త్యజించింది అని ఫిర్యాదు చేస్తారు. ఎందుకంటే అవిశ్వాసులు ఖుర్ఆన్ పట్ల శ్రద్ధ వహించేవారుకారు, దాన్ని వినేవారు కారు. (ఫుస్సిలత్ 41-26) అవిశ్వాసులు "దీన్ని వినకండి, ఇంకా దీన్ని పఠించేటప్పుడు అల్లర్లు చేయండి" అని పరస్పరం చెప్పుకునేవారు. అంటే ఇదే ఖుర్ఆన్‌ను త్యజించడం. దీన్ని విశ్వసించకపోవటం, దీన్ని ధృవీకరించకపోవటం,దాన్ని పఠించకపోవటం, అర్థం చేసుకునే ప్రయత్నం చేయకపోవటం, దాని ఆదేశాలను పాటించకపోవటం, నిషిద్ధాలకు దూరంగా ఉండకపోవటం, ఎగతాళిగా ప్రవర్తించటం అన్నమాట. ఇవన్నీ ఖుర్ఆన్‌ను త్యజించటం అవుతుంది. అల్లాహ్ (త) మనందరినీ వాటి నుండి దూరంగా ఉంచుగాక. మనందరికీ సన్మార్గం ప్రసాదించుగాక. (ఆమీన్)

(తఫ్సీర్ ఇబ్నెకసీర్)

అహంకారం, అహంభావం కలిగి ఉన్న అవిశ్వాసులు ఎలాంటి కారణం లేకుండా తౌరాతు, ఇంజీలు, జబూర్ ఒకేసారి అవతరించబడినట్లు ఖుర్‌ఆన్ కూడా ఒకేసారి ఎందుకు అవతరించబడలేదు అని అభ్యంతరాలు వ్యక్తం చేసేవారు. ఇలా అభ్యంతరం తెలిపే హక్కు వారికి ఎంతమాత్రం లేదు. ఇది వారి క్రూరత్వం, అహంభావం యొక్క ఫలితమే. వారి ఈ అభ్యంతరాల వల్ల ప్రవక్త (స)కు చాలా బాధకలిగేది. అందువల్ల అల్లాహ్ (త) ప్రవక్త (స)కు నిశ్చింతగా ఉండమని మీ హృదయాన్ని దృఢపరచడానికి మిమ్మల్ని ప్రోత్సహించడానికి ఈ ఖుర్‌ఆన్‌ను వాక్యాల రూపంలో, సూరాల రూపంలో అవతరింపజేయడం జరిగిందని పేర్కొనడం జరిగింది. భూమి వర్షపు నీరు పడగానే జీవామృతాన్ని పొంది రకరకాల ధాన్యాలను, ఫలాలను పండిస్తుంది. అంతేకాకుండా పఠించడానికి, జ్ఞాపకం ఉంచటానికి, దాన్ని ఆచరించటానికి సౌకర్యంగా ఉండేందుకు దీన్ని భాగాలుగా అవతరింపజేయడం జరిగింది అని వివరించడం జరిగింది. దీని గురించి అల్లాహ్ సూరె బనీ ఇస్రాయీల్ 106వ వాక్యంలో కూడా పేర్కొనడం జరిగింది. (తైసీరుర్రహ్మాన్)

---

## 41-60 వాక్యాల అనువాదం:

إِلَّا هُزُوًا أَهٰذَا الَّذِي بَعَثَ اللّٰهُ رَسُولًا ۝ إِن كَادَ
لَيُضِلُّنَا عَنْ آلِهَتِنَا لَوْلَا أَن صَبَرْنَا عَلَيْهَا ۚ وَسَوْفَ
يَعْلَمُونَ حِينَ يَرَوْنَ الْعَذَابَ مَنْ أَضَلُّ سَبِيلًا ۝
أَرَأَيْتَ مَنِ اتَّخَذَ إِلٰهَهُ هَوَاهُ أَفَأَنتَ تَكُونُ عَلَيْهِ
وَكِيلًا ۝ أَمْ تَحْسَبُ أَنَّ أَكْثَرَهُمْ يَسْمَعُونَ أَوْ يَعْقِلُونَ
إِنْ هُمْ إِلَّا كَالْأَنْعَامِ بَلْ هُمْ أَضَلُّ سَبِيلًا ۝ أَلَمْ تَرَ
إِلَىٰ رَبِّكَ كَيْفَ مَدَّ الظِّلَّ وَلَوْ شَاءَ لَجَعَلَهُ سَاكِنًا
ثُمَّ جَعَلْنَا الشَّمْسَ عَلَيْهِ دَلِيلًا ۝ ثُمَّ قَبَضْنَاهُ إِلَيْنَا
قَبْضًا يَسِيرًا ۝ وَهُوَ الَّذِي جَعَلَ لَكُمُ اللَّيْلَ لِبَاسًا
وَالنَّوْمَ سُبَاتًا وَجَعَلَ النَّهَارَ نُشُورًا ۝ وَهُوَ الَّذِي
أَرْسَلَ الرِّيَاحَ بُشْرًا بَيْنَ يَدَيْ رَحْمَتِهِ ۚ وَأَنزَلْنَا مِنَ
السَّمَاءِ مَاءً طَهُورًا ۝ لِّنُحْيِيَ بِهِ بَلْدَةً مَّيْتًا وَنُسْقِيَهُ

41. వారు నిన్ను చూచినప్పుడు నిన్ను పరిహాసనీయ వస్తువుగా చేసుకుంటారు. ఇలా అంటారు: "ఈ వ్యక్తినేనా దేవుడు ప్రవక్తగా చేసి పంపినది? 42. మేము మా దేవుళ్ల పట్ల విశ్వాసంపై స్థిరంగా ఉండకపోయి నట్లయితే, ఇతను మమ్మల్ని మార్గం తప్పించి వాటికి దూరం చేసి ఉండేవాడు." సరే మంచిది, శిక్షను చూచి నప్పుడు మార్గభ్రష్టత్వంలో ఎవరు ఎక్కువ దూరం వెళ్లిపోయారో స్వయంగా వారే తెలిసికొనే సమయం ఎంతో దూరంలో లేదు. 43. తన మనోవాంఛను తన దేవుడుగా చేసుకున్న వ్యక్తి యొక్క స్థితిని ఎప్పుడైనా నీవు గమనించావా? నీవు అలాంటి వ్యక్తిని రుజు మార్గానికి తెచ్చే బాధ్యతను స్వీకరించగలవా? 44. వారిలో చాలా మంది వింటారని, అర్థం చేసుకుంటారని నీవు అనుకుంటున్నావా? వారు పశువులలాంటివారు, కాదు వాటి కంటే కూడ దిగజారిపోయినవారు. 45. నీ ప్రభువు ఎలా నీడను విస్తరింపజేస్తాడో నీవు చూడలేదా? ఒకవేళ ఆయన కోరితే, దానిని శాశ్వతమైన నీడగా చేసేవాడు. మేము సూర్యుణ్ణి దానికి మార్గదర్శిగా చేశాము. 46. తరువాత (సూర్యుడు పైకి లేస్తూ పోయే కొద్దీ) మేము ఈ నీడను క్రమక్రమంగా మా వైపునకు లాక్కుంటూ పోతాము. 47. మీకొరకు రాత్రిని వస్త్రం గానూ, నిద్రను మృత్యుశాంతిగానూ, పగలును బ్రతికి లేచే సమయంగాను చేసినవాడు అల్లాహ్‌యే. 48.తన కారుణ్యానికి ముందు గాలులను శుభవార్తలుగా చేసి

مِمَّا خَلَقْنَآ اَنْعَامًا وَّاَنَاسِيَّ كَثِيْرًا ۝ وَلَقَدْ صَرَّفْنٰهُ
بَيْنَهُمْ لِيَذَّكَّرُوْا ۖ فَاَبٰٓى اَكْثَرُ النَّاسِ اِلَّا كُفُوْرًا ۝ وَلَوْ
شِئْنَا لَبَعَثْنَا فِيْ كُلِّ قَرْيَةٍ نَّذِيْرًا ۝ فَلَا تُطِعِ الْكٰفِرِيْنَ
وَجَاهِدْهُمْ بِهٖ جِهَادًا كَبِيْرًا ۝ وَهُوَ الَّذِيْ مَرَجَ الْبَحْرَيْنِ
هٰذَا عَذْبٌ فُرَاتٌ وَّهٰذَا مِلْحٌ اُجَاجٌ ۚ وَجَعَلَ بَيْنَهُمَا
بَرْزَخًا وَّحِجْرًا مَّحْجُوْرًا ۝ وَهُوَ الَّذِيْ خَلَقَ مِنَ الْمَآءِ
بَشَرًا فَجَعَلَهٗ نَسَبًا وَّصِهْرًا ۗ وَكَانَ رَبُّكَ قَدِيْرًا ۝ وَ
يَعْبُدُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ مَا لَا يَنْفَعُهُمْ وَلَا يَضُرُّهُمْ ۗ وَكَانَ
الْكَافِرُ عَلٰى رَبِّهٖ ظَهِيْرًا ۝ وَمَآ اَرْسَلْنٰكَ اِلَّا مُبَشِّرًا وَّ
نَذِيْرًا ۝ قُلْ مَآ اَسْـَٔلُكُمْ عَلَيْهِ مِنْ اَجْرٍ اِلَّا مَنْ شَآءَ
اَنْ يَّتَّخِذَ اِلٰى رَبِّهٖ سَبِيْلًا ۝ وَتَوَكَّلْ عَلَى الْحَيِّ الَّذِيْ
لَا يَمُوْتُ وَسَبِّحْ بِحَمْدِهٖ ۗ وَكَفٰى بِهٖ بِذُنُوْبِ عِبَادِهٖ خَبِيْرًا ۝
الَّذِيْ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ وَمَا بَيْنَهُمَا فِيْ سِتَّةِ
اَيَّامٍ ثُمَّ اسْتَوٰى عَلَى الْعَرْشِ ۚ اَلرَّحْمٰنُ فَسْـَٔلْ بِهٖ
خَبِيْرًا ۝ وَاِذَا قِيْلَ لَهُمُ اسْجُدُوْا لِلرَّحْمٰنِ قَالُوْا وَمَا
الرَّحْمٰنُ ۗ اَنَسْجُدُ لِمَا تَاْمُرُنَا وَزَادَهُمْ نُفُوْرًا ۝ تَبٰرَكَ

పంపేవాడూ ఆయనే. తరువాత ఆకాశం నుండి పరిశుద్ధ జలాన్ని అవతరింపజేస్తాడు. 49. దాని ద్వారా ఒక మృత ప్రదేశానికి ప్రాణం పోస్తాడు. తన సృష్టిలోని ఎన్నో జంతువులకు, ఎంతో మంది మానవులకు దప్పిక తీర్చుతాడు. 50. మేము ఈ అద్భుతాన్ని వారు గుణ పాఠం నేర్చుకోవాలని మాటిమాటికీ వారి ముందు ప్రదర్శిస్తాము. కాని అధిక సంఖ్యాకులు అవిశ్వాసం, కృతఘ్నతలు తప్ప మరొక వైఖరిని అవలంబించటానికి తిరస్కరిస్తున్నారు. 51. ఒకవేళ మేము కోరినట్లయితే, ఒక్కొక్క ఊరిలో ఒక్కొక్క హెచ్చరిక చేసేవాణ్ణి ప్రభవింప జేసి ఉండేవారమే. 52. కనుక ప్రవక్తా! అవిశ్వాసుల మాటను ఎంతమాత్రం నమ్మకు. ఈ ఖుర్‌ఆన్‌ను ద్వారా వారితో మహత్తరమైన పోరాటం జరుపు. 53. రెండు సముద్రాలనూ కలిపి ఉంచినవాడు ఆయనే. ఒకటేమో రుచికరమైనది, మధురమైనదీను. రెండోది చేదైనది, ఉప్పైనదీను. ఆ రెంటి మధ్య ఒక తెర అడ్డంగా ఉన్నది. అది వాటిని కలసిపోకుండా ఆపి ఉంచే అవరోధం. 54. ఆయనే నీటితో మానవుణ్ణి సృష్టించాడు. తరువాత అతని ద్వారా తమ వంశము, అత్తవారి వంశము అనే రెండు వేర్వేరు బంధుత్వవు క్రమాలను రూపొందించాడు. నీ ప్రభువు సర్వశక్తి సంపన్నుడు. 55. అయినా, మానవులు అల్లాహ్‌ను కాదని తమకు లాభంగాని, నష్టంగాని కలిగించలేని వారిని పూజిస్తున్నారు. అదీగాక, అవిశ్వాసి తన ప్రభువునకు వ్యతిరేకంగా ప్రతి తిరుగుబాటుదారుడికి సహాయపడుతున్నాడు. 56. ప్రవక్తా! నిన్ను మేము కేవలం ఒక శుభవార్తాహరునిగా, హెచ్చరికచేసేవానిగా మాత్రమే పంపాము. 57. కనుక వారితో ఇలా అను, "నేను ఈ పనికై మిమ్మల్ని ఏ ప్రతిఫలాన్నీ కోరను. ఇష్టమున్న వ్యక్తి తన ప్రభువు మార్గాన్ని అవలంబించ టమే నా ప్రతిఫలం." 58. ప్రవక్తా! సజీవుడూ, ఎన్నడూ మరణించనవాడూ అయిన దేవునిపై నమ్మకం ఉంచు. ఆయనను స్తుతించటంతోపాటు ఆయన పవిత్రతను కొనియాడు. తన దాసుల పాపాలను గురించి కేవలం ఆయనకు తెలిస్తే చాలు. 59. ఆయన ఆరుదినాలలో భూమినీ, ఆకాశాలనూ, భూమ్యాకాశాల మధ్య ఉన్న సకల వస్తుజాలాన్ని సృష్టించాడు. తరువాత ఆయనే 'అర్ష్' (అధికార పీఠం)ను అధిష్టించాడు. ఆయన కరుణామయుడు, ఆయన ఘనతను గురించి ఎరిగిన వాడిని అడుగు. 60. ఆ కరుణా మయునికి సజ్దా చేయండి అని వారితో అన్నప్పుడు వారు ఇలా అంటారు; "ఈ కరుణామయుడన్నది ఏమిటి? నీవు చెప్పిన దానికల్లా మేము సజ్దా చేయవలసిందేనా?" ఈ సందేశం వారి ద్వేషాన్ని మరింత అధికమే చేస్తుంది.

వాక్యాల సంబంధం: దైవప్రవక్తనూ, దైవగ్రంథాన్ని తిరస్కరించిన వారి పర్యవసానం చాలా భయంకరంగా వీపరీతంగా ఉంటుందని పై వాక్యాల్లో పేర్కొనడం జరిగింది.

ఇప్పుడు ఈ వాక్యాల్లో ఖుర్‌ఆన్ సందేశాన్ని తిరస్కరిస్తున్న వారు జంతువుల వంటివారని, బుద్ధిహీనులని, తమ

మనోకాంక్షలకు దాసులయి ఉన్నారని, వక్రమార్గాన్ని అవలంభిస్తున్నారనీ, కనీసం వినటానికి, అర్థం చేసుకోవటానికి కూడా సంసిద్ధులు కావటం లేదనీ అంధుల్లా, చెవిటివారిలా ప్రవర్తిస్తున్నారని, ఇటువంటి వారు మీ నుండి మహత్యాలు కోరుతున్నారని, ఈ ఖుర్‌ఆన్ మహాత్యాలన్నిటి కంటే గొప్ప మహత్యమని కనుక దీని సందేశాన్నే వారికి అందజేయండి. దీని గురించే వారికి వివరించండి. దీని సందేశ ప్రచారమే చేయండి.

ఒకవేళ వారు ఖుర్‌ఆన్ సందేశాన్ని తిరస్కరించినా, వినకపోయినా, దానిపట్ల అసభ్యంగా ప్రవర్తించినా ఇది వారి పొరపాటు. ఖుర్‌ఆన్ సందేశాన్ని ప్రచారం చేయడం ఒక్కటే మీ బాధ్యత. వారు చేసిందానికి వారు తప్పకుండా శిక్షను అనుభవిస్తారు.

## 41-60 వాక్యాల వ్యాఖ్యానం:

మక్కా అవిశ్వాసులు ప్రవక్త (స)ను ఎక్కడ చూచినా, అతనివైపు సైగ చేస్తూ నీచమైన, అవమానకరమైన విధంగా ఎగతాళి చేస్తూ అల్లాహ్ (త) ప్రవక్తగా చేసి పంపింది ఇతన్నేనా? అంటే అల్లాహ్ దృష్టి ఇతని తప్ప మరెవరిపై పడలేదా? మనం వీడి మాయ నుండి తప్పించుకున్నాం, మన ధర్మంపై మనం నిలకడగా ఉన్నాం. లేకపోతే మనల్ని మన విగ్రహాలనుండి దూరం చేసేవాడే అని ఎగతాళి చేసేవారు.

వారు తమ కళ్ళతో ఇహలోకంలో లేదా పరలోకంలో దైవశిక్షను చూసినప్పుడు ఎవరు వక్రమార్గంలో పడి ఉన్నారో వారికి తెలిసిపోతుంది" అని అల్లాహ్ పేర్కొన్నాడు. ఇహలోక శిక్షగా వారిని బద్ర్ మైదానంలో నీచంగా సంహరించడం జరిగింది. ప్రవక్త (స) మరియు విశ్వాసులు సన్మార్గంపై, అవిశ్వాసులు, విగ్రహారాధకులు వక్రమార్గంపై ఉన్నారనడానికి ఇదొక్క సాక్ష్యం చాలు.

ప్రవక్త (స)ను ఓదార్చుతూ తమ మనోకాంక్షలను అనుసరిస్తున్నవారు ఈనాడు ఒక విగ్రహాన్ని పూజిస్తారు, రేపు మరో విగ్రహం ఏదైనా అంతకంటే అందంగా కనబడితే దీన్ని వదలి దాని వెంట పడతారు. ఇలాంటి నీచులు సన్మార్గాన్ని స్వీకరించగలరా? లేదు, అలాంటప్పుడు వారిని వారి స్థితిలోనే వదలివేయండి. (తైసీరుర్రహ్మాన్)

## దైవం ఉనికి, ఆయన శక్తిసామర్థ్యాలు:

దైవం ఉనికిని, ఆయన శక్తిసామర్థ్యాలను నిరూపించే సాక్ష్యాధారాలను పేర్కొనడం జరిగింది. అల్లాహ్ (త) విభిన్నమైన పదార్థాలను, వస్తువులను, పరిస్థితులను, జంతువులను, పక్షులను సృష్టించి వ్యాపింపజేశాడు. అల్లాహ్ తలచుకుంటే అంతా రాత్రిమయం చేయగలడు లేదా అంతా పగటిమయం చేయగలడు. (సూరహ్ ఖసస్-28-71ని తప్పకుండా చదవండి.)

నిర్జీవ భూమి అంటే చాలా కాలంగా వర్షాలు పడక, పడినా అందులో పంటలు పండక, పంటలకు తగని భూమి అని అర్థం. వర్షం కురియుగానే అది సజీవంగా తయారవుతుంది. అందులో రకరకాల ధాన్యాలు, ఫలాలు, పంటలు పండుతాయి. పంటలు కళకళలాడుతూ ఉంటాయి. (సూరహ్ హజ్ 22-5) అల్లాహ్ నీటి ద్వారా ప్రాణులను సృష్టించాడు, నీటి ద్వారా ప్రాణుల దాహాన్ని తీరుస్తాడు. నీటి ద్వారా ఆహారాన్ని పండిస్తాడు. నీటి ద్వారా ఉపాధి ప్రసాదిస్తాడు.

అల్లాహ్ (త) తాను ఎక్కడ కోరితే అక్కడ వర్షాన్ని కురిపిస్తాడు. మేఘాలు గాలిలో ప్రయాణిస్తూ ఉంటాయి. కాని వాటికి ఎక్కడ కురవమని ఆదేశం లభిస్తే అక్కడే కురుస్తాయి. అంటే మేఘాలు కూడా అల్లాహ్ ఆదేశాలను తిరస్కరించలేవు. ధిక్కరించలేవు. అశ్రద్ధ వహించలేవు. ఇందులో కూడా అల్లాహ్ వివేకం, కారుణ్యం ఉన్నాయి. ఇబ్నె అబ్బాస్ ఇలా అంటున్నారు: ప్రతి సంవత్సరం వర్షాలు పడతాయి. అల్లాహ్ తాను కోరిన విధంగా ఆదేశాలు

జారిచేస్తాడు. కొన్నిచోట్ల వర్షం కురిస్తుంది. మరికొన్ని చోట్ల వర్షం కురియదు. ఆ తరువాత ఈ వాక్యం పఠించారు. వర్షం కురవనివారు తమపై అల్లాహ్ ఆగ్రహం అవతరించిందని గ్రహించాలి. పశ్చాత్తాపం చెందాలి, తమ్ముతాము సరిదిద్దు కోవాలి. అదే విధంగా అల్లాహ్ (త) మరణించిన తరువాత కూడా సజీవం చేసే శక్తి కలిగి ఉన్నాడు అని గ్రహించాలి.

కొందరు అజ్ఞానులు గ్రహాలవల్ల, నక్షత్రాల వల్ల వర్షాలు కురవడం లేదని కరవు తాండవించిందని భావిస్తారు. ఇది మహాపరాధం. ఎందుకంటే ప్రతి విషయం ప్రతి వస్తువు అల్లాహ్ చేతుల్లోనే ఉంది. ఇటువంటి వారే కృతఘ్నులు, ద్రోహులు. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

అల్లాహ్ (త) రెండు మహా నదులను ప్రవహింపజేశాడు. రెండూ సరిసమానంగా ప్రవహిస్తూ ఉంటాయి. ఒక దాని నీళ్లు తియ్యగా ఉంటాయి. మరో దాని నీళ్లు ఉప్పగా ఉంటాయి. కాని అవి రెండూ ఎంత మాత్రం కలువవు. అల్లాహ్ వాటి మధ్య కనబడని సూక్ష్మపొరను ఏర్పాటు చేసి ఉంచాడు. ఇది కూడా అల్లాహ్ ఒక్కడే అనటానికి నిదర్శనం. ఈ వాస్తవాన్ని సూరె రహ్మాన్‌లో 19,20 వాక్యాల్లో పేర్కొనడం జరిగింది.

అల్లాహ్ (త) మానవుడ్ని నీచమైన వీర్యపు చుక్క ద్వారా సృష్టించాడు. ఆ తరువాత సంరక్షించబడి పెరిగి పెద్దవాడౌతాడు. వారిలో కొందరు పురుషులు, మరికొందరు స్త్రీలు అవుతారు. వీరి సంబంధాలు వారి తండ్రుల, తాతల వైపు వెళుతుంది. వివాహం అయిన తరువాత భార్య తరపున కూడా సంబంధాలు ఏర్పడుతాయి. ఈ సంబంధాలన్నీ ఒక్క వీర్యపు బొట్టు ద్వారా ఏర్పడతాయి. ఇదంతా అల్లాహ్ వివేకమూ మరియు అనుగ్రహమే. అంటే అల్లాహ్ (త) సర్వశక్తులూ, యుక్తులూ గలవాడు అని అర్థం.

మక్కా అవిశ్వాసులు, విగ్రహారాధకులు ఒకే ఒక్క అల్లాహ్‌ను ఆరాధించాలి. కాని వారు ప్రతిఫలం ఇవ్వలేని, లాభనష్టాలు చేకూర్చలేని, సహాయం చేయలేని విగ్రహాలను పూజిస్తున్నారు. అంటే వారు విగ్రహాలను కాదు వాస్తవంగా షైతానును ఆరాధిస్తున్నారు. షైతాన్ వారిని విగ్రహారాధన చేయమని ప్రోత్సహిస్తున్నాడు. ఆ తరువాత మేము మిమ్మల్ని స్వర్గ శుభవార్త ఇచ్చేవానిగా, నరక హెచ్చరిక చేసేవానిగా చేసి పంపాము.

మీ బాధ్యతను మీరు నెరవేర్చుతూపొండి. వారు ఇస్లాం స్వీకరించటం లేదని మీరు ఎంతమాత్రం ఆందోళనకు గురికాకండి. ఎందుకంటే సన్మార్గ భాగ్యం ప్రసాదించుట మా బాధ్యత. మేము కోరిన వారికి సన్మార్గం ప్రసాదిస్తాము. మేము కోరినవారికి వక్రమార్గానికి గురిచేస్తాము. సన్మార్గం కోరిన వారికి అల్లాహ్ (త) సన్మార్గ భాగ్యం ప్రసాదిస్తాడు. చెడు మార్గాన్ని అవలంభించిన వారికి, దాన్ని కోరుకునేవారికి అల్లాహ్ మార్గభ్రష్టతకు గురిచేస్తాడు. (తైసీరుర్రహ్మాన్)

---

الَّذِي جَعَلَ فِي السَّمَاءِ بُرُوجًا وَجَعَلَ فِيهَا سِرَاجًا وَ
قَمَرًا مُّنِيرًا ۝ وَهُوَ الَّذِي جَعَلَ اللَّيْلَ وَالنَّهَارَ خِلْفَةً
لِّمَنْ أَرَادَ أَن يَذَّكَّرَ أَوْ أَرَادَ شُكُورًا ۝ وَعِبَادُ الرَّحْمَٰنِ
الَّذِينَ يَمْشُونَ عَلَى الْأَرْضِ هَوْنًا وَإِذَا خَاطَبَهُمُ
الْجَاهِلُونَ قَالُوا سَلَامًا ۝ وَالَّذِينَ يَبِيتُونَ لِرَبِّهِمْ
سُجَّدًا وَقِيَامًا ۝ وَالَّذِينَ يَقُولُونَ رَبَّنَا اصْرِفْ عَنَّا

## 61-77 వాక్యాల అనువాదం:

61. ఆకాశంలో బురుజులను నిర్మించినవాడూ, అందులో ఒక దీపాన్ని, ఒక మెరిసే చంద్రుణ్ణి వెలిగించినవాడూ ఎంతో శుభప్రదుడు. 62. ఆయనే రేయింబవళ్లను ఒకదాని వెంట ఒకటి వచ్చేలా చేశాడు, గుణపాఠం నేర్చుకోదలచిన లేదా కృతజ్ఞతలు తెలుపుకోదలచిన ప్రతి వ్యక్తి కోసం. 63. కరుణామయుని దాసులు ఎవరంటే, నేలపై అణకువతో నడిచేవారూ, మూర్ఖులు వారిని పలుకరించినప్పుడు, మీకో సలామ్ అని అనేవారూ, 64. తమ ప్రభువు సన్నిధిలో సాష్టాంగ

عَذَابَ جَهَنَّمَ ۖ إِنَّ عَذَابَهَا كَانَ غَرَامًا ۝ إِنَّهَا سَاءَتْ
مُسْتَقَرًّا وَمُقَامًا ۝ وَالَّذِينَ إِذَا أَنفَقُوا لَمْ يُسْرِفُوا
وَلَمْ يَقْتُرُوا وَكَانَ بَيْنَ ذَٰلِكَ قَوَامًا ۝ وَالَّذِينَ لَا
يَدْعُونَ مَعَ اللَّهِ إِلَٰهًا آخَرَ وَلَا يَقْتُلُونَ النَّفْسَ الَّتِي
حَرَّمَ اللَّهُ إِلَّا بِالْحَقِّ وَلَا يَزْنُونَ ۚ وَمَن يَفْعَلْ ذَٰلِكَ يَلْقَ
أَثَامًا ۝ يُضَاعَفْ لَهُ الْعَذَابُ يَوْمَ الْقِيَامَةِ وَيَخْلُدْ
فِيهِ مُهَانًا ۝ إِلَّا مَن تَابَ وَآمَنَ وَعَمِلَ عَمَلًا صَالِحًا
فَأُولَٰئِكَ يُبَدِّلُ اللَّهُ سَيِّئَاتِهِمْ حَسَنَاتٍ ۗ وَكَانَ اللَّهُ
غَفُورًا رَّحِيمًا ۝ وَمَن تَابَ وَعَمِلَ صَالِحًا فَإِنَّهُ يَتُوبُ
إِلَى اللَّهِ مَتَابًا ۝ وَالَّذِينَ لَا يَشْهَدُونَ الزُّورَ وَإِذَا مَرُّوا
بِاللَّغْوِ مَرُّوا كِرَامًا ۝ وَالَّذِينَ إِذَا ذُكِّرُوا بِآيَاتِ رَبِّهِمْ
لَمْ يَخِرُّوا عَلَيْهَا صُمًّا وَعُمْيَانًا ۝ وَالَّذِينَ يَقُولُونَ
رَبَّنَا هَبْ لَنَا مِنْ أَزْوَاجِنَا وَذُرِّيَّاتِنَا قُرَّةَ أَعْيُنٍ وَ
اجْعَلْنَا لِلْمُتَّقِينَ إِمَامًا ۝ أُولَٰئِكَ يُجْزَوْنَ الْغُرْفَةَ
بِمَا صَبَرُوا وَيُلَقَّوْنَ فِيهَا تَحِيَّةً وَسَلَامًا ۝ خَالِدِينَ
فِيهَا ۚ حَسُنَتْ مُسْتَقَرًّا وَمُقَامًا ۝ قُلْ مَا يَعْبَأُ بِكُمْ رَبِّي
لَوْلَا دُعَاؤُكُمْ ۖ فَقَدْ كَذَّبْتُمْ فَسَوْفَ يَكُونُ لِزَامًا ۝

పడీ, నిలబడి రాత్రులు గడిపేవారు, 65. "మా ప్రభూ, నరకయాతన నుండి మమ్మల్ని కాపాడు, దాని శిక్ష ప్రాణాంతకమైనది, 66. అది ఎంతో చెడు ప్రదేశం, ఎంతో చెడు నివాసం" అని ప్రార్థించేవారు. 67. ఖర్చు పెడితే, దుబారాగానూ ఖర్చు పెట్టకుండా, లోభత్వాన్ని ప్రదర్శించకుండా ఈ రెండు తీవ్రవైఖరుల మధ్య సమతూకాన్ని పాటించేవారు, 68. అల్లాహ్‌ను తప్ప ఏ ఇతర దేవుణ్ణీ వేడుకోనివారు, అల్లాహ్ నిషేధించిన ఏ ప్రాణాన్నీ అన్యాయంగా హతమార్చనివారు, వ్యభిచారానికి పాల్పడనివారు- ఈ పనులను చేసినవాడు ఎవడైనా తన పాపఫలాన్ని పొంది తీరుతాడు; 69. తీర్పు దినంనాడు అతనికి రెట్టింపు శిక్షపడుతుంది. అందులోనే అతడు శాశ్వతంగా హీనస్థితిలో పడి ఉంటాడు. 70. తరువాత పశ్చాత్తాపపడి, విశ్వసించి మంచిపనులు చెయ్యటం ప్రారంభించేవాడు తప్ప. అటువంటి వాడి చెడులను అల్లాహ్ శుభాలుగా మారుస్తాడు. ఆయన క్షమించేవాడు, కరుణించేవాడూను. 71. పశ్చాత్తాపపడి సద్వర్తనాన్ని అవలంబించే వ్యక్తి అల్లాహ్ వైపునకు మరలి వస్తాడు. మరలిరావలసిన రీతిలో - (ఇంకా కరుణామయుని దాసులు ఎలాంటివారంటే) 72. అబద్ధానికి సాక్షులుకానివారు, వ్యర్థమైనవాటి వైపుగా పోవటం జరిగితే, సంస్కారవంతులు మాదిరిగా దాటిపోతారు. 73. వారికి తమ ప్రభువు ఆయతులను వినిపించి హితబోధ చేయటం జరిగితే, వారు దానిని గురించి అంధులుగా, చెవిటివారుగా ఉండిపోరు. 74. వారు ఇలా ప్రార్థిస్తూ ఉంటారు, "మా ప్రభూ! మాకు మా భార్యల ద్వారానూ మా సంతానం ద్వారానూ కన్నుల చల్లదనాన్ని ప్రసాదించు, మమ్మల్ని భయభక్తులు కలవారికి ఇమాములుగా చేయి." 75. తమ సహనానికి ప్రతిఫలంగా మహోన్నతమైన సౌధాలను పొందేవారు వారే. అక్కడ గౌరవ మర్యాదలతో, శాంతివచనాలతో వారికి స్వాగతం పలుకబడుతుంది. 76. వారు కలకాలం అక్కడనే ఉంటారు. ఎంతమంచిది ఆ స్థలం, ఎంత మంచిది ఆ నివాసం. 77. ప్రవక్తా! ప్రజలతో ఇలా అను, "మీరు నా ప్రభువును వేడుకోకపోతే, ఆయన మిమ్మల్ని ఎందుకు పట్టించుకోవాలి? ఇప్పుడు మీరు నిరాక రించారు, త్వరలోనే తప్పించుకోనలవికాని శిక్షను మీరు అనుభవిస్తారు.

---

వాక్యాల సంబంధం: వెనుకటి వాక్యాల్లో ముహమ్మద్ ప్రవక్త (స) బాధ్యత కేవలం సత్యసందేశ ప్రచారం చేయటమే అని విశదపర్చబడింది. విశ్వంలో ఏకదైవారాధనను గురించి అనేక నిదర్శనాలు, సాక్ష్యాధారాలు

ఉన్నాయని, ఖుర్ఆన్‌లో వాక్యాల రూపంలో, విశ్వాన్ని పరిశీలిస్తే ఎన్నో ఉన్నాయి. సత్యాన్ని, వాస్తవాన్ని స్వీకరించ గోరని వారికి ఎన్ని సాక్ష్యాధారాలు, నిదర్శనాలు చూపినా స్వీకరించరు. అయితే అల్లాహ్ పట్ల భయభీతులు గల వారు సత్యాన్ని, వాస్తవాన్ని వెంటనే స్వీకరిస్తారు.

దైవభీతిపరుల సుగుణాలు: దైవభీతి పరులు సున్నిత స్వభావం కలిగి ఉంటారు. అహంకారంగా ప్రవర్తించరు. అజ్ఞానులు ఎదురైనప్పుడు సలామ్ చేస్తూ ముందుకు సాగిపోతారు. వారు ఎల్లప్పుడూ దైవశిక్షకు భయపడుతూ ఉంటారు.

కరుణామయుని దాసులు భూమిపై ఉన్నత స్వభావం కలిగి ఉంటారు. అజ్ఞానులు ఎదురైనప్పుడు వారికి సలామ్ చేస్తూ ముందుకు సాగిపోతారు. రాత్రిపూట దైవారాధనలో నిమగ్నమయి ఉంటారు. ప్రార్థిస్తూ ఉంటారు. ఇంకా ఇలా ప్రార్థిస్తూ ఉంటారు; "మా ప్రభూ! మమ్మల్ని నరక శిక్ష నుండి కాపాడు. నిస్సందేహంగా ఆ శిక్ష పట్టుకుంటే వదలదు. అది చాలా నీచమైన, చాలా చెడ్డనివాసం."

వీరు ఖర్చు చేయటంలో అతిగా ప్రవర్తించరు. పిసినారితనం చూపరు. మిథ్యేమార్గాన్ని అవలంభిస్తారని ఈ వాక్యాల్లో పేర్కొనబడింది.

## 61-77 వాక్యాల వ్యాఖ్యానం:

రహ్మాన్ మరియు రహీమ్ అల్లాహ్ ఉత్తమ నామములు. అయితే అజ్ఞానకాలంలో ఎవరూ ఈ నామాల ద్వారా గుర్తించేవారు కారు. హుదైబియహ్ ఒప్పందం సందర్భంగా ప్రవక్త (స) బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్ అని వ్రాయించారు. దానికి మక్కా అవిశ్వాసులు అభ్యంతరం తెలిపారు. (సీరత్ ఇబ్నె హిష్షామ్ 2/317) మరికొన్ని వివరాలకు బనీ ఇస్రాయీల్ -11, అర్ర అద్-30 చూడండి. (అహ్సనుల్ బయాన్)

ఆ విశ్వప్రభువే ఆకాశంలో సూర్యుణ్ణి, చంద్రుణ్ణి సృష్టించాడు. ఆయనే రాత్రి పగలను నియమించాడు. ఇవి ఒకదాని వెనుక ఒకటి పరిగెడుతూ ఉంటాయి. ఒక్క నిమిషం కూడా ఆలస్యం కావు. ఈ వ్యవస్థలో ఎంతమాత్రం మార్పు సంభవించలేదు. సూరే ఇబ్రాహీమ్‌లో కూడా వాటిని గురించి ప్రస్తావించబడింది.

వీటివల్ల అల్లాహ్‌ను ఆరాధించేవారు అల్లాహ్ అనుగ్రహాలను పొంది కృతజ్ఞతలు తెలుపుకునేవారు, రాత్రివేళల్లో దైవాన్ని ప్రార్థించేవారు, అల్లాహ్ ముందు తమ మొరలను విన్నవించుకునేవారు, ఉపవాసాలు పాటించేవారు లాభాలు పొందుతారు. వీరు అల్లాహ్ మార్గంలో కృషి చేస్తారు. శ్రమిస్తారు. ఈ వాక్యంలో అల్లాహ్ దాసుల 9 గుణాలను పేర్కొనడం జరిగింది. వీరికి అల్లాహ్ (త) స్వర్గం ప్రసాదిస్తాడు. వీరి మొదటి గుణం ఏమిటంటే, వీరు అహంకారంగా ప్రవర్తించరు. నిదానంగా నడుస్తారు. పొగరుగా ప్రవర్తించరు. ప్రవక్త (స)పై నుండి క్రిందికి దిగుతున్నట్లు నడిచేవారు.

రెండవ సద్గుణం ఏమిటంటే- వీరు రాత్రులు నిదుర నుండి మేల్కొని నమాజ్ చేస్తారు. సూరే జారియాత్‌లో ఇలా ఉంది: "వీరు రాత్రులు చాలా స్వల్పంగా పండుకుంటారు మరియు ఉషోదయానికి ముందు తమ ప్రభువును క్షమాపణ కోరుతూ ఉంటారు." (జారియాత్-17,18)

వీరి మూడవ గుణం ఏమిటంటే- వీరు అల్లాహ్ విధేయులుగా, దాసులుగా జీవితం గడుపుతారు. నరకాగ్నికి భయపడుతూ ఉంటారు. మరియు "ఓ అల్లాహ్! మమ్మల్ని అంతం కాని నరకాగ్ని నుండి కాపాడు" అని ప్రార్థిస్తూ ఉంటారు.

నాల్గవ సద్గుణం ఏమిటంటే- వీరు తమ ధనాన్ని ఖర్చుచేసేటప్పుడు మిథ్యేమార్గాన్ని అనుసరిస్తారు. సూరే బనీ ఇస్రాయీల్‌లో 19వ వాక్యంలో అల్లాహ్ (త) దీని గురించి తన ప్రవక్తను ఆదేశించాడు. ప్రవక్త (స) ఇలా ప్రవచించారు: "ఒక వ్యక్తి తెలివిగలవాడనటానికి ఇంటి ఖర్చులలో మిథ్యేమార్గాన్ని అనుసరించటమే నిదర్శనం." (ముస్నద్ అహ్మద్)

అయిదవ గుణం ఏమిటంటే- వీరు అల్లాహ్‌నే ఆరాధిస్తారు. ఇతరులెవ్వరినీ ఆరాధించరు. ప్రార్థించరు, భయపడరు.

ఆరవ సద్గుణం ఏమిటంటే-వీరు అన్యాయంగా ఎవరినీ హత్య చేయరు. కాని ఆ వ్యక్తి ఇస్లాం పరిధిదాటితే తప్ప లేదా వ్యభిచారానికి పాల్పడిన వివాహితుని తప్ప, అన్యాయంగా చంపిన వ్యక్తిని తప్ప. వీటికి పాల్పడిన వ్యక్తి తీర్పుదినం నాడు శిక్షించబడతాడు. నీచ అవమానానికి గురై ఎల్లప్పుడూ నరకంలో పడి ఉంటాడు.

ఏడవ సద్గుణం ఏమిటంటే- వీరు అసత్య, అధర్మ సభల్లో పాల్గొనరు. అసత్యపు సాక్ష్యమూ ఇవ్వరు. ఇబ్నె అబ్బాస్ వద్ద అజ్జూర్ అంటే విగ్రహారాధకుల పండుగ దినాలు. అంటే వీరు విగ్రహారాధకుల పండుగల్లో పాల్గొనరు. ఇబ్నె మస్ఊద్ వద్ద పాటలు అని అర్థం. అంటే వీరు సంగీతం, వాయిద్యం, పాటలు వినరు. అనవసరమైన వ్యర్థ సభలు, కల్పిత కార్యాలు ఎదురైనప్పుడు మౌనం వహిస్తూ ముందుకు సాగిపోతారు.

ఎనిమిదవ సద్గుణం ఏమిటంటే- వీరికి ఖుర్ఆన్ పఠించి వినిపించినా, హితబోధ చేసినా శ్రద్ధగా వింటారు. దాని ప్రభావం వారిలో కనబడుతుంది.

తొమ్మిదవ గుణం ఏమిటంటే- వీరు తమ ప్రభువును ఇలా ప్రార్థిస్తూ ఉంటారు- "ఓ మా ప్రభూ! మా భార్యలను, మా సంతానాన్ని మా కంటి చలువ చేయి. అంటే వారికీ నీకు దాసులుగా, విధేయులుగా జీవించే భాగ్యం ప్రసాదించు." (తైసీరుర్రహ్మాన్)

# సూరతుష్షుఅరా పరిచయం

**సూరతుష్షు అరా మక్కాలో అవతరించబడింది. ఇందులో 227 వాక్యాలు, 11 రుకూలు ఉన్నాయి.**

ముహమ్మద్ ప్రవక్త (స)ను ఖురైష్ ప్రజలు మాంత్రికుడని, జ్యోతిష్కుడని అపనిందలు వేసేవారు. దీన్ని ప్రత్యేకంగా ఖండించటం జరిగింది. ఈ సూరాలో ప్రవక్త (స) యొక్క సత్యసంధతను శంకిస్తూ, దైవశిక్షను నిదర్శనంగా తీసుకు రమ్మని కోరిన వారినుద్దేశించి అవతరించబడింది. ఇందులో చారిత్రక వాస్తవాలను వారికి తెలుపటం జరిగింది. గత ప్రవక్తల గురించి, వారిని తిరస్కరించిన వారి పర్యవసానం గురించి తెలియజేయటం జరిగింది. దైవశిక్షకు గురయిన వారిని అనుసరించకండని హెచ్చరించడం జరిగింది.

## 1-51 వాక్యాల అనువాదం:

అనంత కృపాలుడు అపారకరుణామయుడు అయిన అల్లాహ్ పేరుతో

1. తా.సీన్.మీమ్. 2. ఇవి స్పష్టమైన గ్రంథంలోని వాక్యాలు. 3.ప్రవక్తా!వారు విశ్వసించరు అని దుఃఖపడుతూ, బహుశా నీవు నీ ప్రాణాలను కోల్పోతావేమో. 4. మేము కోరితే ఆకాశం నుండి ఒక సూచనను దించి దాని ముందు వారి మెడలు వంగిపోయేలా చేయగలం. 5. కరుణామయుని తరపు నుండి వారి వద్దకు ఏ కొత్త ఉపదేశం వచ్చినా, దానికి వారు విముఖులే అవుతారు. 6. ఇప్పుడు వారు తిరస్కరించారు కాబట్టి, త్వరలోనే వారికి, వారు ఎగతాళి చేస్తూ వచ్చిన

(٢٦) سُورَةُ الشُّعَرَآءِ مَكِّيَّةٌ (٤٧)

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

طٰسٓمٓ ﴿١﴾ تِلْكَ اٰيٰتُ الْكِتٰبِ الْمُبِيْنِ ﴿٢﴾ لَعَلَّكَ بَاخِعٌ

نَّفْسَكَ اَلَّا يَكُوْنُوْا مُؤْمِنِيْنَ ﴿٣﴾ اِنْ نَّشَاْ نُنَزِّلْ عَلَيْهِمْ

مِّنَ السَّمَآءِ اٰيَةً فَظَلَّتْ اَعْنَاقُهُمْ لَهَا خٰضِعِيْنَ ﴿٤﴾

وَمَا يَاْتِيْهِمْ مِّنْ ذِكْرٍ مِّنَ الرَّحْمٰنِ مُحْدَثٍ اِلَّا كَانُوْا عَنْهُ

مُعْرِضِيْنَ ﴿٥﴾ فَقَدْ كَذَّبُوْا فَسَيَاْتِيْهِمْ اَنْۢبٰٓؤُا مَا كَانُوْا بِهٖ

يَسْتَهْزِءُوْنَ ﴿٦﴾ اَوَلَمْ يَرَوْا اِلَى الْاَرْضِ كَمْ اَنْۢبَتْنَا

విషయమందలి యథార్థమేమిటో తెలుస్తుంది. 7.వారు ఎన్నడూ తమ దృష్టిని భూమి వైపునకు మళ్లించలేదా; మేము దానిపై ఎంత పుష్కలంగా శ్రేష్ఠమైన రకరకాల చక్కని వృక్ష సంపదను సృష్టించామో? 8. నిశ్చయంగా ఇందులో ఒక సూచన ఉన్నది. కాని వారిలో అనేకులు విశ్వసించరు. 9. వాస్తవం ఏమిటంటే నీ ప్రభువు శక్తిమంతుడే కాదు, కరుణామయుడు కూడా. 10. నీ ప్రభువు మూసాను ఇలా ఆదేశించినప్పటి గాథను వారికి వినిపించు, 11. “దుష్టులైన ఫిర్ఔన్ జాతి ప్రజల వద్దకు వెళ్ళు, వారు భయపడరా?” 12. అతడు ఇలా విన్నవించుకున్నాడు, “నా ప్రభూ! వారు నన్ను అసత్యవాది అని తిరస్కరిస్తారేమో అని నా భయం. 13. నా హృదయం కుంచించుకుపోతోంది. నేను ధారళంగా మాట్లాడలేను. కనుక నీవు హారూన్‌ను ప్రవక్త పదవిలో నియమించు. 14. నా మీద వారు ఒక నేరాన్ని కూడా మోపారు. ఈ కారణంగా నన్ను వారు హత్య చేస్తారేమో అని నేను భయపడుతున్నాను.” ఇలా సెలవిచ్చాడు, “అలా ఎంతమాత్రం జరగదు. 15. మీరు ఉభయులూ నా సూచనలను తీసుకుని వెళ్లండి. మేము మీతోపాటు అంతా వింటూ ఉంటాము. 16. ఫిర్ఔన్ వద్దకు వెళ్లి అతనితో ఇలా అనండి -సకల లోకాల ప్రభువు మమ్మల్ని నీ వద్దకు ప్రవక్తగా పంపాడు. 17. అందువల్ల బనీ ఇస్రాయీల్ సంతతి వారిని మాతో పంపు. 18. ఫిర్ఔను ఇలా అన్నాడు, “మేము నిన్ను బాల్యంలో మా ఇంట్లో పెంచలేదా? నీవు నీ వయస్సులోని ఎన్నో సంవత్సరాల కాలం మా వద్ద గడిపావు. 19. దాని తరువాత చేసిందేదో చేశావు. నీవు మిక్కిలి కృతఘ్నుడవు.” 20. మూసా ఇలా సమాధానం చెప్పాడు, “అప్పుడు నేను ఆ పనిని పొరపాటు వల్ల చేశాను. 21. తరువాత నేను మీకు భయపడి పారిపోయాను. ఆ తరువాత నా ప్రభువు నాకు వివేకాన్ని, జ్ఞానాన్ని ప్రసాదించాడు. నన్ను సందేశహరులలో చేర్చుకున్నాడు. 22. పోతే ఇక నీవు నాకు ఉపకారం చేసి ఎత్తిపొడుస్తూ ఉన్న విషయం, దాని యథార్థం ఏమిటంటే, నీవు ఇస్రాయీలు సంతతి వారిని బానిసలుగా చేసుకున్నావు.” 23. ఫిర్ఔను ఇలా అన్నాడు, “ఈ సకల లోకాల ప్రభువు ఏమిటి?” 24. దానికి

فِيهَا مِن كُلِّ زَوْجٍ كَرِيمٍ ۞ إِنَّ فِي ذَٰلِكَ لَآيَةً ۖ وَمَا
كَانَ أَكْثَرُهُم مُّؤْمِنِينَ ۞ وَإِنَّ رَبَّكَ لَهُوَ الْعَزِيزُ
الرَّحِيمُ ۞ وَإِذْ نَادَىٰ رَبُّكَ مُوسَىٰ أَنِ ائْتِ الْقَوْمَ
الظَّالِمِينَ ۞ قَوْمَ فِرْعَوْنَ ۚ أَلَا يَتَّقُونَ ۞ قَالَ رَبِّ
إِنِّي أَخَافُ أَن يُكَذِّبُونِ ۞ وَيَضِيقُ صَدْرِي وَلَا
يَنطَلِقُ لِسَانِي فَأَرْسِلْ إِلَىٰ هَارُونَ ۞ وَلَهُمْ عَلَيَّ
ذَنبٌ فَأَخَافُ أَن يَقْتُلُونِ ۞ قَالَ كَلَّا ۖ فَاذْهَبَا
بِآيَاتِنَا ۖ إِنَّا مَعَكُم مُّسْتَمِعُونَ ۞ فَأْتِيَا فِرْعَوْنَ فَقُولَا
إِنَّا رَسُولُ رَبِّ الْعَالَمِينَ ۞ أَنْ أَرْسِلْ مَعَنَا بَنِي
إِسْرَائِيلَ ۞ قَالَ أَلَمْ نُرَبِّكَ فِينَا وَلِيدًا وَلَبِثْتَ
فِينَا مِنْ عُمُرِكَ سِنِينَ ۞ وَفَعَلْتَ فَعْلَتَكَ الَّتِي
فَعَلْتَ وَأَنتَ مِنَ الْكَافِرِينَ ۞ قَالَ فَعَلْتُهَا إِذًا وَأَنَا
مِنَ الضَّالِّينَ ۞ فَفَرَرْتُ مِنكُمْ لَمَّا خِفْتُكُمْ فَوَهَبَ
لِي رَبِّي حُكْمًا وَجَعَلَنِي مِنَ الْمُرْسَلِينَ ۞ وَتِلْكَ
نِعْمَةٌ تَمُنُّهَا عَلَيَّ أَنْ عَبَّدتَّ بَنِي إِسْرَائِيلَ ۞ قَالَ
فِرْعَوْنُ وَمَا رَبُّ الْعَالَمِينَ ۞ قَالَ رَبُّ السَّمَاوَاتِ
وَالْأَرْضِ وَمَا بَيْنَهُمَا ۖ إِن كُنتُم مُّوقِنِينَ ۞ قَالَ لِمَنْ
حَوْلَهُ أَلَا تَسْتَمِعُونَ ۞ قَالَ رَبُّكُمْ وَرَبُّ آبَائِكُمُ
الْأَوَّلِينَ ۞ قَالَ إِنَّ رَسُولَكُمُ الَّذِي أُرْسِلَ إِلَيْكُمْ
لَمَجْنُونٌ ۞ قَالَ رَبُّ الْمَشْرِقِ وَالْمَغْرِبِ وَمَا بَيْنَهُمَا ۖ

اِنْ كُنْتُمْ تَعْقِلُوْنَ ۝ قَالَ لَئِنِ اتَّخَذْتَ اِلٰهًا غَيْرِيْ
لَاَجْعَلَنَّكَ مِنَ الْمَسْجُوْنِيْنَ ۝ قَالَ اَوَلَوْ جِئْتُكَ بِشَيْءٍ
مُّبِيْنٍ ۝ قَالَ فَاْتِ بِهٖٓ اِنْ كُنْتَ مِنَ الصّٰدِقِيْنَ ۝
فَاَلْقٰى عَصَاهُ فَاِذَا هِيَ ثُعْبَانٌ مُّبِيْنٌ ۝ وَّنَزَعَ يَدَهٗ
فَاِذَا هِيَ بَيْضَآءُ لِلنّٰظِرِيْنَ ۝ قَالَ لِلْمَلَاِ حَوْلَهٗٓ اِنَّ
هٰذَا لَسٰحِرٌ عَلِيْمٌ ۝ يُّرِيْدُ اَنْ يُّخْرِجَكُمْ مِّنْ اَرْضِكُمْ
بِسِحْرِهٖ ۖ فَمَاذَا تَاْمُرُوْنَ ۝ قَالُوْٓا اَرْجِهْ وَاَخَاهُ وَابْعَثْ
فِي الْمَدَآئِنِ حٰشِرِيْنَ ۝ يَاْتُوْكَ بِكُلِّ سَحَّارٍ عَلِيْمٍ ۝
فَجُمِعَ السَّحَرَةُ لِمِيْقَاتِ يَوْمٍ مَّعْلُوْمٍ ۝ وَّقِيْلَ
لِلنَّاسِ هَلْ اَنْتُمْ مُّجْتَمِعُوْنَ ۝ لَعَلَّنَا نَتَّبِعُ السَّحَرَةَ
اِنْ كَانُوْا هُمُ الْغٰلِبِيْنَ ۝ فَلَمَّا جَآءَ السَّحَرَةُ قَالُوْا
لِفِرْعَوْنَ اَئِنَّ لَنَا لَاَجْرًا اِنْ كُنَّا نَحْنُ الْغٰلِبِيْنَ ۝
قَالَ نَعَمْ وَاِنَّكُمْ اِذًا لَّمِنَ الْمُقَرَّبِيْنَ ۝ قَالَ لَهُمْ مُّوْسٰٓى
اَلْقُوْا مَآ اَنْتُمْ مُّلْقُوْنَ ۝ فَاَلْقَوْا حِبَالَهُمْ وَعِصِيَّهُمْ
وَقَالُوْا بِعِزَّةِ فِرْعَوْنَ اِنَّا لَنَحْنُ الْغٰلِبُوْنَ ۝ فَاَلْقٰى
مُوْسٰى عَصَاهُ فَاِذَا هِيَ تَلْقَفُ مَا يَاْفِكُوْنَ ۝ فَاُلْقِيَ
السَّحَرَةُ سٰجِدِيْنَ ۝ قَالُوْٓا اٰمَنَّا بِرَبِّ الْعٰلَمِيْنَ ۝
رَبِّ مُوْسٰى وَهٰرُوْنَ ۝ قَالَ اٰمَنْتُمْ لَهٗ قَبْلَ اَنْ
اٰذَنَ لَكُمْ ۚ اِنَّهٗ لَكَبِيْرُكُمُ الَّذِيْ عَلَّمَكُمُ السِّحْرَ ۚ
فَلَسَوْفَ تَعْلَمُوْنَ ۥ لَاُقَطِّعَنَّ اَيْدِيَكُمْ وَاَرْجُلَكُمْ مِّنْ
خِلَافٍ وَّلَاُصَلِّبَنَّكُمْ اَجْمَعِيْنَ ۝ قَالُوْا لَا ضَيْرَ ۫
اِنَّآ اِلٰى رَبِّنَا مُنْقَلِبُوْنَ ۝ اِنَّا نَطْمَعُ اَنْ يَّغْفِرَ لَنَا
رَبُّنَا خَطٰيٰنَآ اَنْ كُنَّآ اَوَّلَ الْمُؤْمِنِيْنَ ۝

మూసా, "ఆకాశాలకూ, భూమికీ ప్రభువు, భూమ్యాకాశాల మధ్య ఉన్న సమస్తానికి ప్రభువు, నీవు దేవుణ్ణి నమ్మేవాడివే అయితే" అని జవాబు చెప్పాడు. 25. ఫిర్‌ఔను తన చుట్టూ ఉన్న వారితో, "వింటున్నారా?" అని అన్నాడు. 26. మూసా ఇలా అన్నాడు, "ఆయనే మీ ప్రభువు కూడ, పూర్వం గతించిన మీ తాత ముత్తాతల ప్రభువు కూడా." 27. ఫిర్‌ఔను అక్కడి వారితో ఇలా అన్నాడు: "మీ వద్దకు పంపబడిన మీ దైవప్రవక్త గారు పూర్తిగా పిచ్చివారుగా కనిపిస్తున్నారు." 28. మూసా ఇంకా ఇలా అన్నాడు, "తూర్పుకూ, పడమరకూ, వాటి మధ్య ఉన్న సర్వానికీ ప్రభువు; మీరు వివేకం కలవారే అయితే." ఫిర్‌ఔను ఇలా అన్నాడు; 29. "నీవు నన్ను కాదని మరెవరినైనా ఆరాధ్యుడుగా చేసుకుంటే, నిన్ను కూడ జైళ్లల్లోపడి మ్రగ్గిపోతున్న వారిలో చేరుస్తాను." మూసా ఇలా అన్నాడు, 30. "నేను నీ ముందుకు ఒక స్పష్టమైన విషయాన్ని తీసుకువచ్చిన తరువాత కూడానా?" 31. దానికి ఫిర్‌ఔను, "మంచిది తీసుకురా, నీవు సత్యవాదివే అయితే" అని అన్నాడు. 32. అతడు ఈ మాట అన్నంతనే మూసా తన చేతి కర్రను విసిరాడు; వెంటనే స్పష్టంగా అదొక పెద్దపామై పోయింది. 33. తరువాత అతను తన చేతిని (చంక నుండి) లాగాడు, అది చూపరుల ముందు మెరిసి పోసాగింది. 34. ఫిర్‌ఔను తన చుట్టూ ఉన్న సర్దారులతో ఇలా అన్నాడు, "ఈ వ్యక్తి నిజంగానే చేయి తిరిగిన మంత్రగాడు. 35. తన మంత్రబలం ద్వారా మిమ్మల్ని మీ దేశం నుండి తరిమివేయాలని చూస్తున్నాడు. ఇప్పుడు చెప్పండి మీ ఆజ్ఞ ఏమిటో?" 36. వారు ఇలా అన్నారు, "అతనినీ, అతని సోదరుణ్ణి ఆపి ఉంచండి, 37. పట్టణాలలోకి వార్తాహరులను పంపండి, నేర్పరులైన మంత్రగాళ్లను మీ వద్దకు తీసుకురమ్మనండి." 38. ఆ విధంగా ఒకనాడు నిర్ణీతసమయానికి మంత్రగాళ్లు సమావేశపరచబడ్డారు. 39. ప్రజలకు ఇలా చెప్పబడింది, "మీరు సభకు వస్తున్నారా? 40. మంత్రగాళ్లు గెలిస్తే, బహుశా మనం వారి ధర్మాన్నే అనుసరించవచ్చు. 41. మంత్రగాళ్లు రంగంలోకి దిగినప్పుడు, ఫిర్‌ఔనుతో ఇలా అన్నారు, "మేము గెలిస్తే, మాకు బహుమానం దొరుకుతుంది కదా?" 42. అతడు, "అవును. అప్పుడు మీరు నా సన్నిహితులలో చేరిపోతారు" అని అన్నాడు. 43. అప్పుడు మూసా, "విసరండి, మీరు విసరదలచుకున్న దానిని" అని అన్నాడు. 44. వారు వెంటనే తమ త్రాళ్లనూ చేతికర్రలనూ విసిరి, 'ఫిర్‌ఔను ఔన్నత్యం సాక్షిగా! మేమే విజయం సాధిస్తాము" అని అన్నారు. 45.

తరువాత మూసా తన చేతి కర్రను విసిరినప్పుడు, అది అకస్మాత్తుగా వారి బూటకపు మహిమలను కబళింపసాగింది. 46. అప్పుడు మాంత్రికులందరూ అమాంతంగా సజ్దాలో పడిపోయారు. ఇలా అన్నారు; "విశ్వసించాము మేము, 47. సకల లోకాల ప్రభువును- 48. మూసా, హారూన్‌ల ప్రభువును." 49. ఫిరౌను ఇలా అన్నాడు, "నేను మీకు అనుమతి ఇవ్వకముందే మీరు మూసా మాటను విశ్వసించారా? నిస్సందేహంగా ఇతడు మీకు గురువు, మీకు మంత్రవిద్యను నేర్పాడు. సరేమంచిది, ఇప్పుడే మీరు తెలుసుకుంటారు. నేను మీ చేతులను, కాళ్లను అభిముఖదిశలలో నరికివేస్తాను, మీ అందరినీ శిలువపైకి ఎక్కిస్తాను." 50. దానికి వారు ఇలా పలికారు, "ఏమీ పర్వాలేదు, మేము మా ప్రభువు సాన్నిధ్యానికి చేరుకుంటాము. 51. మా ప్రభువు, మా పాపాలను క్షమిస్తాడని మేము ఆశిస్తున్నాము. ఎందుకంటే, అందరికంటే ముందు మేమే విశ్వసించాము."

---

**వాక్యాల సంబంధం:** ఈ వాక్యాల్లో ఖుర్‌ఆన్ స్పష్టమైన గ్రంథమని, ఇందులో సత్యాన్ని, వాస్తవాన్ని సాక్ష్యాధారాల రూపంలో వివరించటం జరిగిందని, విశ్వంలో కూడా అనేక నిదర్శనాలు ఉన్నాయని, సత్యాన్ని స్వీకరించే వారి కోసం ఈ ఖుర్‌ఆన్ అన్నిటికంటే గొప్ప నిదర్శనమని, సత్యాన్ని స్వీకరించదలచనివారు, పెంకితనంగా ప్రవర్తించేవారు ఎలాంటి నిదర్శనం చూచినా, మహత్యం చూచినా విశ్వసించరని, ఈ సందర్భంగా మూసా (అ) మరియు ఫిర్‌ఔన్ వృత్తాంతాన్ని పేర్కొనటం జరిగింది. మూసా (అ) ఫిర్‌ఔన్ ముందు చాలా మహత్యాలు ప్రదర్శించారు. ఫిర్‌ఔన్ మహాపాపాత్ముడు అయినందువల్ల సాక్ష్యాలను, నిదర్శనాలను చూపించినా విశ్వసించకపోగా ధిక్కారానికి దిగాడు అని పేర్కొనడం జరిగింది.

**1-51 వాక్యాల వ్యాఖ్యానం:**

మక్కా విగ్రహారాధకులు ఖుర్‌ఆన్‌ను విశ్వసించనందుకు మీరు ఏమాత్రం విచారపడవద్దని, దుఃఖించవద్దని, మిమ్మల్ని మీరు నాశనం చేసుకోవద్దని, మీసందేశ ప్రచార బాధ్యతను మీరు నిర్వర్తిస్తూ ఉండమని ఓదార్చటం జరిగింది. దాన్ని మీరు నిర్వర్తించినా, విశ్వాసభాగ్యం ప్రసాదించటం మీ పని కాదని, ఒకవేళ మేము తలచుకుంటే అందరూ విశ్వసించినట్లు నిర్బంధిస్తాము. ఇది మాకు ఏమంత పెద్ద విషయం కాదు. వారు విశ్వసించేందుకు ఆకాశం నుండి మహాత్యాన్ని దించగలం, దైవదూతను లేదా పెద్ద పర్వతాన్ని వారిపై విధించగలం, భయకంపితులైవారు తప్పకుండా విశ్వసిస్తారు. ఇలాంటి విశ్వాసం దేనికీ పనికిరాదు.

మక్కా అవిశ్వాసుల మూర్ఖత్వాన్ని, అహంకారాన్ని గురించి ప్రస్తావించబడింది. ఖుర్‌ఆన్ నిరంతరం ఒక వాక్యం తరువాత మరో వాక్యం , ఒక సూరా తర్వాత మరో సూరా అవతరించబడుతూ ఉంది. కానీ వారు ప్రవక్త (స)ను తిరస్కరిస్తూ వచ్చారు. సూరహ్ అంబియా మూడవ వాక్యంలో కూడా ఇంచుమించు ఇదే విధంగా పేర్కొనడం జరిగింది.

మక్కా విగ్రహారాధకులు ఖుర్‌ఆన్‌ను అసహ్యించుకునేవారు. 6వ వాక్యంలో అవిశ్వాసులను, విగ్రహారాధకులను హెచ్చరించడం జరిగింది. వారు పరిహసించే శిక్ష వారిని తప్పకుండా చుట్టుముట్టుతుంది. ఒకవేళ మక్కా విగ్రహారాధకులు అల్లాహ్(త) శక్తియుక్తుల గురించి ఆలోచిస్తే, పరికిస్తే తప్పకుండా వారికి అల్లాహ్ తప్ప ఇతరులెవ్వరూ ఆరాధ్యులులేరని తెలిసి ఉండేది. ఉదాహరణకు భూమి దాని పంటలు, ఫలాలు, వనరులు, ఖనిజాలు, లాభాలు ఇవన్నీ అల్లాహ్ యొక్క ప్రభుత్వాన్ని, అధికారాన్ని, దైవత్వాన్ని నిరూపిస్తున్నాయి. అల్లాహ్ (త) అనుగ్రహాలలోకెల్లా విశ్వాసం గొప్ప అనుగ్రహం. దీని భాగ్యం కేవలం మంచి వారికే కలుగు తుంది. చెడ్డవారికి విశ్వాసభాగ్యం కలుగదు.

9. తమరు నిలకడగా, సహనం వహిస్తూ తమ బాధ్యతను నిర్వర్తిస్తూ ఉండండని విచారానికి, దుఃఖానికి గురికాకూడదని, మేము అవిశ్వాసులతో ప్రతీకారం తీర్చుకుంటామని అల్లాహ్(త) ప్రవక్త (స)ను ఓదార్చాడు. ఎందుకంటే అల్లాహ్ ప్రతి వస్తువును అధిగమించి ఉన్నాడు. అయితే ఆయన తన దాసుల పట్ల చాలా కరుణ కలిగి ఉంటాడు. (తైసీరుర్రహ్మాన్)

12. అంటే మూసా సరిగా మాట్లాడలేకపోయేవారు. లేదా నోటిలో నిప్పుగడ్డ వేసుకోవడం వల్ల నోరు కాలిపోవటం వల్ల సరిగా మాట్లాడలేకపోయేవారు.

19వ వాక్యంలో మూసా (అ) అనుకోకుండా హత్య చేసిన సంఘటనను గూర్చి సూచించబడింది. చని పోయినవాడు ఫిర్ఔను జాతికి చెందినవాడు. అందువల్ల ఫిర్ఔను మూసా (అ)ను హత్య చేయించేందుకు నిర్ణయించుకున్నాడు. ఇది తెలిసిన మూసా (అ) మద్యన్ పారిపోయారు. ఈ సంఘటన జరిగి ఎన్నో సంవత్సరాలు గడిచిపోయింది. కాని ఫిర్ఔను ఇప్పుడైనా సరే తన ప్రతీకారాన్ని తీర్చుకోవటం సాధ్యంగా అనిపిస్తుంది. మీరిద్దరూ వెళ్ళమని, నా సందేశం అందజేయమని, మీరు ఎంతమాత్రం ఆందోళన చెందకండని, మేము మిమ్మల్ని కాపాడుతూ ఉంటామని అల్లాహ్ (త) మూసా (అ)ను ఆదేశించడం జరిగింది.

15 వాక్యాలు అంటే సాక్ష్యాధారాలు. ఇవి ప్రతి ప్రవక్తకు ఇవ్వబడ్డాయి. మూసా (అ)కు కూడా రెండు గొప్ప మహాత్యాలు ఇవ్వబడ్డాయి. ఆ తరువాత నీవు ఫిర్ఔన్ వద్దకు వెళ్ళిన తరువాత మీరు చెప్పబోయేది దానికి వాడు సమాధానం ఇచ్చేది అంతా మేము వింటూ ఉంటామని సూచించడం జరిగింది. మేము మీకు దైవదౌత్య బాధ్యత అప్పగించి మిమ్మల్ని ఒంటరిగా విడిచిపెట్టటం జరగదని ఎల్లప్పుడూ మా సహాయం మీ వెంట ఉంటుందని అభయం ఇవ్వటం జరిగింది. (అహ్సనుల్ బయాన్)

మూసా (అ) మంత్రగాళ్లను ముందు మీరు మంత్రతంత్రాలను ప్రదర్శించండని కోరారు. ఎందుకంటే పేరుప్రఖ్యాతులు గల మంత్రగాళ్ళు మూసా (అ) మహాత్యాన్ని చూసి ఇవి మంత్రాలు కావని, ఇవి ప్రవక్తలకు ఇవ్వబడిన మహాత్యాలని గుర్తించి వెంటనే మూసా (అ)ను విశ్వసించారు. అంటే అందరికంటే ముందు మంత్రగాళ్లే విశ్వసించారు.

మంత్రగాళ్లు తమ తరుపున గొప్పగొప్ప మంత్రాలు ప్రదర్శించారు. వీరి ప్రదర్శనకు మూసా (అ) కూడా భయపడ్డారు. (తాహా-27ని చూడండి). మంత్రగాళ్లు తామే విజయం సాధిస్తామని ధీమాగా ఉండేవారు. అల్లాహ్ (త) మూసాను ఆందోళన చెందవద్దని ఓదార్చాడు. మీ చేతిలోని కర్రను విసిరి ఏమౌతుందో చూడండి అని ఆదేశించటం జరిగింది. చేతికర్రను విసరగానే అది మహాసర్పంగా మారింది. మంత్రగాళ్ల కల్పిత పాములను మ్రింగేసింది.

ఇది చూసి ఫిర్ఔన్ చాలా ఆశ్చర్యానికి గురయ్యాడు. ఏ మాంత్రికుల ద్వారా విజయం సాధించాలని ఆశించాడో ఆ మాంత్రికులే ఓటమిని చవిచూసి మూసా (అ)ను విశ్వసించారు. ఒకవేళ ఫిర్ఔన్ కూడా ఆలోచించి ఉంటే, సత్యాసత్యాలను పరికించి ఉంటే వాడికీ విశ్వాస భాగ్యం కలిగేది. కానీ ఫిర్ఔను అహంభావాన్ని అనుస రించాడు. అహంకారంగా ప్రవర్తించాడు. మాంత్రికులను హెచ్చరించడం ప్రారంభించాడు. మీరందరూ వాడి శిష్యులేనని మీరందరూ నన్ను సామ్రాజ్యం నుండి బహిష్కరించగోరుతున్నారని మండి పడ్డాడు. (అల్ఆరాఫ్-123ని చూడండి). (అహ్సనుల్ బయాన్)

---

**52 - 104 వాక్యాల అనువాదం:**

52. "రాత్రికి రాత్రే నా దాసులను తీసుకుని వెళ్లిపో. మిమ్మల్ని తప్పక వెంటాడటం జరుగుతుంది" అని మేము మూసాకు వహీ పంపాము. 53. తరువాత ఫిర్ఔను సైన్యాన్ని సమాయత్తపరిచే నిమిత్తం పట్టణాల లోకి వార్తాహరులను పంపి ఇలా ప్రకటన చేయించాడు, 54. "వీరు గుప్పెడు మంది మాత్రమే, 55. మాకు చాలా కోపం తెప్పించారు. 56. మనం ఎల్ల

وَاَوْحَيْنَآ
اِلٰى مُوْسٰٓى اَنْ اَسْرِ بِعِبَادِيْٓ اِنَّكُمْ مُّتَّبَعُوْنَ ۝
فَاَرْسَلَ فِرْعَوْنُ فِى الْمَدَاۗىِٕنِ حٰشِرِيْنَ ۝ اِنَّ هٰٓؤُلَاۗءِ
لَشِرْذِمَةٌ قَلِيْلُوْنَ ۝ وَاِنَّهُمْ لَنَا لَغَاۗىِٕظُوْنَ ۝ وَ
اِنَّا لَجَمِيْعٌ حٰذِرُوْنَ ۝ فَاَخْرَجْنٰهُمْ مِّنْ جَنّٰتٍ وَّ

ప్పుడూ అప్రమత్తంగా ఉండే లక్షణం గల జాతి ప్రజలం." 57. ఈ విధంగా మేము వారిని తమ తోటల నుండీ, చెలమల నుండీ, ఖజానాల నుండి, మహోన్నత మైన వారి నివాస స్థలాల నుండీ బయటికి తీసుకు వచ్చాము. 58. వారి విషయంలో ఇలా జరిగింది. 59.అటు వైపు ఇస్రాయీల్ సంతతివారిని మేము వీటన్నిటికీ వారసులుగా చేశాము. 60. తెల్లవారుతూ ఉండగా, వీరు వారిని వెంటాడసాగారు. 61. ఇరుపక్షాల వారు ఒకరికొకరు ఎదురు పడినప్పుడు, మూసా సహచరులు, 'మేము పట్టుబడ్డాము' అని కేక వేశారు. 62. మూసా, 'అలా ఎంతమాత్రం జరగదు. నా ప్రభువు నాతో ఉన్నాడు. తప్పకుండా ఆయన నాకు మార్గం చూపుతాడు' అని అన్నాడు. 63. మేము మూసాను, 'నీ చేతికర్రతో సముద్రాన్ని కొట్టు' అని వహీ ద్వారా ఆజ్ఞాపించాము. అప్పుడు హఠాత్తుగా సముద్రం చీలిపోయింది. దాని ప్రతి భాగం ఒక మహోన్నతమైన పర్వతం మాదిరిగా అయిపోయింది. 64. ఆ చోటికే మేము రెండోవర్గం వారిని కూడ చేర్చాము. 65. మూసానూ, అతనితో ఉన్న వారందరినీ మేము రక్షించాము. 66. మిగతా వారినందరినీ ముంచివేశాము. 67. ఈ సంఘటనలో ఒక సూచన ఉంది. కాని వారిలో చాలా మంది విశ్వసించరు. 68. యధార్థమేమిటంటే, నీ ప్రభువు మహాశక్తిమంతుడు, అనంతకరుణామయుడు. 69. ఇంకా వారికి ఇబ్రాహీము గాథను వినిపించు. 70. అప్పుడు అతను తన తండ్రినీ, తన జాతివారినీ, "మీరు వేటిని పూజిస్తున్నారు?" అని అడిగాడు. వారు, 71. "ఇవి కొన్ని విగ్రహాలు, వాటిని మేము పూజిస్తాము. వాటి సేవలోనే మేము నిమగ్నులమై ఉంటాము" అని జవాబు పలికారు. 72. అతను వారిని ఇలా అడిగాడు, "మీరు వీటిని పిలిచినప్పుడు, ఇవి మీ మొరలను ఆలకిస్తాయా? 73. లేదా ఇవి మీకేమైనా లాభాన్నిగానీ, నష్టాన్నిగానీ కలిగిస్తాయా?" 74. వారు ఇలా అన్నారు, "లేదు, కాని మేము మా తాతముత్తాతలు ఇలా చేస్తూ ఉండగా చూశాము." 75. అప్పుడు ఇబ్రాహీమ్ ఇలా అన్నాడు, 76. "మీరూ, పూర్వం మీ తాతముత్తాతలూ పూజిస్తూ

عُيُونٍ ۙ وَّكُنُوزٍ وَّمَقَامٍ كَرِيمٍ ۙ كَذَٰلِكَ ۖ وَ
أَوْرَثْنَاهَا بَنِي إِسْرَاءِيلَ ۙ فَأَتْبَعُوهُم مُّشْرِقِينَ
فَلَمَّا تَرَاءَى الْجَمْعَانِ قَالَ أَصْحَابُ مُوسَىٰ إِنَّا لَمُدْرَكُونَ
قَالَ كَلَّا ۖ إِنَّ مَعِيَ رَبِّي سَيَهْدِينِ فَأَوْحَيْنَا إِلَىٰ
مُوسَىٰ أَنِ اضْرِب بِّعَصَاكَ الْبَحْرَ ۖ فَانفَلَقَ فَكَانَ كُلُّ
فِرْقٍ كَالطَّوْدِ الْعَظِيمِ ۚ وَأَزْلَفْنَا ثَمَّ الْآخَرِينَ ۚ وَ
أَنجَيْنَا مُوسَىٰ وَمَن مَّعَهُ أَجْمَعِينَ ۚ ثُمَّ أَغْرَقْنَا
الْآخَرِينَ ۚ إِنَّ فِي ذَٰلِكَ لَآيَةً ۖ وَمَا كَانَ أَكْثَرُهُم
مُّؤْمِنِينَ وَإِنَّ رَبَّكَ لَهُوَ الْعَزِيزُ الرَّحِيمُ ۚ وَاتْلُ
عَلَيْهِمْ نَبَأَ إِبْرَاهِيمَ إِذْ قَالَ لِأَبِيهِ وَقَوْمِهِ مَا تَعْبُدُونَ
قَالُوا نَعْبُدُ أَصْنَامًا فَنَظَلُّ لَهَا عَاكِفِينَ قَالَ هَلْ
يَسْمَعُونَكُمْ إِذْ تَدْعُونَ ۙ أَوْ يَنفَعُونَكُمْ أَوْ يَضُرُّونَ
قَالُوا بَلْ وَجَدْنَا آبَاءَنَا كَذَٰلِكَ يَفْعَلُونَ قَالَ
أَفَرَأَيْتُم مَّا كُنتُمْ تَعْبُدُونَ ۙ أَنتُمْ وَآبَاؤُكُمُ
الْأَقْدَمُونَ فَإِنَّهُمْ عَدُوٌّ لِّي إِلَّا رَبَّ الْعَالَمِينَ
الَّذِي خَلَقَنِي فَهُوَ يَهْدِينِ ۙ وَالَّذِي هُوَ يُطْعِمُنِي وَ
يَسْقِينِ ۙ وَإِذَا مَرِضْتُ فَهُوَ يَشْفِينِ ۙ وَالَّذِي
يُمِيتُنِي ثُمَّ يُحْيِينِ ۙ وَالَّذِي أَطْمَعُ أَن يَغْفِرَ لِي
خَطِيئَتِي يَوْمَ الدِّينِ رَبِّ هَبْ لِي حُكْمًا وَأَلْحِقْنِي
بِالصَّالِحِينَ ۙ وَاجْعَل لِّي لِسَانَ صِدْقٍ فِي
الْآخِرِينَ ۙ وَاجْعَلْنِي مِن وَرَثَةِ جَنَّةِ النَّعِيمِ
وَاغْفِرْ لِأَبِي إِنَّهُ كَانَ مِنَ الضَّالِّينَ ۙ وَلَا تُخْزِنِي يَوْمَ

يُبْعَثُونَ ۝ يَوْمَ لَا يَنفَعُ مَالٌ وَلَا بَنُونَ ۝ إِلَّا
مَنْ أَتَى اللَّهَ بِقَلْبٍ سَلِيمٍ ۝ وَأُزْلِفَتِ الْجَنَّةُ
لِلْمُتَّقِينَ ۝ وَبُرِّزَتِ الْجَحِيمُ لِلْغَاوِينَ ۝ وَقِيلَ لَهُمْ
أَيْنَمَا كُنتُمْ تَعْبُدُونَ ۝ مِن دُونِ اللَّهِ هَلْ يَنصُرُونَكُمْ
أَوْ يَنتَصِرُونَ ۝ فَكُبْكِبُوا فِيهَا هُمْ وَالْغَاوُونَ ۝ وَجُنُودُ
إِبْلِيسَ أَجْمَعُونَ ۝ قَالُوا وَهُمْ فِيهَا يَخْتَصِمُونَ ۝
تَاللَّهِ إِن كُنَّا لَفِي ضَلَالٍ مُّبِينٍ ۝ إِذْ نُسَوِّيكُم بِرَبِّ
الْعَالَمِينَ ۝ وَمَا أَضَلَّنَا إِلَّا الْمُجْرِمُونَ ۝ فَمَا لَنَا
مِن شَافِعِينَ ۝ وَلَا صَدِيقٍ حَمِيمٍ ۝ فَلَوْ أَنَّ لَنَا
كَرَّةً فَنَكُونَ مِنَ الْمُؤْمِنِينَ ۝ إِنَّ فِي ذَٰلِكَ لَآيَةً
وَمَا كَانَ أَكْثَرُهُم مُّؤْمِنِينَ ۝ وَإِنَّ رَبَّكَ لَهُوَ الْعَزِيزُ
الرَّحِيمُ ۝

వస్తున్న వాటిని ఎప్పుడైనా మీరు కళ్ళుతెరచి చూశారా? 77. నాకు ఇవన్నీ శత్రువులే, ఒక్క సకల లోకాల ప్రభువు తప్ప. 78. ఆయన నన్ను సృష్టించాడు. తరువాత ఆయనే నాకు మార్గం చూపుతున్నాడు. 79. ఆయనే నాకు తినిపిస్తాడు, త్రాగిస్తాడు. 80. నేను వ్యాధికి గురి అయినప్పుడు, ఆయనే నాకు స్వస్థతను చేకూరుస్తాడు. 81. ఆయనే నాకు మృత్యువును కలిగిస్తాడు. తరువాత మళ్లీ నాకు జీవితాన్ని అనుగ్రహిస్తాడు. 82. తీర్పు దినం నాడు నా పాపాలను క్షమిస్తాడని నేను ఆయన మీద ఆశలు పెట్టుకున్నాను." 83. తర్వాత ఇబ్రాహీమ్ ఇలా ప్రార్థించాడు; "నా ప్రభూ! నాకు వివేకాన్ని ప్రసాదించు, 84.నన్ను సజ్జనులలో కలుపు. తరువాత తరాల వారిలో నాకు మంచి పేరు ప్రసాదించు. 85. నన్ను సుఖసౌభాగ్యాల స్వర్గవనానికి వారసులైన వారిలో చేర్చు. 86. నా తండ్రిని క్షమించు. నిస్సందేహంగా ఆయన మార్గం తప్పిన వారిలోనివాడే. 87. మానవులందరూ బ్రతికింపబడే రోజున నన్ను అవమానం పాలుజేయకు. 88. అప్పుడు సంపదవల్లగానీ, సంతానం వల్లగానీ ఏ లాభమూ కలగదు; 89.ఏ వ్యక్తి అయినా మంచి మనస్సుతో అల్లాహ్ సాన్నిధ్యంలో హాజరైతే తప్ప." 90. ఆ రోజు స్వర్గం భయభక్తులు కలవారి దగ్గరకు తీసుకురాబడుతుంది. 91. నరకం మార్గం తప్పిన వారి ముందు తెరువబడుతుంది. వారిని ఇలా అడగటం జరుగుతుంది, 92 "అల్లాహ్‌ను వదలిపెట్టి, మీరు ఆరాధించేవారు ఇప్పుడెక్కడున్నారు? 93. వారు మీకేమైనా సహాయం చేస్తున్నారా? లేదా తమను తాము రక్షించుకోగలరా?" 94. తర్వాత ఆ దేవుళ్ళు, మార్గం తప్పిన ఈ మానవులూ, 95. ఇబ్లీస్ సైన్యమై, అందరూ దానిలోకి ఒకరిమీద ఒకరు పడేటట్లుగా త్రోయబడతారు. 96. అక్కడ వారందరూ పరస్పరం పోట్లాడుకుంటారు. మార్గం తప్పిన ఈ మానవులు తమ దేవుళ్లతో ఇలా అంటారు; 97,98 "దేవుని సాక్షి! సకల లోకాల ప్రభువుతో సమానమైన స్థానాన్ని మీకు ఇచ్చినప్పుడు, మేము స్పష్టమైన మార్గభ్రష్టత్వానికి గురి అయ్యాము. 99. మమ్మల్ని మార్గం తప్పించిన వారు నిజంగానే అపరాధులు. 100. ఇప్పుడు మాకు సిఫారసు చేసేవాడుగానీ, 101. ప్రాణ స్నేహితుడుగానీ, ఎవడూ లేడు. 102. అయ్యో! ఒకసారి మళ్లీ మరలి వెళ్లే అవకాశం మాకు దొరికితే, మేము తప్పకుండా విశ్వాసుల మవుతాము." 103. నిశ్చయంగా ఇందులో ఒక గొప్ప సూచన ఉన్నది. కాని వారిలో అత్యధికులు విశ్వసించరు. 104. యథార్థమేమిటంటే, నీ ప్రభువు అత్యంత శక్తిమంతుడు, కరుణామయుడూను.

---

**వాక్యాల సంబంధం:** గత వాక్యాల్లో తాతముత్తాతలను అంధులై అనుసరించేవారు, బుద్ధిబలం ఉపయోగించని వారు, ధిక్కరించేవారు, మొండిగా ప్రవర్తించేవారు ఎన్ని మహత్యాలు చూసినా విశ్వసించరు అని పేర్కొనడం జరిగింది. ఈ వాక్యాల్లో ఇబ్రాహీమ్ (అ) సందేశ ప్రచారం గురించి ప్రస్తావించటం జరిగింది. ఇబ్రాహీమ్ (అ) తన తండ్రిని, తన జాతిని ఈ విగ్రహాలు దైవం కాలేవని, ఇవి మీకన్నా బలహీనమైనవని బోధించారు. చివరికి విగ్రహాలను పగలగొట్టారు కూడా. కాని ఎంత నచ్చజెప్పినా వారు ఏమాత్రం వినలేదు. తిరస్కారాన్ని అవలంబించారు అని పేర్కొనటం జరిగింది.

**51-104 వాక్యాల వ్యాఖ్యానం:**

52. ఈ చారిత్రక విజయానికి కొన్ని సంవత్సరాల తర్వాత మూసాను బనీ ఇస్రాయీల్‌ను తీసుకొని రాత్రికి రాత్రే సముద్రం వైపు వెళ్ళిపొమ్మని, మిమ్మల్ని ఫిర్ఔన్ తన సైన్యాల సమేతంగా వెంబడించటం జరుగుతుందని ఆదేశించడం జరిగింది. అయితే మీరు వెనుతిరగకుండా ముందుకు సాగిపోతూ ఉండాలి. వారు మిమ్మల్ని ఏ మాత్రం నష్టం కలిగించలేరని సూచించబడింది. ఫిర్ఔన్‌కు ఈ విషయం తెలియగానే సైన్యాలను సమీకరించి, బనీ ఇస్రాయీల్‌ను హీనంగా భావిస్తూ అనేక రకాలుగా అసహ్యించుకుంటూ ఆగ్రహించాడు..

అల్లాహ్ (త) తన ప్రవక్తను మీ జాతికి ఏకదైవారాధకులైన ఇబ్రాహీమ్ (అ) గాథను వినిపించమని, ఆయన అల్లాహ్‌ను నిర్మలమైన మనస్సుతో ప్రార్థించేవారనీ, అల్లాహ్‌నే నమ్ముకునేవారని, అల్లాహ్‌నే ఆరాధించేవారని, వీరు ఆదర్శప్రాయులని వారి అడుగుజాడలనే అనుసరించాలని వీరు అల్లాహ్‌కు ఎవరినీ సాటి కల్పించేవారు కారనీ, విగ్రహారాధకులను ఎంతమాత్రం భరించేవారుకారని, అల్లాహ్ (త) వీరికి బాల్యం నుండే ఏకదైవారాధనా జ్ఞానాన్ని ప్రసాదించాడని ఆదేశించాడు.

హూద్ (అ) తన జాతిని 'నేను అల్లాహ్ గురించి సాక్ష్యం ఇస్తున్నాను. మీరూ సాక్ష్యం ఇవ్వండి" అని కోరారు. (హూద్: 54-56) నేను మీ విగ్రహాలను ఎంతమాత్రం భరించలేనని, మీరు నాకు వ్యతిరేకంగా ఏం చేసుకుంటారో చేసుకోండనీ, నేను అల్లాహ్‌నే నమ్ముకున్నానని, ప్రతి ప్రాణి యొక్క జుట్టు అల్లాహ్ చేతుల్లోనే ఉందని, నా ప్రభువే సన్మార్గం చూపగలడని హితబోధ చేశారు. ఇబ్రాహీమ్ (అ)కు ఈ విధంగా విగ్రహాల పట్ల అసహ్యం వ్యక్తం చేశారు. (అల్అన్ఆమ్-81)

మీరు అల్లాహ్‌నుకాదని సాటి కల్పిస్తున్న విగ్రహాలకు నేనెలా భయపడగలను..?ఎటువంటి ఆధారాలు లేకుండా మీరు అల్లాహ్‌కు సాటి కల్పిస్తున్నా మీకు భయం వేయదా?అని తన జాతి వారి ముందు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

**జాతకం:** నాకు, ఇతరులకు ప్రభువైన అల్లాహ్ ముందే నా తల వంగుతుంది. జాతకాన్ని ఆయనే నిర్ణయించాడు. ప్రాణులు ఆయన నిర్ణయించిన జాతకం ప్రకారమే జీవిస్తారు, మరణిస్తారు. ఆయన కోరిన వారికి సన్మార్గం ప్రసాదిస్తాడు. ఆయన కోరిన వారికి మార్గభ్రష్టతకు గురిచేస్తాడు.

79. అల్లాహ్‌యే నా సృష్టికర్త, నా ఆహార ప్రదాత. ఆయనే నన్ను తినిపిస్తాడు, త్రాపిస్తాడు. ఆయనే వనరులు ప్రసాదిస్తాడు. వర్షాలు కురిపిస్తాడు. పంటలు పండిస్తాడు. ఆకాశం నుండి తియ్యటి నీటిని కురిపిస్తాడు. దాన్ని మానవులు ఇతర ప్రాణులు త్రాగి తమ దాహాన్ని తీర్చుకుంటాయి.

83. ఇబ్రాహీమ్ (అ) తన ప్రభువును వివేకం ప్రసాదించవలసిందిగా ప్రార్థించారు. వివేకం అంటే బుద్ధి, జ్ఞానాలు, దైవదౌత్యం, ఆ తరువత మళ్ళీ నన్ను సజ్జనుల్లో చేర్చమని ప్రార్థించారు. ప్రవక్త (స) అల్లాహ్‌ను మూడు సార్లు ఇలా ప్రార్థించారు: "ఓ అల్లాహ్! నన్ను గొప్ప సహచరుల్లో చేర్చు." ఒక హదీసు ప్రకారం ఇలా కూడా ప్రార్థించవచ్చు: "ఓ అల్లాహ్! నన్ను ముస్లిం గానే జీవితం ప్రసాదించు, ముస్లింగానే నన్ను మరణం ప్రసాదించు. మరియు సజ్జనుల్లో చేర్చు."

84. అంటే నా తరువాత తరాలలో నాకు పేరు ప్రతిష్ఠలు తెచ్చిపెట్టు. మరియు సత్కార్యాల్లో నన్ను అనుసరించమని ఆదేశించు అని అర్థం.

అల్లాహ్ (త) ఇలా ఆదేశించాడు: "మేము తరువాతి తరాలలో అతనికి పేరుప్రతిష్ఠలు ప్రసాదించాము. (సాప్ఫాత్-108) అందరూ ఆయనపై శాంతి వచనాలు పలుకుతారు. నిర్మలమైన మనస్సుతో ఆరాధించి వారికి మేము ఈ విధంగా ప్రతిఫలం ప్రసాదిస్తాము. సత్యసంధత అని అర్థం. అంటే నన్ను తీర్పుదినం నాటి అవమానం నుండి కాపాడు. ఆనాడు అందరూ అక్కడ సమీకరించబడతారు.

ప్రవక్త (స) ఇలా ప్రవచించారు: "ఇబ్రాహీమ్ (అ) తీర్పుదినం నాడు తన తండ్రిని చూస్తారు. అతని తండ్రి ముఖం అవమానంతో కృంగికృశించి ఉంటుంది. మరో ఉల్లేఖనలో, "ఇబ్రాహీమ్ (అ) ఇలా ప్రార్థిస్తారు: "ఓ అల్లాహ్! తీర్పుదినం నాడు నన్ను అవమానపరచవని నీవు వాగ్దానం చేసి ఉన్నావు" అని విన్నవించుకుంటారు. అప్పుడు అల్లాహ్ (త) ఇలా సెలవిస్తాడు: "నేను అవిశ్వాసులకు స్వర్గాన్ని నిషేధించాను." మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది: ఇబ్రాహీమ్ తన తండ్రిని చూసి, "నన్ను తిరస్కరించవద్దని నేను నీకు వారించలేదా?" అని అంటారు. అప్పుడతని తండ్రి, "ఈ రోజు నేను అవిధేయత చూపను" అని అంటాడు. ఆ తరువాత ఇబ్రాహీమ్ (అ) అల్లాహ్‌ను ప్రార్థిస్తూ ఇలా అంటారు: "ఇంతకంటే అవమానం మరొకటేమి కాగలదు నా తండ్రి దైవకారుణ్యానికి దూరమయ్యాడు." అప్పుడు అల్లాహ్ ఇలా అంటాడు: "నేను స్వర్గాన్ని అవిశ్వాసుల కొరకు నిషేధించాను. అల్లాహ్ మళ్లీ ఇలా అంటాడు: "ఓ ఇబ్రాహీమ్! నీ క్రిందికి చూడు." ఇబ్రాహీమ్ క్రిందికి చూస్తారు. ఒక ఉడుము అపరిశుద్ధంలో దొర్లుతూ కనబడుతుంది. దైవదూతలు దాని కాళ్ళు పట్టుకొని నరకంలో పడవేస్తారు.

`ర్మలమైన మనస్సు: నిర్మలమయిన మనస్సుతో వచ్చినవాడే తీర్పుదినం నాడు సాఫల్యం పొందుతాడు. లోపాలులేని, ఏకదైవారాధనా భావం గలది, సాటి కల్పించటానికి దూరంగా ఉండేది. ఇలాంటిది కేవలం విశ్వాసి హృదయమే అవుతుంది. ఎందుకంటే అవిశ్వాసుల, కపటాకారుల హృదయాలలో కల్మషాలు, రోగాలు, లోపాలు ఉంటాయి. అల్లాహ్ (త) ఇలా ఆదేశించాడు: "వారి హృదయాలలో రోగం ఉంది." (2/10) కొత్త కల్పితాలకు దూరంగా ప్రవక్త (స) సాంప్రదాయాలపై నిలకడగా ఉన్నదే నిర్మలమైన మనస్సు.

---

## 105-191 వాక్యాల అనువాదం:

105. నూహు జాతి వారు దైవప్రవక్తలను తిరస్కరించారు. 106. అప్పుడు వారి సోదరుడు నూహు వారితో అన్న విషయాన్ని జ్ఞాపకం తెచ్చుకో. "మీరు భయపడరా? 107. నేను మీ కొరకు ఒక విశ్వసనీయుడైన సందేశహరుడను. 108. కనుక మీరు అల్లాహ్‌కు భయపడండి, విధేయత చూపండి. 109. నేను ఈ పనికిగాను మీ నుండి ఏ ప్రతిఫలాన్నీ కోరను. నాకు ప్రతిఫలం ఇవ్వటం అనేది సకలలోకాల ప్రభువు బాధ్యత. 110. కనుక మీరు అల్లాహ్‌కు భయపడండి. నిస్సంకోచంగా నాకు విధేయత చూపండి." 111. వారు ఇలా జవాబు పలికారు, "ఏమిటీ, మేము నిన్ను విశ్వసించాలా? వాస్తవానికి అధములైన వారే నిన్ను అనుసరిస్తున్నారు." 112. దానికి నూహ్ ఇలా అన్నాడు, "వారు చేసే పనులెలాంటివో నాకేమి తెలుసు? 113. వారి లెక్క చూడటం నా ప్రభువు బాధ్యత. అయ్యో! మీరు కొంచెం తెలివిగా వ్యవహరిస్తే ఎంత బాగుంటుంది. 114. విశ్వసించిన వారిని గెంటి వేయడం నా పనికాదు. 115. నేను కేవలం స్పష్టంగా హెచ్చరిక చేసే వ్యక్తిని మాత్రమే." 116. వారు దానికి, "ఓ నూహ్! ఒకవేళ నీవు దీనిని మానుకోకపోతే, తప్పక శాపగ్రస్తులలో చేరిపోతావు,"అని అన్నారు. 117. నూహ్

كَذَّبَتْ قَوْمُ نُوحٍ الْمُرْسَلِينَ ۝ إِذْ قَالَ
لَهُمْ أَخُوهُمْ نُوحٌ أَلَا تَتَّقُونَ ۝ إِنِّي لَكُمْ رَسُولٌ
أَمِينٌ ۝ فَاتَّقُوا اللَّهَ وَأَطِيعُونِ ۝ وَمَا أَسْأَلُكُمْ عَلَيْهِ
مِنْ أَجْرٍ إِنْ أَجْرِيَ إِلَّا عَلَىٰ رَبِّ الْعَالَمِينَ ۝ فَاتَّقُوا
اللَّهَ وَأَطِيعُونِ ۝ قَالُوا أَنُؤْمِنُ لَكَ وَاتَّبَعَكَ
الْأَرْذَلُونَ ۝ قَالَ وَمَا عِلْمِي بِمَا كَانُوا يَعْمَلُونَ ۝
إِنْ حِسَابُهُمْ إِلَّا عَلَىٰ رَبِّي لَوْ تَشْعُرُونَ ۝ وَمَا أَنَا
بِطَارِدِ الْمُؤْمِنِينَ ۝ إِنْ أَنَا إِلَّا نَذِيرٌ مُبِينٌ ۝ قَالُوا
لَئِنْ لَمْ تَنْتَهِ يَا نُوحُ لَتَكُونَنَّ مِنَ الْمَرْجُومِينَ ۝
قَالَ رَبِّ إِنَّ قَوْمِي كَذَّبُونِ ۝ فَافْتَحْ بَيْنِي وَبَيْنَهُمْ

ఇలా ప్రార్థించాడు, "ఓ నా ప్రభూ! నా జాతివారు నేను అసత్య వాదినని నన్ను తిరస్కరించారు. 118. ఇక నాకూ వారికీ మధ్య స్పష్టమైన తీర్పు చెయ్యి. నన్నూ, నాతోపాటు ఉన్న విశ్వాసులనూ కాపాడు." 119. చివరకు మేము అతన్నీ, అతని సహచరులనూ ఒక నిండు పడవలో రక్షించాము. 120. దాని తరువాత మిగతా వారినందరినీ ముంచి వేశాము. 121. నిశ్చయంగా ఇందులో ఒక సూచన ఉన్నది. కాని వారిలో చాలా మంది విశ్వసించరు. 122. యథార్థమేమిటంటే, నీ ప్రభువు మహాశక్తిమంతుడు, అత్యంతకరుణామయుడు. 123. ఆద్ జాతి దైవప్రవక్తలను తిరస్కరించింది. 124. వారి సోదరుడు హూద్ వారితో ఇలా అన్నప్పటి విషయాన్ని జ్ఞాపకం తెచ్చుకో, "మీరు భయపడరా? 125. నేను మీ కొరకు ఒక విశ్వసనీయుడైన దైవ ప్రవక్తను. 126. కనుక మీరు అల్లాహ్‌కు భయపడండి, విధేయత చూపండి. 127. నేను ఈ పనికి మిమ్మల్ని ఏ ప్రతిఫలమూ కోరను. నాకు ప్రతిఫలం ఇవ్వటం అనేది సకల లోకాల ప్రభువు బాధ్యత. 128. ఏమిటీ మీ వ్యవహారం, ఎత్తుగా ఉన్న ప్రతి స్థలం మీదా ఏమీ ప్రయోజనం లేని ఒక స్మారక కట్టడాన్ని నిర్మిస్తున్నారు, 129. మీరిక్కడే శాశ్వతంగా ఉండిపోతారనే విధంగా పెద్ద పెద్ద భవనాలను కడుతున్నారు? 130. మీరు ఎవరినైనా పట్టుకుంటే, దౌర్జన్యపరులై పట్టుకుంటారు. 131. కనుక మీరు అల్లాహ్‌కు భయపడండి. 132. ఆయనకే భయపడండి. మీకు తెలిసినవన్నీ ప్రసాదించాడు, 133. మీకు పశువులు ఇచ్చాడు, సంతానం అనుగ్రహించాడు, 134. తోటలు ప్రసాదించాడు, చెలమలు ఇచ్చాడు. 135. ఒక మహాదినపు శిక్ష మీకు పడుతుందని నేను భయపడుతున్నాను." 136. వారు ఇలా సమాధానమిచ్చారు, "నీవు బోధించినా, బోధించ లేకపోయినా, మాకు అంతా ఒకటే. 137. ఈ విషయాలు పూర్వం నుండీ ఇలానే జరుగుతూ వచ్చాయి. 138. మేము శిక్షకు గురిఅయ్యే వారం మాత్రం కాము." 139. చివరకు వారు అతనిని తిరస్కరించారు. మేము వారిని నాశనం చేశాము. నిశ్చయంగా ఇందులో ఒక సూచన ఉన్నది. కాని వారిలో చాలా మంది విశ్వసించరు. 140. యథార్థమేమిటంటే నీ ప్రభువు అత్యంత శక్తిమంతుడు, అపార కరుణామయుడూను. 141. సమూద్ జాతి దైవప్రవక్తలను తిరస్కరించింది. 142. వారి సోదరుడు సాలెహ్ వారికి ఇలా చెప్పిన విషయాన్ని జ్ఞాపకం

فَتْحًا وَّنَجِّنِيْ وَمَنْ مَّعِيَ مِنَ الْمُؤْمِنِيْنَ ۝ فَاَنْجَيْنٰهُ
وَمَنْ مَّعَهٗ فِي الْفُلْكِ الْمَشْحُوْنِ ۝ ثُمَّ اَغْرَقْنَا بَعْدُ
الْبٰقِيْنَ ۝ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيَةً ۚ وَمَا كَانَ اَكْثَرُهُمْ
مُّؤْمِنِيْنَ ۝ وَاِنَّ رَبَّكَ لَهُوَ الْعَزِيْزُ الرَّحِيْمُ ۝ كَذَّبَتْ
عَادُ ۨالْمُرْسَلِيْنَ ۝ اِذْ قَالَ لَهُمْ اَخُوْهُمْ هُوْدٌ اَلَا
تَتَّقُوْنَ ۝ اِنِّيْ لَكُمْ رَسُوْلٌ اَمِيْنٌ ۝ فَاتَّقُوا اللّٰهَ وَ
اَطِيْعُوْنِ ۝ وَمَاۤ اَسْئَلُكُمْ عَلَيْهِ مِنْ اَجْرٍ ۚ اِنْ اَجْرِيَ
اِلَّا عَلٰى رَبِّ الْعٰلَمِيْنَ ۝ اَتَبْنُوْنَ بِكُلِّ رِيْعٍ اٰيَةً
تَعْبَثُوْنَ ۝ وَتَتَّخِذُوْنَ مَصَانِعَ لَعَلَّكُمْ تَخْلُدُوْنَ ۝
وَاِذَا بَطَشْتُمْ بَطَشْتُمْ جَبَّارِيْنَ ۝ فَاتَّقُوا اللّٰهَ وَ
اَطِيْعُوْنِ ۝ وَاتَّقُوا الَّذِيْۤ اَمَدَّكُمْ بِمَا تَعْلَمُوْنَ ۝
اَمَدَّكُمْ بِاَنْعَامٍ وَّبَنِيْنَ ۝ وَجَنّٰتٍ وَّعُيُوْنٍ ۝ اِنِّيْۤ
اَخَافُ عَلَيْكُمْ عَذَابَ يَوْمٍ عَظِيْمٍ ۝ قَالُوْا سَوَآءٌ
عَلَيْنَاۤ اَوَعَظْتَ اَمْ لَمْ تَكُنْ مِّنَ الْوٰعِظِيْنَ ۝ اِنْ هٰذَاۤ
اِلَّا خُلُقُ الْاَوَّلِيْنَ ۝ وَمَا نَحْنُ بِمُعَذَّبِيْنَ ۝ فَكَذَّبُوْهُ
فَاَهْلَكْنٰهُمْ ۗ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيَةً ۗ وَمَا كَانَ اَكْثَرُهُمْ
مُّؤْمِنِيْنَ ۝ وَاِنَّ رَبَّكَ لَهُوَ الْعَزِيْزُ الرَّحِيْمُ ۝ كَذَّبَتْ
ثَمُوْدُ الْمُرْسَلِيْنَ ۝ اِذْ قَالَ لَهُمْ اَخُوْهُمْ صٰلِحٌ اَلَا
تَتَّقُوْنَ ۝

తెచ్చుకో, "ఏమిటీ  మీరు భయపడరా? 143. నేను మీ కొరకు ఒక విశ్వసనీయుడైన దైవప్రవక్తను. 144. కనుక మీరు అల్లాహ్‌కు భయపడండి. నా యెడల విధేయత చూపండి. 145. నేను ఈ పనికై మీ నుండి ఏ ప్రతిఫలాన్నీ కోరను. నా ప్రతిఫలం సకల లోకాల ప్రభువు బాధ్యత. 146. ఇక్కడున్న ఈ వస్తువుల మధ్య మిమ్మల్ని ఇలానే ప్రశాంతంగా ఉండనివ్వటం జరుగుతుందనుకుంటున్నారా, 147. ఈ తోటలలో, ఈ జలధారల మధ్య? 148. ఈ పొలాలలో, మాగిన పండ్ల గుత్తులు గల ఈ ఖర్జూరపు చెట్లనడుమ? 149. మీరు కొండలను తొలిచి విర్రవీగుతూ వాటిలో భవనాలను నిర్మిస్తారు. 150. అల్లాహ్‌కు భయపడండి, నా యెడల విధేయత చూపండి. 151. హద్దులు మీరే వారి పట్ల విధేయత చూపకండి; 152. వారు భూమిలో ఉపద్రవాన్ని సృష్టిస్తారు. ఏ సంస్కరణనూ చేపట్టరు." 153. వారు సమాధానంగా  ఇలా అన్నారు, "నీవు చేతబడి చేయబడిన ఒక వ్యక్తివి మాత్రమే. 154. నీవు మావంటి ఒక మానవుడవు తప్ప మరేమీ కావు. నీవు సత్యవంతుడవే అయితే, ఏదైనా సూచనను తీసుకురా." 155. సాలిహ్ ఇలా అన్నాడు, "ఇదిగో ఈ ఒంటెను చూడండి. ఒక రోజు అది నీళ్ళు త్రాగుతుంది. ఒకరోజు మీరందరూ  నీళ్ళుతోడుకుంటారు. 156. ఆ ఒంటెకు ఏమాత్రం హాని కలిగించకండి. అలా చేస్తే, ఒక మహా దినపు శిక్ష మిమ్మల్ని చుట్టుముట్టుతుంది." 157. కాని వారు దాని వెనుక కాలి పెద్ద నరాన్ని కోసి వేశారు. 158. చివరకు విచారపడుతూ ఉండి పోయారు. శిక్ష వారిని పట్టుకుంది. ఖచ్చితంగా ఇందులో ఒక సూచన ఉన్నది. కాని వారిలో అధికులు విశ్వసించరు. 159. యథార్థమేమిటంటే, నీ ప్రభువు శక్తిమంతుడు, కరుణామయుడు. 160. లూత్ జాతి దైవప్రవక్తలను తిరస్కరించింది. 161. వారి సోదరుడు లూత్ వారితో ఇలా అన్నప్పటి విషయాన్ని జ్ఞాపకం తెచ్చుకో. "మీరు భయపడరా? 162. నేను మీ కొరకు ఒక విశ్వస నీయుడనైన దైవప్రవక్తను. 163. కనుక మీరు అల్లాహ్‌కు భయపడండి. నా యెడల విధేయత చూపండి. 164. నేను ఈ పనికై మీ నుండి ఏ ప్రతిఫలాన్నీ కోరను. నా ప్రతిఫలం సకల లోకాల ప్రభువు బాధ్యత. 165. మీరు ప్రపంచంలోని ప్రాణులలో పురుషుల వద్దకు పోతారేమిటి, 166. మీ ప్రభువు మీ భార్యలలో మీకై సృష్టించిన దానిని విడిచి పెడుతున్నారేమిటి? మీరు

إِنِّي لَكُمْ رَسُولٌ أَمِينٌ ۝ فَاتَّقُوا اللَّهَ وَ
أَطِيعُونِ ۝ وَمَا أَسْأَلُكُمْ عَلَيْهِ مِنْ أَجْرٍ ۖ إِنْ
أَجْرِيَ إِلَّا عَلَىٰ رَبِّ الْعَالَمِينَ ۝ أَتُتْرَكُونَ فِي مَا
هَاهُنَا آمِنِينَ ۝ فِي جَنَّاتٍ وَعُيُونٍ ۝ وَزُرُوعٍ وَ
نَخْلٍ طَلْعُهَا هَضِيمٌ ۝ وَتَنْحِتُونَ مِنَ الْجِبَالِ بُيُوتًا
فَارِهِينَ ۝ فَاتَّقُوا اللَّهَ وَأَطِيعُونِ ۝ وَلَا تُطِيعُوا أَمْرَ
الْمُسْرِفِينَ ۝ الَّذِينَ يُفْسِدُونَ فِي الْأَرْضِ وَلَا
يُصْلِحُونَ ۝ قَالُوا إِنَّمَا أَنْتَ مِنَ الْمُسَحَّرِينَ ۝ مَا أَنْتَ
إِلَّا بَشَرٌ مِثْلُنَا ۚ فَأْتِ بِآيَةٍ إِنْ كُنْتَ مِنَ الصَّادِقِينَ ۝
قَالَ هَٰذِهِ نَاقَةٌ لَهَا شِرْبٌ وَلَكُمْ شِرْبُ يَوْمٍ مَعْلُومٍ ۝
وَلَا تَمَسُّوهَا بِسُوءٍ فَيَأْخُذَكُمْ عَذَابُ يَوْمٍ عَظِيمٍ ۝
فَعَقَرُوهَا فَأَصْبَحُوا نَادِمِينَ ۝ فَأَخَذَهُمُ الْعَذَابُ ۚ
إِنَّ فِي ذَٰلِكَ لَآيَةً ۖ وَمَا كَانَ أَكْثَرُهُمْ مُؤْمِنِينَ ۝ وَ
إِنَّ رَبَّكَ لَهُوَ الْعَزِيزُ الرَّحِيمُ ۝ كَذَّبَتْ قَوْمُ لُوطٍ
الْمُرْسَلِينَ ۝ إِذْ قَالَ لَهُمْ أَخُوهُمْ لُوطٌ أَلَا تَتَّقُونَ ۝
إِنِّي لَكُمْ رَسُولٌ أَمِينٌ ۝ فَاتَّقُوا اللَّهَ وَأَطِيعُونِ ۝
وَمَا أَسْأَلُكُمْ عَلَيْهِ مِنْ أَجْرٍ ۖ إِنْ أَجْرِيَ إِلَّا عَلَىٰ رَبِّ
الْعَالَمِينَ ۝ أَتَأْتُونَ الذُّكْرَانَ مِنَ الْعَالَمِينَ ۝ وَ
تَذَرُونَ مَا خَلَقَ لَكُمْ رَبُّكُمْ مِنْ أَزْوَاجِكُمْ ۚ بَلْ أَنْتُمْ
قَوْمٌ عَادُونَ ۝ قَالُوا لَئِنْ لَمْ تَنْتَهِ يَا لُوطُ لَتَكُونَنَّ مِنَ

హద్దులన్నీ అతిక్రమించారు." 167. వారు ఇలా అన్నారు, "ఓ లూత్! నీవు ఈ మాటలు మానుకోకపోతే, మా నగరాల నుండి గెంటివేయబడిన వారిలో నీవు కూడా తప్పక చేరిపోతావు." 168. అతను ఇలా అన్నాడు, "మీ చేష్టలకు కుమిలిపోయేవారిలో నేనూ ఉన్నాను. 169. ఓ ప్రభూ! నన్నూ, నాకుటుంబ సభ్యులనూ వారి అశ్లీల చేష్టల నుండి కాపాడు." 170. చివరకు మేము అతనినీ, అతని కుటుంబ సభ్యులందరినీ కాపాడాము, 171. వెనుకనే ఉండిపోయిన వారిలోని ఒక ముసలి స్త్రీని తప్ప. 172. తరువాత మిగిలిపోయిన వారిని మేము నాశనం చేశాము. 173. వారిపై ఒక వర్షాన్ని కురిపించాము, అతిభయంకరమైన వర్షాన్ని. అది హెచ్చరింపబడిన వారిపై అవతరించింది. 174. నిశ్చయంగా ఇందులో ఒక సూచన ఉన్నది. అయితే వారిలో చాలా మంది విశ్వసించరు. 175. యథార్థమేమిటంటే నీ ప్రభువు మహాశక్తిమంతుడు, అనంత కరుణామయుడు. 176. 'అయ్‌కహ్' ప్రజలు దైవప్రవక్తలను తిరస్కరించారు. 177. అప్పుడు షుఐబ్ వారిలో ఇలా అన్న విషయాన్ని జ్ఞాపకం తెచ్చుకో. "మీరు భయపడరా? 178. నేను మీ కొరకు తెచ్చిన ఒక విశ్వసనీయుడనైన దైవప్రవక్తను. 179. కనుక మీరు అల్లాహ్‌కు భయపడండి, నా యెడల విధేయత చూపండి. 180 నేను ఈ పనికై మీ నుండి ఏ ప్రతిఫలాన్ని కోరను. నా ప్రతిఫలం సకల లోకాల ప్రభువు బాధ్యత. 181. కొలపాత్రలను పూర్తిగా నింపండి, 182. ఎవరికీ తక్కువ చేసి ఇవ్వకండి. 183. సరియైన తరాజుతో తూయండి. 184. ప్రజలకు వారి వస్తువులను తక్కువజేసి ఇవ్వకండి. భూమిపై కల్లోలాన్ని వ్యాపింపజేస్తూ తిరగకండి; 185. మిమ్మల్నీ మీకు పూర్వపు తరాల వారినీ సృష్టించిన ఆయనకు భయ పడండి." 186. వారు ఇలా అన్నారు, "నీవు కేవలం చేతబడి చేయబడిన ఒక వ్యక్తివి. 187. నీవు ఏమీ కావు, మా వంటి ఒక మానవుడవు తప్ప. మేము నిన్ను అసత్యవాదిగా పరిగణిస్తున్నాము. 189. నీవు సత్యవంతుడవే అయితే, ఆకాశపు తునకను దేనినయినా మా మీద పడేలా చేయి." షుఐబ్ ఇలా అన్నాడు, "నా ప్రభువుకు మీరు చేస్తున్నదంతా తెలుసు." వారు అతనిని తిరస్కరించారు. చివరకు ఛత్రదినపు శిక్ష వారిపైకి వచ్చిపడింది. అది అతి భయంకరమైన దినపు శిక్ష. 190. నిశ్చయంగా ఇందులో ఒక సూచన ఉన్నది. అయితే వారిలో అత్యధికులు విశ్వసించరు. 191. యథార్థమేమింటే, నీ ప్రభువు శక్తిమంతుడు కూడ, కరుణామయుడు కూడ.

الْمُخْرَجِينَ ﴿١٦٧﴾ قَالَ إِنِّي لِعَمَلِكُم مِّنَ الْقَالِينَ ﴿١٦٨﴾ رَبِّ
نَجِّنِي وَأَهْلِي مِمَّا يَعْمَلُونَ ﴿١٦٩﴾ فَنَجَّيْنَاهُ وَأَهْلَهُ أَجْمَعِينَ ﴿١٧٠﴾
إِلَّا عَجُوزًا فِي الْغَابِرِينَ ﴿١٧١﴾ ثُمَّ دَمَّرْنَا الْآخَرِينَ ﴿١٧٢﴾ وَ
أَمْطَرْنَا عَلَيْهِم مَّطَرًا فَسَاءَ مَطَرُ الْمُنذَرِينَ ﴿١٧٣﴾ إِنَّ
فِي ذَٰلِكَ لَآيَةً وَمَا كَانَ أَكْثَرُهُم مُّؤْمِنِينَ ﴿١٧٤﴾ وَإِنَّ
رَبَّكَ لَهُوَ الْعَزِيزُ الرَّحِيمُ ﴿١٧٥﴾ كَذَّبَ أَصْحَابُ لْئَيْكَةِ
الْمُرْسَلِينَ ﴿١٧٦﴾ إِذْ قَالَ لَهُمْ شُعَيْبٌ أَلَا تَتَّقُونَ ﴿١٧٧﴾
إِنِّي لَكُمْ رَسُولٌ أَمِينٌ ﴿١٧٨﴾ فَاتَّقُوا اللَّهَ وَأَطِيعُونِ ﴿١٧٩﴾
وَمَا أَسْأَلُكُمْ عَلَيْهِ مِنْ أَجْرٍ إِنْ أَجْرِيَ إِلَّا عَلَىٰ رَبِّ
الْعَالَمِينَ ﴿١٨٠﴾ أَوْفُوا الْكَيْلَ وَلَا تَكُونُوا مِنَ الْمُخْسِرِينَ ﴿١٨١﴾
وَزِنُوا بِالْقِسْطَاسِ الْمُسْتَقِيمِ ﴿١٨٢﴾ وَلَا تَبْخَسُوا النَّاسَ
أَشْيَاءَهُمْ وَلَا تَعْثَوْا فِي الْأَرْضِ مُفْسِدِينَ ﴿١٨٣﴾ وَ
اتَّقُوا الَّذِي خَلَقَكُمْ وَالْجِبِلَّةَ الْأَوَّلِينَ ﴿١٨٤﴾ قَالُوا
إِنَّمَا أَنتَ مِنَ الْمُسَحَّرِينَ ﴿١٨٥﴾ وَمَا أَنتَ إِلَّا بَشَرٌ مِّثْلُنَا
وَإِن نَّظُنُّكَ لَمِنَ الْكَاذِبِينَ ﴿١٨٦﴾ فَأَسْقِطْ عَلَيْنَا كِسَفًا
مِّنَ السَّمَاءِ إِن كُنتَ مِنَ الصَّادِقِينَ ﴿١٨٧﴾ قَالَ رَبِّي
أَعْلَمُ بِمَا تَعْمَلُونَ ﴿١٨٨﴾ فَكَذَّبُوهُ فَأَخَذَهُمْ عَذَابُ
يَوْمِ الظُّلَّةِ إِنَّهُ كَانَ عَذَابَ يَوْمٍ عَظِيمٍ ﴿١٨٩﴾ إِنَّ
فِي ذَٰلِكَ لَآيَةً وَمَا كَانَ أَكْثَرُهُم مُّؤْمِنِينَ ﴿١٩٠﴾
وَإِنَّ رَبَّكَ لَهُوَ الْعَزِيزُ الرَّحِيمُ ﴿١٩١﴾ وَإِنَّهُ لَتَنزِيلُ

**వాక్యాల సంబంధం:** ఈ వాక్యాల్లో నూహ్ (అ) తన జాతి వారిలో సత్యసందేశ ప్రచారం చేశారని, ఏకదైవారాధన వైపు ఆహ్వానించారని. కాని ఆ జాతి వారు తలబిరుసు తనంగా, అహంకారంగా వ్యవహరించారని, తమ తాత ముత్తాతలను అంధులై అనుసరించేవారని, వారు నూహ్ సందేశాన్ని తిరస్కరించారని, ఫలితంగా వారిపై అల్లాహ్ శిక్ష విరుచుకు పడిందని అవిశ్వాసులందరూ నాశనమయ్యారని పేర్కొనడం జరిగింది.

**105-191. వాక్యాల వ్యాఖ్యానం:**

105. నూహ్ జాతి తన ప్రవక్తను అన్ని రకాలుగా తిరస్కరించారు. విగ్రహారాధన సర్వసామాన్యం అయిన తరువాత మొట్టమొదట వచ్చిన దైవప్రవక్త నూహ్ (అ). ప్రజలను విగ్రహారాధన నుండి వారించటానికి, దైవశిక్షల పట్ల హెచ్చరించటానికి అల్లాహ్ (త) నూహ్ (అ)ను ప్రభవింపజేశాడు. నూహ్ జాతి అతన్ని తిరస్కరించి తమ అసహ్యకరమైన కార్యకలాపాలలో నిమగ్నమయి ఉండేది. ఎంత నచ్చజెప్పినా విగ్రహారాధనను త్యజించలేదు. ప్రవక్తలందరూ ఏకదైవారాధన సందేశ ప్రచారం నిమిత్తం ప్రభవించబడ్డారు. అందువల్ల ఒకర్ని తిరస్కరిస్తే అందరినీ తిరస్కరించినట్టే అర్థం. అల్లాహ్ (త) నూహ్‌ను తిరస్కరించటం ప్రవక్తలందరినీ తిరస్కరించినట్టుగా భావించి నూహ్ జాతి ప్రవక్తలందరినీ తిరస్కరించిందని పేర్కొన్నాడు.

**నూహ్ సందేశం:** అల్లాహ్ ఆరాధనలో మీరు ఇతరులను భాగస్వాములుగా కల్పిస్తున్నారు. దీనికి మీరు ఏమాత్రం సిగ్గుపడటం లేదు, నేను మీ వద్దకు పంపబడిన సత్యప్రవక్తను. నేను మీకు మీ ప్రభువు సందేశాన్ని వినిపిస్తున్నాను. అందులో ఏమాత్రం హెచ్చుతగ్గులు చేయటం లేదు. కనుక మీరు అల్లాహ్‌కు భయపడండి. నన్ను అనుసరించండి. ఈ విధంగా దైవశిక్ష నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోండి. పైగా నేను మీకు చేస్తున్న హితబోధకు పారితోషికం కూడా నేను మిమ్మల్ని కోరటం లేదు.

దాని ప్రతిఫలం అల్లాహ్ వద్ద లభించనుంది. నేను మిమ్మల్ని నిరంతరం అల్లాహ్‌కు భయపడండని, నన్ను అనుసరించండని హితబోధ చేస్తున్నాను. నా సత్యసంధత, అమానతుల గురించి మీ అందరికీ తెలుసు. ఏ బాధ్యత నాకు ఇవ్వబడిందో దాన్ని నేను యదాతథంగా నెరవేరుస్తున్నాను అని అన్నారు.

**నూహ్ జాతి సమాధానం:** మేము విశ్వసించదలచుకోలేదు. ఎందుకంటే, ఈ పేదలు, హీనులు నిన్ను అనుసరిస్తున్నారు. నిన్ను ధృవీకరిస్తున్నారు. వీరందరూ సమాజంలోని దరిద్రులు. మేము వారితోపాటు ఎలా కూర్చోగలము? అని అన్నారు.

**నూహ్ సమాధానం:** వీరి గత కర్మలకు నాకు ఎటువంటి సంబంధమూ లేదు. ఇంకా నేను వాటి గురించి పరిశీలించదలచుకోలేదు. వీరు నా వద్ద ఉన్న సత్యాన్ని స్వీకరించడానికి ముందుకు వచ్చారు. వారి పాత కర్మల వెంటపడటం నా పని కాదు. నా పని కేవలం వారి విశ్వాసాన్ని ధృవీకరించడమే. వారి హృదయాలలో ఉన్న రహస్యాలను అల్లాహ్‌కే వదలి వేస్తున్నాను. వారి ప్రభువే స్వయంగా వారిని విచారిస్తాడు. విచారకరమైన విషయం ఏమిటంటే మీరు ఈ మాత్రం జ్ఞానం కూడా కలిగిలేరు అని అన్నారు. ఈ పేదలను, దరిద్రులను గెంటివేస్తే మేము విశ్వసిస్తాము అని అన్నారు. కాని నూహ్ వారి ఈ షరతును ఒప్పుకోలేదు. ఇంకా ఇలా అన్నారు; "నేను విశ్వాసులను నా దగ్గరి నుండి గెంటివేయడం జరుగదు. నేను కేవలం హెచ్చరించేవాడుగా పంపబడ్డాను. నన్ను అనుసరించేవాడు, నా అడుగుజాడల్లో నడిచేవాడు, నన్ను ధృవీకరించేవాడు మాకు చెందినవాడు. నేను వాడికి చెందినవాడను. వారు మీ దృష్టిలో ఎంత దరిద్రులైనా, గౌరవహీనులైనా, ఎలాంటి వారైనా, నా దృష్టిలో మాత్రం అందరూ సమానులే" అని సమాధానం ఇచ్చారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

నూహ్ (అ) సుమారు 950 సంవత్సరాల వరకు తన జాతిని ఏకదైవారాధన గురించి హితబోధ చేశారు. కాని అతని జాతి అవిశ్వాసాన్ని, విగ్రహారాధనను అవలంబిస్తూ ఉంది. చివరికి నూహ్ (అ) తన ప్రభువుతో మాట్లాడుతూ ఓ ప్రభూ నన్ను నా జాతి పూర్తిగా తిరస్కరించింది. ఇప్పుడు వారు విశ్వసిస్తారని, తమ్ముతాము సరిదిద్దుకుంటారని ఆశించలేను. అందువల్ల వారికీ నాకు మధ్య తీర్పు చెయ్యమని, నన్ను, నా అనుచరులను రక్షించమని, దుర్మార్గులను నాశనం చేయమని ప్రార్థించారు.

ఉల్లేఖన కర్తల అభిప్రాయం: విశ్వాసుల సంఖ్య 80 ఉండేది. 40 మంది పురుషులు, 40 మంది స్త్రీలు. అల్లాహ్ (త) అతని ప్రార్థనను స్వీకరించాడు. నూహ్‌ను, అతని అనుచరులను రక్షించాడు. మిగతా వారందరినీ నాశనం చేశాడు. నూహ్ యొక్క ఈ సంఘటనలో ఎన్నో గుణపాఠాలున్నాయి. నూహ్ జాతి వీటి ద్వారా ఎటువంటి లాభాలు పొందలేకపోయింది. అందువల్లే వీరిలో చాలా మంది విశ్వసించలేదు. (తైసీరుర్రహ్మాన్)

ఆద్ జాతి ప్రపంచంలోని శక్తివంతమైన జాతుల్లోని ఒక జాతి. దీన్నిగురించి అల్లాహ్ (త) సూరె ఫజ్ర్‌లో ఇలా అన్నాడు: "ఇలాంటి జాతి మరొకటి పుట్టలేదు. అంటే ఈ జాతి బలంలో చాలా దృఢంగా ఉండేది. అందువల్లే ఈ జాతివారు ఇలా అనేవారు: "బలంలో మాకంటే బలవంతులు ఎవరున్నారు?" అని అహంకారంగా ప్రవర్తించేవారు.

ఇలాంటి జాతిని కూడా అల్లాహ్ (త) సత్యాన్ని ధిక్కరించినందుకు భయంకరమైన, విపరీతమైన సుడిగాలుల ద్వారా నాశనం చేశాడు. ఇది వారిపై 7 రాత్రులు, 8 దినాలు విరుచుకుపడింది. ఈ సుడిగాలి మనుషుల్ని పైకెత్తి పడేసేది. దానివల్ల వారి తల పగిలిపోయేది. క్రిందపడగానే చావును చవిచూసేవారు. వీరు ఎంతటి బలవంతులంటే కొండల్లో గుహల్లో అందమైన, పెద్దపెద్ద భవనాలు చెక్కేవారు. వీరి వద్ద విరివిగా తోటలు ఉండేవి. వీరి వద్ద పెద్దపెద్ద బావులు ఉండేవి. కాని దైవశిక్ష నుండి వీరిని వీటిలో ఏవీ కాపాడలేకపోయాయి. ఈ విధంగా ఇంతటి బలవంతులను కూడా చెరిపివేయటం జరిగింది. (అహ్సనుల్ బయాన్)

ఆ తరువాత పంపబడిన గొప్ప దైవప్రవక్తల్లో సాలిహ్(అ) గురించి పేర్కొనడం జరిగింది. సాలిహ్ (అ)ను సమూద్ జాతి వద్దకు పంపడం జరిగింది. వీరు అరబ్బు జాతికి చెందినవారు. వీరు హిజ్ర్ ప్రాంతానికి చెందినవారు. ఈ ప్రాంతం దాదిల్‌ఖురా మరియు షామ్‌కి మధ్య ఉంది. వీరి పట్టణాలు ప్రఖ్యాతిగాంచినవి. సాలిహ్ (అ) వీరిని ఏకదైవారాధన వైపు ఆహ్వానించారు. ధార్మిక విషయాల్లో నన్ను అనుసరించమని హితబోధ చేశారు. కాని వారు అతని సందేశాన్ని తిరస్కరించారు. ధిక్కరించారు కూడా. అతన్ని వ్యతిరేకించారు. ఇంకా దైవసందేశ ప్రచార నిమిత్తం మీ నుండి ఏ విధమైన పారితోషికం కూడా కోరటం లేదని, నేను కేవలం దైవప్రీతి కోసం నా బాధ్యతను నిర్వరిస్తున్నానని, ఆయనే నాకు దాని ప్రతిఫలం ప్రసాదిస్తాడని కూడా గుర్తుచేశారు.

ఆ తరువాత సాలిహ్ (అ) వారికి అల్లాహ్ అనుగ్రహాలను బహుమానాలను గుర్తుచేశారు. ఆయనే మీకు ఆహారం ప్రసాదిస్తున్నాడని, శాంతి భద్రతలను ప్రసాదిస్తాడని, మీ కొరకు తోటలను, వనాలను పండించాడని, నదులను ప్రవహింపజేశాడని, అనేక రకాల వనరులను ఏర్పాటు చేశాడని, వీటివల్లే మీరు చాలా నేర్పుగా కొండలను తొలిచి భవనాలు నిర్మిస్తున్నారని, దానిపై గర్వపడుతున్నారని ఇవన్ని దైవలీలలే అని గుర్తు చేశారు.

వీరు పేరు ప్రఖ్యాతులకోసం అనవసరంగా భవనాలు నిర్మించేవారు. వీరు రాళ్ళు చెక్కడంలో మంచి నైపుణ్యాన్ని కలిగి ఉండేవారు. సాలిహ్ (అ) వారిని అల్లాహ్‌కు భయపడమని, ఇహపరాల్లో లాభం చేకూర్చే సత్కార్యాలు చేయమని, మిమ్మల్ని సృష్టించిన, మీకు ఆహారం ప్రసాదిస్తున్న ఆ దైవాన్నే ఆరాధించమని, ఏకదైవారాధనను స్వీకరించమని ఎల్లప్పుడూ ఆయన గొప్పతనాన్నే కొనియాడమని హితబోధ చేశారు.

(తైసీరుర్రహ్మాన్)

**సమూద్ జాతి సమాధానం:** దైవప్రవక్త (స) సమూద్ జాతిని తమ ప్రభువునే ఆరాధించమని హితబోధ చేసినప్పుడు, వారు దైవప్రవక్తను నీవు మాయాజాలానికి గురయ్యావని, దానివల్ల నీవు బుద్ధిహీతనకు గురయ్యావని, మతిస్థిమితం కోల్పోయావని, నీవు మా వంటి ఒక మానవుడవే అయినప్పుడు మా అందరినీ వదలి నీవైపు దైవవాణి ఎలా అవతరించబడింది? (ఖమర్-25,26) ఎంతమాత్రం కాదు. వాస్తవం ఏమిటంటే వాడు అసత్యవాది, సంక్షోభాలు రేకెత్తిస్తున్నాడు. త్వరలోనే వారికి ఎవరు అసత్యవాదో, మరెవరు కల్లోలాలను సృష్టించేవాడో తెలిసిపోతుంది. అంతేకాక ఒకవేళ నీవు దైవప్రవక్తవే అయితే ఏదైనా మహత్యాన్ని చూపెట్టు.

అప్పుడు వారి నాయకులందరూ అక్కడ ఉన్నారు. అందరూ కలసి ఇలా అన్నారు: ఒకవేళ నీవు దైవప్రవక్తవే అయితే ఈ బండరాతి నుండి 10 నెలలు నిండిన చూలుతో ఉన్న ఆడ ఒంటెను తీసుకురా అని ఛాలెంజ్ చేశారు.

సాలిహ్ (అ) వారి నుండి అలా జరిగితే విశ్వసిస్తామని వాగ్దానం తీసుకున్నారు. వారందరూ ప్రమాణం చేశారు. సాలిహ్ (అ) నిలబడి నమాజ్ చేశారు. తరువాత అల్లాహ్‌ను అతని జాతి అడిగిన దాన్ని పూర్తి చేయమని ప్రార్థించారు. సాలిహ్ (అ) సైగ చేసిన రాతిబండ పగిలింది. అందులో నుండి 10 నెలల చూలుతో ఉన్న ఆడ ఒంటె బయటికొచ్చింది. అది చూసిన వెంటనే కొందరు విశ్వసించారు. చాలా మంది మాత్రం అవిశ్వాసాన్నే ఎన్నుకొని దాన్నే అవలంభించారు.

చివరికి ఒక దౌర్భాగ్యుడు దాని డెక్కలను కోసివేసి దాన్ని చంపివేశాడు. కాని తరువాత చాలా విచారించారు. అయితే దైవశిక్ష వారిని చుట్టుముట్టింది. భయంకరమైన భూకంపం వచ్చింది. ఒక భయంకరమైన కేక వారి గుండెలను ఆపివేసింది. అందరూ చనిపోయారు. కలలో కూడా ఊహించని శిక్ష వారిని నాశనం చేసింది. తమతమ ఇళ్లల్లో మోకాళ్ళపై పడినట్లే పడి ఉండిపోయారు. ఇందులో కూడా ఒక గొప్ప గుణపాఠం ఉంది. కాని చాలా మందికి విశ్వాస భాగ్యం కలుగదు. నిస్సందేహంగా మీ ప్రభువు అధిగమించేవాడు. కరుణామయుడూను.

ఆ తరువాత అల్లాహ్ దాసులు లూత్ (అ)ను గురించి ప్రస్తావించటం జరిగింది. ఇతని పేరు లూత్ బిన్ హారూన్ బిన్ ఆజర మరియు ఇబ్రాహీమ్‌కి అన్న కొడుకు. అల్లాహ్ (త) ఇబ్రాహీమ్ కాలంలో ఇతన్ని ఒక పెద్ద జాతి వైపునకు ప్రవక్తగా పంపాడు. వీరు సద్దూమ్ ప్రాంతంలో ఉండేవారు. అల్లాహ్ (త) అవిశ్వాసులతోపాటు సద్దూమ్ పట్టణాన్ని కూడా నాశనం చేశాడు. ఈ ప్రాంతాన్ని అపరిశుద్ధమైన అఖాతంగా మార్చివేశాడు. లూత్ (అ) వారిని పాపాలకు దూరంగా ఉంచేందుకు చాలా ప్రయత్నించారు. అంతేకాక వారు పాల్పడుతున్న మహా భయంకరమైన పాపకార్యాలనుండి కూడా వారించారు. వీరికంటే ముందు ఎవరూ దీనికి పాల్పడలేదు. వీరు స్వలింగసంపర్కానికి గురయ్యారు. దీన్నుండి వారిని కఠినంగా వారించడం జరిగింది.

అతని సందేశం విని అతని జాతి ప్రజలు ఇలా అన్నారు: ఓ లూత్! ఒకవేళ నీవు నీ సందేశ ప్రచారాన్ని కట్టబెట్టకపోతే మేము నిన్ను ఈ పట్టణాన్నుండి గెంటివేస్తాము. ఇంకోచోట (అన్‌నమ్ల్:56)లో ఉంది. అప్పుడు లూత్ వారితో నేను మీ చేష్టలకు విసిగిపోయాను. మీ కార్యాలంటే నాకు చాలా అసహ్యం. నేను మీకు వేరుగా ఉన్నాను అని అయిష్టం వ్యక్తం చేశారు. చివరికి విసిగి వారిని ఇలా శపించారు: "ఓ నా ప్రభూ! నన్ను నా కుటుంబం వారిని కాపాడు అని ప్రార్థించారు. అల్లాహ్ (త) అతని దుఆను స్వీకరించాడు. ఇంకా శుభవార్తను కూడా తెలియజేశాడు. అల్లాహ్ (త) ఇలా ఆదేశించాడు. "మేము మిమ్మల్ని మీ ఇంటి వారిని రక్షించాము. ఒక్క ముసలిది తప్ప. అది అతని దౌర్భాగ్యురాలు భార్య. ఈమె తన జాతికి తోడుగా ఉండిపోయింది. వారితో సహా చనిపోయింది.

లూత్ (అ)ను రాత్రికి రాత్రి తన కుటుంబాన్ని అంటే ఆయన భార్య తప్ప మిగతా వారందరినీ తీసుకొని బయలుదేరమని, వారి కేకలు, అరుపులు విన్నా వెనక్కి తిరిగి చూడకూడదని అల్లాహ్ ఆదేశించడం జరిగింది. లూత్ (అ) ఆదేశించినట్లే చేశారు. దైవాదేశాన్ని అమలు పరుస్తూ ముందుకు సాగిపోయారు. ఇటు అల్లాహ్ (త) లూత్ జాతిపై కఠిన శిక్షను అవతరింపజేశాడు. అది అందరినీ చుట్టుముట్టింది. అంటే వారిపై క్రమంగా ఆకాశం నుండి రాళ్లు రువ్వడం జరిగింది.

మద్‌యన్ వారు: అయ్‌క వారు అంటే మద్‌యన్ వారని అర్థం. దైవప్రవక్త షుఐబ్ వీరికి చెందిన వారే. షుఐబ్ తన జాతిని తూనికల్లో కొలతల్లో మోసం చేయరాదని హెచ్చరించారు. అంటే పూర్తిగా ఇవ్వాలి. అందులో ఎటువంటి హెచ్చుతగ్గులు చేయరాదు. భూమిపై అల్లకల్లోలం వ్యాపింపజేస్తూ తిరగకండని, దొంగతనాలు, దోపిడీలు చేయరాదని, అల్లాహ్ శిక్షను గుర్తుంచుకోవాలని, మిమ్మల్ని మీ తాతముత్తాతలను సృష్టించిన ప్రభువుకే భయపడాలని అని హితబోధచేశారు.

**షుఐబ్ జాతి సమాధానం:** సమూద్ జాతి వారు తమ ప్రవక్తకు ఇచ్చిన సమాధానమే షుఐబ్ జాతి వారు

షుఐబ్(అ)కు ఇచ్చారు. రెండు జాతుల అభిప్రాయాలు కలుస్తున్నాయి. తమ ప్రవక్తను నీవు మంత్రజాలానికి గురయ్యావని, నీవు మా లాంటి ఒక మానవుడవే అని, మేము నిస్సందేహంగా నిన్ను అసత్యవంతునిగా భావిస్తున్నామని, నీవు అల్లాహ్‌కు అసత్యాలు అంటగడుతున్నావని, అల్లాహ్(త) నిన్ను ప్రవక్తగా పంపలేదని, ఒకవేళ నీవు సత్యవంతుడవే అయితే మాపై ఆకాశం నుండి శిక్షను కురిపించు అని ఛాలెంజ్ చేసేవారు. మాపై ఆకాశం నుండి శిక్ష కురిపించమని ఈ మూర్ఖులు పలికేవారు. ఇలాగే జరిగింది. ఏడు రోజుల వరకు ఎండవేడికి గురి చేయబడ్డారు. ఎండ తీవ్రంగా పడింది. ప్రజలు ఆహాకారాలు చేయసాగారు. అస్థిరతకు గురయ్యారు. ఏడు రోజుల తర్వాత ఆకాశంలో ఒకమేఘం కనబడింది. రానురాను వారిపై వ్యాపించింది. వీరు సంతోషం పట్టలేక ఇళ్ల నుండి మైదానంలోకి వచ్చేశారు. అందరూ మేఘం క్రిందికి రాగానే అల్లాహ్ వారిపై అగ్నిని కురిపించాడు. నిప్పుకణాలు, జ్వాలలు వారిపై కురవసాగాయి. భయంకరమైన భూకంపం వచ్చింది. ఒకభయంకరమైన మెరుపు ఏర్పడింది. అందరి ఆత్మలు పైకి ఎగిరిపోయాయి. అల్లాహ్ (త) అవిశ్వాసులతో ప్రతీకారం తీర్చుకోగలడు. విశ్వాసులపై అల్లాహ్ ఎంతో కరుణామయుడు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

## 192-227 వాక్యాల అనువాదం:

192. ఇది సకల లోకాల ప్రభువు అవతరింపజేసినది. 193. దీనిని తీసుకుని విశ్వసనీయమైన ఆత్మ నీ హృదయ ఫలకంపై అవతరించింది. 194. స్వచ్ఛమైన అరబ్బీ భాషలో దేవుని తరపున దైవసృష్టికి హెచ్చరిక చేసేవారిలో నీవు చేరిపోవాలని. 195. పూర్వీకుల గ్రంథాలలో కూడా ఇది ఉన్నది. 196. దీనిని ఇస్రాయీలు సంతతి వారి విద్వాంసులు ఎరుగుదురనే విషయం వారికి (మక్కావాసులకు) ఏ సూచనా కదా? 197. ఒకవేళ మేము దీనిని ఏ అరబ్బీయే తరుని పైనయినా అవతరింపజేసి ఉంటే, 198. దీనిని అతడు వారికి చదివి వినిపించినప్పుడు కూడా వారు విశ్వసించే వారుకారు. 199. ఇదే విధంగా మేము దీనిని (ఖుర్ఆన్‌ను) అపరాధుల హృదయాలలోకి చొచ్చుకు పోయేలా చేశాము. 200. వ్యధాభరితమైన శిక్షను చూడనంతవరకు వారు దీనిని విశ్వసించరు. 201. తరువాత అనూహ్య స్థితిలో అది వారిపైకి అకస్మాత్తుగా వచ్చిపడినప్పుడు, 202.వారు "ఇప్పుడు మాకు కొంచెం గడువేమైనా దొరుకుతుందా?" అని అంటారు. 203. అయితే వారు మేము విధించే శిక్షకై తొందర పడు తున్నారా? 204. దీనిని గురించి నీవేమైనా ఆలో చించావా; 205. ఒకవేళ మేము వారికి ఏళ్ల తరబడి విలాస జీవితం గడిపే వ్యవధిని ఇచ్చినా, 206. వారిని దేన్ని గురించి భయపెట్టటం జరుగుతూ వచ్చిందో, అదే తరువాత వారిపైకి వచ్చిపడినప్పుడు, 207. వారికి లభించిన జీవిత సామాగ్రి వారికి దేనికి పనికివస్తుంది? 208. హితబోధ బాధ్యతను నిర్వహించేందుకు హెచ్చ

رَبِّ الْعٰلَمِيْنَ ۞ نَزَلَ بِهِ الرُّوْحُ الْاَمِيْنُ ۞ عَلٰى
قَلْبِكَ لِتَكُوْنَ مِنَ الْمُنْذِرِيْنَ ۞ بِلِسَانٍ عَرَبِيٍّ
مُّبِيْنٍ ۞ وَاِنَّهٗ لَفِيْ زُبُرِ الْاَوَّلِيْنَ ۞ اَوَلَمْ يَكُنْ
لَّهُمْ اٰيَةً اَنْ يَّعْلَمَهٗ عُلَمٰٓؤُا بَنِيْٓ اِسْرَآءِيْلَ ۞ وَلَوْ
نَزَّلْنٰهُ عَلٰى بَعْضِ الْاَعْجَمِيْنَ ۞ فَقَرَاَهٗ عَلَيْهِمْ مَّا
كَانُوْا بِهٖ مُؤْمِنِيْنَ ۞ كَذٰلِكَ سَلَكْنٰهُ فِيْ قُلُوْبِ
الْمُجْرِمِيْنَ ۞ لَا يُؤْمِنُوْنَ بِهٖ حَتّٰى يَرَوُا الْعَذَابَ
الْاَلِيْمَ ۞ فَيَاْتِيَهُمْ بَغْتَةً وَّهُمْ لَا يَشْعُرُوْنَ ۞
فَيَقُوْلُوْا هَلْ نَحْنُ مُنْظَرُوْنَ ۞ اَفَبِعَذَابِنَا
يَسْتَعْجِلُوْنَ ۞ اَفَرَءَيْتَ اِنْ مَّتَّعْنٰهُمْ سِنِيْنَ ۞ ثُمَّ
جَآءَهُمْ مَّا كَانُوْا يُوْعَدُوْنَ ۞ مَآ اَغْنٰى عَنْهُمْ مَّا كَانُوْا
يُمَتَّعُوْنَ ۞ وَمَآ اَهْلَكْنَا مِنْ قَرْيَةٍ اِلَّا لَهَا مُنْذِرُوْنَ ۞

ذِكْرٰى ۛ وَمَا كُنَّا ظٰلِمِيْنَ ۝ وَمَا تَنَزَّلَتْ بِهِ الشَّيٰطِيْنُ ۝
وَمَا يَنْۢبَغِيْ لَهُمْ وَمَا يَسْتَطِيْعُوْنَ ۝ اِنَّهُمْ عَنِ السَّمْعِ
لَمَعْزُوْلُوْنَ ۝ فَلَا تَدْعُ مَعَ اللّٰهِ اِلٰهًا اٰخَرَ فَتَكُوْنَ
مِنَ الْمُعَذَّبِيْنَ ۝ وَاَنْذِرْ عَشِيْرَتَكَ الْاَقْرَبِيْنَ ۝
وَاخْفِضْ جَنَاحَكَ لِمَنِ اتَّبَعَكَ مِنَ الْمُؤْمِنِيْنَ ۝
فَاِنْ عَصَوْكَ فَقُلْ اِنِّيْ بَرِيْٓءٌ مِّمَّا تَعْمَلُوْنَ ۝ وَتَوَكَّلْ
عَلَى الْعَزِيْزِ الرَّحِيْمِ ۝ الَّذِيْ يَرٰىكَ حِيْنَ تَقُوْمُ ۝ وَ
تَقَلُّبَكَ فِي السّٰجِدِيْنَ ۝ اِنَّهٗ هُوَ السَّمِيْعُ الْعَلِيْمُ ۝ هَلْ
اُنَبِّئُكُمْ عَلٰى مَنْ تَنَزَّلُ الشَّيٰطِيْنُ ۝ تَنَزَّلُ عَلٰى كُلِّ
اَفَّاكٍ اَثِيْمٍ ۝ يُّلْقُوْنَ السَّمْعَ وَاَكْثَرُهُمْ كٰذِبُوْنَ ۝
وَالشُّعَرَآءُ يَتَّبِعُهُمُ الْغَاوٗنَ ۝ اَلَمْ تَرَ اَنَّهُمْ فِيْ كُلِّ
وَادٍ يَّهِيْمُوْنَ ۝ وَاَنَّهُمْ يَقُوْلُوْنَ مَا لَا يَفْعَلُوْنَ ۝
اِلَّا الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ وَذَكَرُوا اللّٰهَ
كَثِيْرًا وَّانْتَصَرُوْا مِنْۢ بَعْدِ مَا ظُلِمُوْا ۗ وَسَيَعْلَمُ
الَّذِيْنَ ظَلَمُوْٓا اَيَّ مُنْقَلَبٍ يَّنْقَلِبُوْنَ ۝

రిక చేయువారు లేకుండానే మేము ఎన్నడూ, ఏ నగరాన్నీ నాశనం చేయలేదు చూడు. 209. మేము అన్యాయపరులము కాము. 210. దీనిని (సుబోధకమైన గ్రంథం) తీసుకుని కిందికి దిగినవారు షైతానులుకారు. 211. ఈ పని వాటికి యుక్తమైనదీ కాదు. అవి అలా చేయనూ లేవు. 212. దీనిని వినే విషయంలో కూడా అవి దూరంగా ఉంచబడ్డాయి. 213. కనుక ప్రవక్తా! అల్లాహ్‌తో పాటు మరొక దేవుణ్ణి ఎవడినీ వేడుకోకు. అలా చేస్తే నీవు కూడ శిక్షింపబడేవారిలో చేరిపోతావు. నీ దగ్గరి బంధువులను భయపెట్టు. 214. 215. విశ్వాసులలో నిన్ను అనుసరించే వారిపట్ల మృదువుగా మెలుగు. 216. కాని ఒకవేళ వారు నీ పట్ల అవిధేయత చూపితే, అప్పుడు వారితో, "మీరు చేస్తున్న దానికి నేను బాధ్యుడను కాను" అని అను. 217. మహాశక్తిమంతుడైన ఆ అనంతకరుణామయుడిపై భారంమోపు. 218. ఆయన నిన్ను, నీవు లేచినప్పుడు చూస్తాడు, 219. సజ్దా చేసేవారిలో నీరాకపోకలను గమనిస్తాడు. 220. ఆయన అన్నీ వింటాడు, అన్నీ తెలిసినవాడు. 221. ప్రజలారా! షైతానులు ఎవరిపై దిగుతాయో నేను మీకు తెలుపనా? 222. అవి వంచకుడైన ప్రతి దుర్మార్గుడిపై దిగుతాయి. 223. గాలి వార్తలను చెవులలో ఊదుతాయి; వాటిలో అబద్ధాలు చెప్పేవే ఎక్కువ. 224. ఇక కవులు వారి వెనుక మార్గభ్రష్టులే నడుస్తూ ఉంటారు. 225. వారు ప్రతిలోయలో దారి తప్పటాన్నీ, 226. తాము ఆచరించని దానిని చెప్పటాన్నీ నీవు చూడటం లేదా?- 227. విశ్వసించి మంచి పనులు చేసేవారూ, అల్లాహ్‌ను అమితంగా స్మరించేవారూ, తమకు అన్యాయం జరిగినప్పుడు, కేవలం ప్రతిగా చర్యతీసుకునే వారూ తప్ప. అన్యాయం చేసే వారికి త్వరలోనే తెలిసిపోతుంది, వారు ఏ పర్యవసానానికి గురి అవుతారో.

**వాక్యాల సంబంధం :** ఈ వాక్యాల్లో హూద్ (అ), సాలిహ్(అ), లూత్ (అ), షుఐబ్ (అ) మొదలైన తమ తమ జాతుల్లో సాక్ష్యాధారాల రూపంలో సత్యసందేశాన్ని ప్రచారం చేశారని, వారు వీరందరినీ తిరస్కరించారని, అందరూ నాశనమయ్యారని, అల్లాహ్ (త) మహాశక్తిమంతుడని, గొప్పవాడని, తాము కోరినప్పుడు పట్టుకుంటాడని, దీనికి తోడు ఆయన కరుణామయుడని, వెంటనే పట్టుకోడని, సత్యతిరస్కారంపై వెంటనే శిక్షించడని, కాని ప్రజల సత్యాన్ని ప్రచారం చేశారని, వారు వీరందరినీ కాని ప్రజలు సత్యాన్ని తిరస్కరించినా మనం క్షేమంగా ఉన్నామని సంతోషిస్తారు. ఇలా భావించడం చాలా పెద్ద పొరపాటు.

**192-227. వాక్యాల వ్యాఖ్యానం:** ప్రవక్త ముహమ్మద్ (స)పై అవతరించబడిన దివ్యగ్రంథం ఖుర్‌ఆన్‌ను గురించి ప్రస్తావించటం జరిగింది. సూరా ప్రారంభంలోనూ, చివరిలోనూ ఖుర్‌ఆన్ గురించి పేర్కొనడం జరిగింది.

నిస్సందేహంగా ఈ ఖుర్‌ఆన్‌ను ప్రవక్త (స)పై అవతరింపజేశాడు. దీన్ని తీసుకొని పరిశుద్ధాత్మ జిబ్రయీల్ అవతరించటం జరిగింది. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

హాఫిజ్ ఇబ్నె కసీర్ (ర) ఇలా రాస్తున్నారు: మద్‌యన్ వారి వినాశన సంఘటనను ఖుర్‌ఆన్‌లోని మూడు సూరాల్లో పేర్కొనటం జరిగింది. సూరతుల్ ఆరాఫ్ 91, సూరతుల్ హూద్: 94. (తైసీరుర్రహ్మాన్)

మేము అవతరింపజేసిన ఈ ఖుర్‌ఆన్ ఒక పరిపూర్ణ భాషలో ఉంది. ఇందులో స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. ఎటువంటి సాకులకు తావులేదు. ఇవి మానవజీవితానికి మార్గదర్శకాలు.

ఒక రోజు ఆకాశం మేఘావృత్తంగా ఉన్నప్పుడు ప్రవక్త (స) తన అనుచరులతో కూర్చొని ఉన్నారు. ఇంతలోనే ప్రవక్త (స) మేఘాల గురించి చర్చించసాగారు. అప్పుడు ఒక వ్యక్తి ఇలా అన్నాడు, ప్రవక్తా! మీరు చాలా స్పష్టంగా పలుకుతున్నారు. నేను మీకంటే స్పష్టంగా మరెవరినీ చూడలేదు. అప్పుడు ప్రవక్త (స) ఇలా అన్నారు; "స్పష్టత నా స్వభావం నా భాషలోనే ఖుర్‌ఆన్ అవతరించబడింది. అల్లాహ్ కూడా దాని గురించి ప్రశంసించాడు. అంటే ఈ ఖుర్‌ఆన్ గౌరవ మర్యాదలు పూర్వీకుల్లో కూడా ఉన్నాయి. పూర్వప్రవక్తలందరూ నా గురించి, ఈ ఖుర్‌ఆన్ గురించి భవిష్యవాణి పలికి ఉన్నారు.

ఈసా బిన్ మర్యమ్ ఇలా అన్నారు, "ఓ ఇస్రాయీలీయులారా! నేను మీ అందరి వైపు పంపబడ్డాను. మరియు నాకంటే ముందు అవతరించిన తౌరాతును ధృవీకరిస్తున్నాను. ఇంకా నా తరువాత రాబోయే ప్రవక్తను గురించి శుభవార్త ఇస్తున్నాను. అతని పేరు అహ్మద్ ఉంటుంది. ముహమ్మద్ (స)ను విశ్వసించటానికి ఈ ధృవీకరణ చాలదా! ఇస్రాయీల్ పండితులు కూడా ఈ ఖుర్‌ఆన్‌ను గురించి తమ గ్రంథాల్లో చదివి ఉన్నారు. ఈ గ్రంథాల ద్వారా వీరు హితబోధ చేస్తూ ఉంటారు.

న్యాయశీలురు, ధర్మపరాయణులు అంటే తమ గ్రంథాలలో ప్రవక్త (స) గురించి ప్రస్తావించబడిందని ఒప్పుకునేవారు. వీటిలో ప్రవక్త (స) సద్గుణాలు, దైవదౌత్యం, అనుచర సంఘం గురించి ప్రస్తావన ఉంది. వీరిలో చాలా మంది విశ్వసించారు. అబ్దుల్లాహ్ బిన్ సలామ్, సల్మాన్ ఫారసీ మొదలైనవారు. తౌరాతులో, ఇంజీలులో ప్రవక్త (స) గురించి ప్రస్తావించబడిందని ధృవీకరించారు. అల్‌ఆరాఫ్-157ను చూడండి. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

మక్కా అవిశ్వాసులపై అకస్మాత్తుగా అల్లాహ్ శిక్ష విరుచుకుపడుతుందని అది వచ్చిన తరువాత రాకపోతే బాగుండేది అని వారు ఆశిస్తారని, అదే విధంగా ఫిర్‌ఔన్ చావును చూచి విశ్వసించాడు. కాని లాభం లేకపోయింది. సూరతుల్ ఆరాఫ్-70ని చూడండి. సూరతుల్ అన్‌ఫాల్-32ని చూడండి.

264 వాక్యంలో అల్లాహ్ (త) వారిని దైవశిక్ష కొరకు తొందరపడవద్దని హెచ్చరించాడు. మేము పాపాత్ములకు అధిక ఆయుష్షును, ధనాన్ని, సంపదలను ఇచ్చిన తర్వాత వారిని వ్యథాభరితమైన శిక్షలకు గురిచేసి శాశ్వతంగా నరకంలో ఉంచితే వారికి ఏం మంచి లభించింది.

### ఆరాధన అల్లాహ్‌కే:

అల్లాహ్‌ను నిర్మలమైన మనస్సుతో ఆరాధించాలని ఆదేశించబడింది. ముందు మీ దగ్గరి బంధువులను హెచ్చరించమని ఆ తరువాత క్రమంగా ఇతరులకూ దీని గురించి బోధించమని ప్రవక్త (స)ను ఆదేశించడం జరిగింది. మర్యమ్-97, హూద్-17ని చూడండి. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

192-194. ఈ ఖుర్‌ఆన్ నిశ్వప్రభువు గ్రంథమని, దీన్ని జిబ్రయీల్(అ) అల్లాహ్ ఆదేశానుసారం ముహమ్మద్ (స) హృదయంలోనికి అవతరింపజేశారని ఇది షైతానుల పని కాదని, ఎందుకంటే ఖుర్‌ఆన్ వారికి పనికిరానిదని. ఈ ఖుర్‌ఆన్ అల్లాహ్ వెలుగని ఇది మానవుల కొరకు మార్గదర్శకమని, షైతానుల పని కేవలం మార్గభ్రష్టతకు

గురిచేయడమేనని, షైతానులు దీనికి తరగని, షైతానులు ఖుర్ఆన్ వరకు చేరలేరని ఎందుకంటే దైవదూతల రక్షణలో ఈ ఖుర్ఆన్ అవతరిస్తుందని, అగ్నిజ్వాలల ద్వారా వీరిని తరమటం జరుగుతుందని, ఎందుకంటే ఖుర్ఆన్ రక్షణా బాధ్యతలు అల్లాహ్ తీసుకున్నాడని పేర్కొనబడింది. జిన్-8ని చూడండి.

# సూరతున్నమ్ల్ పరిచయం

సూరతున్నమ్ల్ మక్కాలో అవతరించబడింది. ఇందులో 93 వాక్యాలు ఉన్నాయి. ఏడు రుకూలు ఉన్నాయి. దీనికి ముందు సూరాలో ఈ ఖుర్ఆన్ జ్యోతిష్యం కాదని, కవిత్వం కాదని విశదపరచబడింది. ఇది అల్లాహ్ అవతరింపజేసిన దైవగ్రంథం. కాని కొందరు దాన్ని విశ్వసించటం లేదు. దాని గురించి హాస్యంగా, ఎగతాళిగా ప్రవర్తిస్తున్నారు. దేన్నిగురించి ఖుర్ఆన్ హెచ్చరిస్తుందో దాన్ని వారు చూడాలని కుతూహలపడుతున్నారు. దాన్ని చూసిన తరువాతనే విశ్వసిస్తామని పట్టుపడుతున్నారు. అయితే దాన్ని చూసేబదులు ప్రాచీన జాతుల చరిత్ర నుండి గుణపాఠం నేర్చుకోవాలని అల్లాహ్(త) హితబోధ చేస్తున్నాడు. ఈ గ్రంథాన్ని మార్గదర్శకంగా, శుభవార్తగా చేసి అల్లాహ్ (త) అవతరింపజేశాడని, అయితే దీని హృదయాల్లో దైవభీతి ఉన్నవారే విశ్వసిస్తారని, ఇహలోక సుఖాల, భోగవిలాసాల్లో తేలియాడుతున్న వారు దీన్ని విశ్వసించరని, వారు ఇప్పుడు విశ్వసించే స్థితిలో లేరని విశదపర్చబడింది. వెనుకటి సూరాలో అల్లాహ్ సద్గుణాలు అజీజ్, రహీమ్‌లను గూర్చి చర్చించడం జరిగింది. ఈ సూరాలో హకీమ్, అలీమ్ గురించి చర్చించడం జరిగింది. అంటే ఈ గ్రంథాన్ని వివేకవంతుడైన, ఆధిక్యతగల అల్లాహ్ అవతరింపజేశాడని, ఆయన ఏది చేసినా తన జ్ఞానం ఆధారంగా, వివేకంతో చేస్తాడు అని స్పష్టపర్చబడింది.

## 1-19. వాక్యాల అనువాదం:

*అనంత కృపాలుడు అపార కరుణామయుడు అయిన అల్లాహ్ పేరుతో*

1. తా. సీన్. ఇవి ఖుర్ఆన్‌కు, స్పష్టమైన గ్రంథానికి చెందిన వాక్యాలు. 2. విశ్వాసులకు పూర్తిగా మార్గదర్శకత్వం, శుభవార్తలూను. 3. వారు నమాజును స్థాపిస్తారు. జకాత్‌ను చెల్లిస్తారు. ఇంకా వారు పరలోకాన్ని పూర్తిగా నమ్ముతారు. 4. యథార్థం ఏమిటంటే, పరలోకాన్ని విశ్వసించని వారి కొరకు మేము వారి చేష్టలను ఆకర్షవంతమైనవిగా చేశాము. అందువల్ల వారు దారి తప్పి తిరుగుతూ ఉంటారు. 5. నీచమైన శిక్షకు గురిఅయ్యేది వారే. పరలోకంలో అందరికంటే ఎక్కువ నష్టపోయేది కూడా వారే. 6. ఓ ప్రవక్తా! నిస్సందేహంగా నీవు ఈ ఖుర్ఆన్‌ను వివేకవంతుడూ, జ్ఞానసంపన్నుడూ అయిన వానివైపు నుండి పొందుతున్నావు. 7. అప్పుడు మూసా తన ఇంటి వారితో ఇలా అన్నాడు, "నాకు అగ్నిలాంటి దొకటి కనిపించింది. నేను అప్పుడే అక్కడకుపోయి ఏదైనా వార్తను తీసుకువస్తాను లేదా మీరు కాచుకోవటానికి అగ్ని కణ్ణాన్నయినా తీసుకువస్తాను." 8. అతను అక్కడకు చేరినప్పుడు, ఒక ధ్వని ఇలా వినిపించింది, 'ఈ అగ్నిలోనూ, దాని పరిసరాలలోనూ ఉన్నవాడు శుభాలు కలవాడు. అల్లాహ్ పరిశుద్ధుడూ, సకల లోకా

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
طٰسٓ تِلْكَ اٰيٰتُ الْقُرْاٰنِ وَكِتَابٍ مُّبِيْنٍ ۙ
هُدًى وَّبُشْرٰى لِلْمُؤْمِنِيْنَ ۙ الَّذِيْنَ يُقِيْمُوْنَ الصَّلٰوةَ
وَيُؤْتُوْنَ الزَّكٰوةَ وَهُمْ بِالْاٰخِرَةِ هُمْ يُوْقِنُوْنَ ۙ اِنَّ
الَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ بِالْاٰخِرَةِ زَيَّنَّا لَهُمْ اَعْمَالَهُمْ فَهُمْ
يَعْمَهُوْنَ ۙ اُولٰٓئِكَ الَّذِيْنَ لَهُمْ سُوْٓءُ الْعَذَابِ وَهُمْ
فِي الْاٰخِرَةِ هُمُ الْاَخْسَرُوْنَ ۙ وَاِنَّكَ لَتُلَقَّى الْقُرْاٰنَ
مِنْ لَّدُنْ حَكِيْمٍ عَلِيْمٍ ۙ اِذْ قَالَ مُوْسٰى لِاَهْلِهٖٓ
اِنِّيْٓ اٰنَسْتُ نَارًا ۙ سَاٰتِيْكُمْ مِّنْهَا بِخَبَرٍ اَوْ اٰتِيْكُمْ
بِشِهَابٍ قَبَسٍ لَّعَلَّكُمْ تَصْطَلُوْنَ ۙ فَلَمَّا جَآءَهَا
نُوْدِيَ اَنْ بُوْرِكَ مَنْ فِي النَّارِ وَمَنْ حَوْلَهَا ۙ وَ
سُبْحٰنَ اللّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۙ يٰمُوْسٰٓى اِنَّهٗٓ اَنَا اللّٰهُ

العزيز الحكيم ۝٩ وألق عصاك ۚ فلما رآها تهتز
كأنها جان ولى مدبرا ولم يعقب ۚ يا موسى
لا تخف إني لا يخاف لدي المرسلون ۝١٠ إلا
من ظلم ثم بدل حسنا بعد سوء فإني غفور
رحيم ۝١١ وأدخل يدك في جيبك تخرج بيضاء
من غير سوء ۖ في تسع آيات إلى فرعون وقومه ۚ
إنهم كانوا قوما فاسقين ۝١٢ فلما جاءتهم آياتنا
مبصرة قالوا هذا سحر مبين ۝١٣ وجحدوا بها
واستيقنتها أنفسهم ظلما وعلوا ۚ فانظر كيف
كان عاقبة المفسدين ۝١٤ ولقد آتينا داود
وسليمان علما ۖ وقالا الحمد لله الذي فضلنا
على كثير من عباده المؤمنين ۝١٥ وورث
سليمان داود ۖ وقال يا أيها الناس علمنا منطق
الطير وأوتينا من كل شيء ۖ إن هذا لهو الفضل
المبين ۝١٦ وحشر لسليمان جنوده من الجن و
الإنس والطير فهم يوزعون ۝١٧ حتى إذا أتوا
على واد النمل قالت نملة يا أيها النمل
ادخلوا مساكنكم لا يحطمنكم سليمان وجنوده
وهم لا يشعرون ۝١٨ فتبسم ضاحكا من قولها و
قال رب أوزعني أن أشكر نعمتك التي أنعمت
علي وعلى والدي وأن أعمل صالحا ترضاه
وأدخلني برحمتك في عبادك الصالحين ۝١٩ و
تفقد الطير فقال ما لي لا أرى الهدهد أم كان

లకు ప్రభువు. 9. మూసా! ఇదిగో, నేను, అల్లాహ్‌ను, సర్వశక్తిమంతుడను, వివేకవంతుడను. 10. ఏదీ, నీవు కొంచెం నీచేతికర్రను విసరివెయ్యి." ఆ చేతికర్ర పాము మాదిరిగా కదలాడుతూ ఉండటం చూడగానే, మూసా వెన్నుచూపి పారిపోయాడు. వెనుకకు తిరిగి అయినా చూడలేదు. "మూసా! భయపడకు. నా సన్నిధిలో ప్రవక్తలు భయపడరు, 11. తప్పు చేసినవారు తప్ప. దుష్కార్యం చేసిన తరువాత అతను గనక దాన్ని సత్కార్యంగా మార్చుకుంటే, అప్పుడు నేను క్షమించే కరుణామయుణ్ణి. 12. కొంచెం నీ చేతిని చొకాలోకి దూర్చు. అది మెరిసిపోతూ ఎలాంటి బాధలేకుండానే బయటికి వస్తుంది. ఈ రెండు సూచనలు తొమ్మిది సూచనలలోనివి. ఫిర్ఔను వద్దకూ అతడి జాతి ప్రజల వద్దకూ తీసుకుపోయేందుకు ఇవ్వబడినవి. వారు పరమ దుర్మార్గులు." 13. కాని, స్పష్టమైన మా సూచనలు వారి ముందుకు వచ్చినప్పుడు, వారు "ఇది స్పష్టమైన మాయాజాలమే"అని అన్నారు. 14. వారు అన్యా యంగా, అహంకారంతో ఆ సూచనలను తిరస్కరించారు. అయితే వారి హృదయాలు మట్టుకు వాటిని అంగీకరిం చాయి. ఇక చూడు ఆ దుర్మార్గులకు ఎలాంటి గతి పట్టిందో. 15.మేము దావూద్‌కు, సులైమాన్‌కు జ్ఞానాన్ని ప్రసాదిం చాము. "విశ్వాసులైన అనేకమంది తన దాసులకంటే మాకు ఘనతను ప్రసాదించిన అల్లాహ్‌కు కృతజ్ఞ తలు"అని వారు అన్నారు. 16. సులైమాన్, దావూద్‌కు వారసుడయ్యాడు. అతను ఇలా అన్నాడు, "ప్రజలారా! మాకు పక్షుల భాషలు నేర్పబడ్డాయి. ఇంకా మాకు అన్ని రకాల వస్తువులు ఇవ్వబడ్డాయి. నిస్సందే హంగా ఇది స్పష్టమైన అనుగ్రహం." 17. సులైమాన్ కొరకు జిన్నాతుల, మానవుల, పక్షుల సైన్యాలు సమీ కరించ బడ్డాయి. అవి గట్టి క్రమశిక్షణలో ఉంచబడేవి. ఒకసారి అతను వాటిని తీసుకుని దండయాత్రకు బయలు దేరాడు. 18.చివరకు వారంతా చీమల లోయకు చేరు కున్నప్పుడు, ఒక చీమ ఇలా అన్నది, "చీమలారా! మీరు మీ పుట్టలలోకి దూరిపోండి, లేకపోతే సులైమాన్, అతని సైనికులు మిమ్మల్ని నలిపివేస్తారు. ఆ సంగతి వారికి తెలియకపోవచ్చు కూడా." 19. సులై మాన్ దాని మాట లకు మంద హాసంతో నవ్వి ఇలా అన్నాడు, "ప్రభూ! నన్ను అదుపులో ఉంచు, నీవు నాకూ, నా తల్లిదండ్రు లకూ చేసిన ఉపకారానికి నేను కృతజ్ఞతలు తెలుపుతూ ఉండేందుకు, నీకు నచ్చిన మంచిపనులు చేస్తూ ఉండేందుకు. నీ కారుణ్యంతో నన్ను సజ్జనులైన నీ దాసులలో చేర్చు."

**వాక్యాల సంబంధం:** ఖుర్ఆన్‌లో స్పష్టమైన ఆధారాలు, బుద్ధిపూర్వకమైన నిదర్శనాలు ఉన్నాయి. అయితే తీర్పుదినాన్ని విశ్వసించనివారు దీన్ని కూడా విశ్వసించరు. షైతాన్ ప్రాపంచిక వ్యామోహాలను వారికి ఆకర్షణీయంగా చూపిస్తున్నాడు. వాడి వెనుక వారు అంధులై ప్రవర్తిస్తున్నారు. వారు ఈ విధంగా మార్గం తప్పి అటూఇటూ తిరుగుతున్నారు. మూసా (అ)ను స్పష్టమైన నిదర్శనాలతో అల్లాహ్ ఫిర్ఔన్ వద్దకు పంపాడు. ఫిర్ఔన్, వాడి అనుచరులు ఇవి దైవసాక్ష్యాధారాలని తెలిసి కూడా మూసాను ప్రవక్తగా అంగీకరించలేదు. చివరికి వారు నాశనమయ్యారు అని ఈ వాక్యాల్లో ప్రస్తావించటం జరిగింది.

**1-19 వాక్యాల వ్యాఖ్యానం:**

**ఖుర్ఆన్ విశేషాలు:** మొదటి విశేషం ఏమిటంటే ప్రజలు వీటిని పఠిస్తూ ఉంటారు. రెండవ విశేషం ఏమిటంటే ఇతర దైవగ్రంథాల్లో ఇదీ ఒక దైవగ్రంథము. దీన్ని అల్లాహ్ (త) తన ప్రవక్తపై అవతరింపజేశాడు. మూడవ విశేషం ఏమిటంటే ఇది స్పష్టమైన గ్రంథం. ఈ గ్రంథం ఏకత్వాన్ని, ఏకదైవారాధనను, ఇతర ఆదేశాలనూ అతి స్పష్టంగా వివరించింది. ఖుర్ఆన్ తన విశేషాలతోపాటు విశ్వాసుల కొరకు మార్గదర్శకం, కారుణ్యం, దైవప్రీతి వంటిది. వీరు అల్లాహ్‌ను విశ్వసించి సత్కార్యాలు చేస్తారు. నమాజు స్థాపిస్తారు. జకాత్ చెల్లిస్తారు. తీర్పుదినం పట్ల పరిపూర్ణ విశ్వాసం కలిగి ఉంటారు.

తెలిసి వచ్చిన విషయం ఏమిటంటే విశ్వాసానికి, సత్కార్యాలకు దూరంగా ఉన్న వారికి ఖుర్ఆన్ వల్ల ఎటువంటి లాభం చేకూరదు. తీర్పుదినం పట్ల విశ్వాసమే సత్కార్యాలన్నింటికీ మూలకారణం. దాన్ని తిరస్కరించడం ఉపద్రవాలన్నిటికీ మూలకారణం. అల్లాహ్ (త) పరలోక విశ్వాసం లేని వ్యక్తి దృష్టిలో పాపకార్యాలను ఆకర్షణీయంగా చేసివేస్తాడు. అతని మనసు నుండి విచారణ, దైవశిక్షల భయం తొలగిపోతుంది. ఫలితంగా అతడు మనోకాంక్షల్లో, పాపకార్యాల్లో నిమగ్నమయిపోతాడు. ఈ విధంగా అతడు పాపసముద్రంలో మునిగిపోతుంటాడు. అతనిలోని సత్యాసత్యాలను పరికించే శక్తి క్షీణిస్తుంది. (తైసీరుర్రహ్మాన్)

అల్లాహ్ (త) మూసా (అ) వృత్తాంతాన్ని గుర్తుచేస్తున్నాడు. అల్లాహ్ (త) అతన్ని ఎన్నుకున్నాడు. అతనితో సంభాషించాడు. ఇంకా ఆశ్చర్యపరిచే అమోఘమైన మహత్యాలను, నిదర్శనాలను ప్రసాదించాడు. ఆ తరువాత అతన్ని ఫిర్ఔన్, వాడి సహచరుల వద్దకు పంపాడు. వారందరూ అతని మహత్యాలను ధిక్కరించారు. ఫలితంగా మూసా (అ)ను విధేయత చూపనూ లేదు, అనుసరించనూ లేదు.

**తౌబ (పశ్చాత్తాపం) ప్రత్యేకత:** ఇందులో మానవుల కొరకు గొప్ప శుభవార్త ఉంది. పాపకార్యాలకు పాల్పడిన వ్యక్తి తన వల్ల పొరపాటు జరిగిపోయిందని విచారించి నిర్మలమైన మనస్సుతో పశ్చాత్తాపం చెంది పాప కార్యాలకు దూరమై తన్నుతాను సరిదిద్దుకుంటే, అల్లాహ్ (త) అతని పశ్చాత్తాపాన్ని తప్పకుండా అంగీకరిస్తాడు. తాహా-20 చూడండి. మూసా (అ) కు రెండవ మహత్యం ఇవ్వబడింది. అదేమిటంటే చంకలో చేయి పెట్టి తీస్తే అమోఘంగా మెరిసేది. అల్లాహ్ (త) ఈ మహత్యాలను సత్యనిదర్శనాలుగా చేశాడు. వీటి ఆధారంగా మూసా (అ) ఫిర్ఔన్, వాడి సహ చరుల కళ్లు తెరచివేశాడు. దాన్ని వారు మాయాజాలంగా పరిగణించారు. మాంత్రికులతో తలపడ్డారు. వారిని ఓడించారు. మాంత్రికులు దాన్ని సన్మార్గభాగ్యంగా భావించి వెంటనే విశ్వసించారు.

అల్లాహ్ (త) తన దాసులైన, తన ప్రవక్తలైన దావూద్ (అ) మరియు సులైమాన్ (అ)లకు ప్రసాదించిన అనుగ్రహాలను, బహుమతులను గూర్చి తెలియపరుస్తున్నాడు. ఇద్దరికీ ఉభయలోకాల్లోనూ గొప్ప ఉన్నతస్థానాలు

ప్రసాదించాడు. వీరు ఇహలోకంలో రాజ్యం, అధికారం, బలగాలు కలిగి ఉన్నారు. ధార్మికపరంగా దైవప్రవక్తలుగా అత్యున్నత స్థానాల్ని అలంకరించారు.

అల్లాహ్ (త), సులైమాన్ (అ)కు ఎన్నో అనుగ్రహాలను ప్రసాదించాడు. తన అనుగ్రహం వల్ల అల్లాహ్ (త) సులైమాన్‌కు రాజ్యాన్ని ప్రసాదించాడు. సాయుధబలగాలు, మానవులను, జిన్నులను, పక్షులను ఆయనకు విధేయులుగా చేశాడు. సులైమాన్ (అ) పక్షుల భాషలు అర్థం చేసుకునేవారు. ఈ అనుగ్రహం ఇతరులెవరికీ లభించలేదు. అల్లాహ్, ఆయన ప్రవక్త (స) దీని గురించి మనకు తెలియపర్చారు.

ఒకసారి సులైమాన్ తన సర్వసన్నద్ధ సైన్యాన్ని తీసుకొని బయలుదేరారు. ఆయన చీమల ప్రాంతం గుండా పోతున్నారు. ఒక చీమ తన తోటి చీమలందరినీ తమతమ గృహాల్లో ప్రవేశించమని లేకపోతే సులైమాన్ సైన్యం తమని నలిపి వేస్తుందని హెచ్చరించింది. దాని ఈ మాటలు విని సులైమాన్ (అ) చిరునవ్వు నవ్వారు. ఆ తరువాత అల్లాహ్‌ను, 'ఓ అల్లాహ్! ప్రసాదించిన అనుగ్రహాలకు బదులుగా జంతువుల, పక్షుల భాషలను నేర్పి నందుకు నిన్ను కృతజ్ఞతలు తెలుపుకునే భాగ్యం నాకు ప్రసాదించు" అని ప్రార్థించారు.

---

## 20-44. వాక్యాల అనువాదం:

مِنَ الْغَآئِبِيْنَ ۝ لَاُعَذِّبَنَّهٗ عَذَابًا شَدِيْدًا اَوْ لَاَاذْبَحَنَّهٗٓ
اَوْ لَيَاْتِيَنِّيْ بِسُلْطٰنٍ مُّبِيْنٍ ۝ فَمَكَثَ غَيْرَ بَعِيْدٍ
فَقَالَ اَحَطْتُّ بِمَا لَمْ تُحِطْ بِهٖ وَجِئْتُكَ مِنْ سَبَاٍ بِنَبَاٍ
يَّقِيْنٍ ۝ اِنِّيْ وَجَدْتُّ امْرَاَةً تَمْلِكُهُمْ وَاُوْتِيَتْ
مِنْ كُلِّ شَيْءٍ وَّلَهَا عَرْشٌ عَظِيْمٌ ۝ وَجَدْتُّهَا وَقَوْمَهَا
يَسْجُدُوْنَ لِلشَّمْسِ مِنْ دُوْنِ اللّٰهِ وَزَيَّنَ لَهُمُ الشَّيْطٰنُ
اَعْمَالَهُمْ فَصَدَّهُمْ عَنِ السَّبِيْلِ فَهُمْ لَا يَهْتَدُوْنَ ۝
اَلَّا يَسْجُدُوْا لِلّٰهِ الَّذِيْ يُخْرِجُ الْخَبْءَ فِي السَّمٰوٰتِ وَ
الْاَرْضِ وَيَعْلَمُ مَا تُخْفُوْنَ وَمَا تُعْلِنُوْنَ ۝ اَللّٰهُ
لَآ اِلٰهَ اِلَّا هُوَ رَبُّ الْعَرْشِ الْعَظِيْمِ ۝ قَالَ سَنَنْظُرُ
اَصَدَقْتَ اَمْ كُنْتَ مِنَ الْكٰذِبِيْنَ ۝ اِذْهَبْ بِّكِتٰبِيْ
هٰذَا فَاَلْقِهْ اِلَيْهِمْ ثُمَّ تَوَلَّ عَنْهُمْ فَانْظُرْ مَاذَا
يَرْجِعُوْنَ ۝ قَالَتْ يٰٓاَيُّهَا الْمَلَؤُا اِنِّيْٓ اُلْقِيَ اِلَيَّ كِتٰبٌ

20. మరొక సందర్భంలో, సులైమాన్, పక్షులను పరిశీలించి ఇలా అన్నాడు, "హుద్‌హుద్ పక్షి నాకు కనిపించటం లేదేమిటి? అది ఎటైనా అదృశ్యమై పోయిందా? 21. నేను దానిని కఠినంగా శిక్షిస్తాను లేదా నరికివేస్తాను. అలాకాకపోతే, అది నాకు సరైన కారణం చూపవలసి ఉంటుంది." 22. ఆ తరువాత ఎంతో సేపు గడవలేదు, అది వచ్చి ఇలా అన్నది, "మీకు తెలియని సమాచారాన్ని నేను సేకరించాను. నేను సబాను గురించి నమ్మకమైన సమాచారాన్ని తీసుకు వచ్చాను. 23. నేను అక్కడ ఒక స్త్రీని చూశాను. ఆమె ఆ జాతిని ఏలుతోంది. ఆమెకు అన్ని రకాల వస్తు సామగ్రి ప్రసాదించబడింది. ఆమె సింహాసనం మహో జ్వలంగా ఉంది. 24. నేను చూశాను, ఆమె, ఆమె జాతివారు అల్లాహ్‌కు బదులు సూర్యుడి ముందు సాష్టాంగపడుతున్నారు." షైతాన్ వారి పనులను వారికి మనోహరమైనవిగా కనిపించేలా చేశాడు. వారిని రాజమార్గంపైకి పోకుండా నిరోధించాడు. 25. అందు వల్ల వారు ఈ ఋజుమార్గాన్ని పొందలేకపోతున్నారు. ఆకాశాలలోనూ, భూమిలోను దాగివున్న వస్తువులను వెలికి తీసేవాడూ, మీరు దాచేదాన్ని, 26. వ్యక్తపరచే దాన్నీ ఎరిగినవాడూ ఆయన తప్ప ఆరాధనకు అర్హుడైన వాడు ఎవ్వడూ లేడు. ఆయన మహోన్నతమైన అధికార పీఠానికి ప్రభువు. 27. సులైమాన్ ఇలా అన్నాడు, "ఇప్పుడే మేము చూస్తాము, నీవు నిజం చెప్పావో లేక అబద్ధాలు చెప్పేవారిలోని దానవో. 28. నా ఈ ఉత్తరాన్ని తీసుకుపో, దానిని వారివైపునకు విసరివేయి, తరువాత ఒకవైపునకు తొలగి, వారి ప్రతిస్పందన ఎలా

كَرِيْمٌ ۝ اِنَّهٗ مِنْ سُلَيْمٰنَ وَاِنَّهٗ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ
الرَّحِيْمِ ۝ اَلَّا تَعْلُوْا عَلَيَّ وَاْتُوْنِيْ مُسْلِمِيْنَ ۝ قَالَتْ
يٰۤاَيُّهَا الْمَلَؤُا اَفْتُوْنِيْ فِيْۤ اَمْرِيْ ۚ مَا كُنْتُ قَاطِعَةً
اَمْرًا حَتّٰى تَشْهَدُوْنِ ۝ قَالُوْا نَحْنُ اُولُوْا قُوَّةٍ وَّاُولُوْا
بَاْسٍ شَدِيْدٍ ۙ وَّالْاَمْرُ اِلَيْكِ فَانْظُرِيْ مَاذَا تَاْمُرِيْنَ ۝
قَالَتْ اِنَّ الْمُلُوْكَ اِذَا دَخَلُوْا قَرْيَةً اَفْسَدُوْهَا وَ
جَعَلُوْۤا اَعِزَّةَ اَهْلِهَاۤ اَذِلَّةً ۚ وَكَذٰلِكَ يَفْعَلُوْنَ ۝
وَاِنِّيْ مُرْسِلَةٌ اِلَيْهِمْ بِهَدِيَّةٍ فَنٰظِرَةٌ ۢبِمَ يَرْجِعُ
الْمُرْسَلُوْنَ ۝ فَلَمَّا جَآءَ سُلَيْمٰنَ قَالَ اَتُمِدُّوْنَنِ
بِمَالٍ فَمَاۤ اٰتٰىنِۦَ اللّٰهُ خَيْرٌ مِّمَّاۤ اٰتٰىكُمْ ۚ بَلْ اَنْتُمْ
بِهَدِيَّتِكُمْ تَفْرَحُوْنَ ۝ اِرْجِعْ اِلَيْهِمْ فَلَنَاْتِيَنَّهُمْ
بِجُنُوْدٍ لَّا قِبَلَ لَهُمْ بِهَا وَلَنُخْرِجَنَّهُمْ مِّنْهَاۤ اَذِلَّةً
وَّهُمْ صٰغِرُوْنَ ۝ قَالَ يٰۤاَيُّهَا الْمَلَؤُا اَيُّكُمْ
يَاْتِيْنِيْ بِعَرْشِهَا قَبْلَ اَنْ يَّاْتُوْنِيْ مُسْلِمِيْنَ ۝ قَالَ
عِفْرِيْتٌ مِّنَ الْجِنِّ اَنَا اٰتِيْكَ بِهٖ قَبْلَ اَنْ تَقُوْمَ
مِنْ مَّقَامِكَ ۚ وَاِنِّيْ عَلَيْهِ لَقَوِيٌّ اَمِيْنٌ ۝ قَالَ
الَّذِيْ عِنْدَهٗ عِلْمٌ مِّنَ الْكِتٰبِ اَنَا اٰتِيْكَ بِهٖ قَبْلَ
اَنْ يَّرْتَدَّ اِلَيْكَ طَرْفُكَ ۚ فَلَمَّا رَاٰهُ مُسْتَقِرًّا عِنْدَهٗ
قَالَ هٰذَا مِنْ فَضْلِ رَبِّيْ ۖ لِيَبْلُوَنِيْۤ ءَاَشْكُرُ اَمْ
اَكْفُرُ ۚ وَمَنْ شَكَرَ فَاِنَّمَا يَشْكُرُ لِنَفْسِهٖ ۚ وَمَنْ كَفَرَ
فَاِنَّ رَبِّيْ غَنِيٌّ كَرِيْمٌ ۝ قَالَ نَكِّرُوْا لَهَا عَرْشَهَا نَنْظُرْ

ఉంటుందో చూడు." 29. రాణి ఇలా పలికింది, "ఆస్థాన సభ్యులారా! నావైపునకు అతిముఖ్యమైన ఒక లేఖ విసరివేయబడింది. 30. అది సులైమాన్ తరపు నుండి వచ్చింది. కరుణామయుడూ, కృపాశీలుడూ అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభించబడింది. 31. అందులోని విషయం ఇలా ఉంది: 'నాకు వ్యతిరేకంగా తిరుగుబాటు వైఖరిని అవలంబించకు. ముస్లిం అయి నా వద్దకు వచ్చెయ్యి." 32. లేఖ వినిపించిన తరువాత రాణి ఇలా అన్నది, "జాతి నాయకులారా! ఈ విషయంలో మీరు నాకు సలహా ఇవ్వండి. నేను ఏ విషయంలోనూ మిమ్మల్ని సంప్రదించకుండా నిర్ణయం తీసుకోను." 33. దానికి వారు ఇలా సమాధానం చెప్పారు, "మేము బలవంతులం, పోరాడగలవారం. అయితే నిర్ణయం మాత్రం మీ చేతులలో ఉన్నది. ఏ ఆజ్ఞ ఇవ్వాలో స్వయంగా మీరే ఆలోచించుకోండి." 34. రాణి ఇలా అన్నది, "రాజులు ఏ దేశంలోనైనా జొరబడినప్పుడు, దానిని వారు నాశనం చేస్తారు. అక్కడి గౌరవనీయులను అవమానిస్తారు. వారు చేసేది ఇదే. 35. నేను వారివద్దకు ఒక కానుకను పంపిస్తాను, తరువాత నా దూతలు ఏమి జవాబు తీసుకువస్తారో చూస్తాను." 36. అతడు రాణిగారి దూత సులైమాన్ వద్దకు చేరుకున్నాడు. అప్పుడు సులైమాన్ ఇలా అన్నాడు, "ఏమిటి, మీరు ధనం ఇచ్చి నాకు సహాయం చేయదలచుకున్నారా? దేవుడు మీకు ఇచ్చిన దానికంటే నాకు ఇచ్చినది ఎంతో ఎక్కువ. 37. మీ కానుకను మీరే అనుభవించండి. ఓ దూతా! నిన్ను పంపిన వారి వద్దకు తిరిగి వెళ్లిపో, మేము వారిపైకి వారు ఎదిరించలేని సైన్యాలను తీసుకువస్తాము. మేము వారిని పరాభవించి అక్కడి నుంచి పారద్రోలుతాము. వారు అవమానితులై ఉండిపోతారు." 38. సులైమాన్ ఇలా అన్నాడు, "ఆస్థాన సభ్యులారా! వారు విధేయులై నా వద్దకు రాకమునుపే, మీలో ఎవరు ఆమె సింహాసనాన్ని నా దగ్గరకు తీసుకురాగలరు?" 39. జిన్నాతులలో బలిష్ఠుడైన ఒకడు ఇలా మనవి చేసుకున్నాడు, "మీరు మీ స్థానం నుండి లేవకముందే నేను దానిని తీసుకువస్తాను. నాకు ఆ శక్తి ఉంది, నమ్మకస్తుణ్ణి కూడా." 40. గ్రంథజ్ఞానం కల ఒకతను ఇలా అన్నాడు, "మీరు కళ్లుమూసి తెరిచేలోగా నేను దానిని తీసుకువస్తాను." సులైమాన్ తనముందు సింహాసనం పెట్టబడటం చూడగానే ఇలా అరిచాడు, "ఇది నా ప్రభువు అనుగ్రహం. నేను కృతజ్ఞతలు తెలుపుతానో లేక కృతఘ్నుడనై పోతానో పరీక్షించటానికి ఆయన ఇలా చేశాడు. ఎవడైనా

أَتَهْتَدِي أَمْ تَكُونُ مِنَ الَّذِينَ لَا يَهْتَدُونَ ۝ فَلَمَّا
جَاءَتْ قِيلَ أَهَٰكَذَا عَرْشُكِ ۖ قَالَتْ كَأَنَّهُ هُوَ ۚ وَ
أُوتِينَا الْعِلْمَ مِن قَبْلِهَا وَكُنَّا مُسْلِمِينَ ۝ وَصَدَّهَا
مَا كَانَت تَّعْبُدُ مِن دُونِ اللَّهِ ۖ إِنَّهَا كَانَتْ مِن قَوْمٍ
كَافِرِينَ ۝ قِيلَ لَهَا ادْخُلِي الصَّرْحَ ۖ فَلَمَّا رَأَتْهُ
حَسِبَتْهُ لُجَّةً وَكَشَفَتْ عَن سَاقَيْهَا ۚ قَالَ إِنَّهُ
صَرْحٌ مُّمَرَّدٌ مِّن قَوَارِيرَ ۗ قَالَتْ رَبِّ إِنِّي ظَلَمْتُ
نَفْسِي وَأَسْلَمْتُ مَعَ سُلَيْمَانَ لِلَّهِ رَبِّ الْعَالَمِينَ ۝
وَلَقَدْ أَرْسَلْنَا إِلَىٰ ثَمُودَ أَخَاهُمْ صَالِحًا أَنِ

కృతజ్ఞతలు తెలుపుకుంటే, అతని కృతజ్ఞతలు అతనికే లాభదాయకమవుతాయి. అలా చేయకుండా ఎవడైనా కృతఘ్నతకు పాల్పడితే, నా ప్రభువు నిరపేక్షాపరుడు, తనంతటతానే ఘనుడైన వాడు." 41. సులైమాన్ ఇలా అన్నాడు, 'మెదలకుండా ఆమె సింహాసనాన్ని ఆమె ముందు పెట్టండి. సరైన విషయానికి చేరుతుందో లేక ఋజుమార్గం పొందని వారిలోనే ఉండిపోతుందో చూద్దాము." 42. రాణి వచ్చినప్పుడు, ఆమెను, "నీ సింహాసనం ఇలాంటి దేనా?" అని అడగబడింది. దానికి ఆమె, "ఇది అచ్చంగా అలాంటిదే. మేము ఇంతకు ముందే విషయం తెలుసుకుని విధేయులమై (ముస్లిములమై) పోయాము అని అన్నది. విశ్వసించకుండా 43. ఆమెను ఆపి ఉంచిన విషయం, అల్లాహ్‌ను వదలి ఆమె పూజిస్తూ ఉండిన దైవాల ఆరాధనే. ఎందుకంటే, ఆమె అవిశ్వాస జాతికి చెందిన స్త్రీ. 44. రాజగృహంలో ప్రవేశించు అని ఆమెకు చెప్పటం జరిగింది. ఆమె దానిని చూసి, అది నీటి కొలను అని అనుకున్నది. అందులో దిగటానికి ఆమె తన కాళ్ల మీది వస్త్రాన్ని పైకి ఎత్తి పట్టుకున్నది. అప్పుడు సులైమాన్, 'ఇది గాజుతో చేయబడిన నున్నని నేల మాత్రమే" అని అన్నాడు. అప్పుడు ఆమె ఎలుగెత్తి ఇలా అన్నది, "నా ప్రభూ! నేను నా ఆత్మకు అన్యాయం చేసుకుంటూ ఉండేదాన్ని. ఇప్పుడు నేను సులైమాన్‌తో పాటు సకలలోకాల ప్రభువైన అల్లాహ్ పట్ల విధేయతను స్వీకరిస్తున్నాను."

---

వెనుకటి వాక్యాల్లో అల్లాహ్ ప్రియభక్తుల గురించి పేర్కొనడం జరిగింది. ఈ వాక్యాల్లో దావూద్(అ) మరియు సులైమాన్ (అ)లపై గల అల్లాహ్ అనుగ్రహాలను గురించి చర్చించటం జరిగింది. వారు ఎల్లప్పుడూ అల్లాహ్ (త) మాకు దైవప్రసాదాలను అనుగ్రహించి మమ్మల్ని పరీక్షిస్తున్నాడని భావించేవారు.

## 20-44 వాక్యాల వ్యాఖ్యానం:

ప్రయాణంలో ఒక రోజు సులైమాన్ పక్షులను విచారించడం జరిగింది. హుద్‌హుద్ అప్పుడు అక్కడ హాజరుకాలేదు. హుద్‌హుద్ సులైమాన్ (అ)కు నీటి జాడ తెలిపేవాడు. అక్కడ జిన్నాతులు త్రవ్వి నీళ్లు ఉపయోగించేవారు. ఇలాంటి సందర్భంలోనే హుద్‌హుద్ లేకపోవటం జరిగింది. సులైమాన్(అ) ఆగ్రహించి సరైన కారణం తెలుపనిచో వాడిని కఠినంగా శిక్షిస్తాను అని అన్నారు. కొంతసేపటికి హుద్‌హుద్ హాజరయ్యాడు. కారణం కూడా చెప్పాడు. నేను చూసి వచ్చింది మీకు తెలియదని, నేను యమన్ నగరం సబా నుండి సత్యవార్త తీసుకుని వచ్చాను. అక్కడ నేను ఒక స్త్రీని పరిపాలిస్తూ ఉండగా చూశాను. అల్లాహ్ (త) ఆమెకు అనేక రకాల అనుగ్రహాలను, గొప్ప సింహాసనాన్ని ప్రసాదించాడు. దానిపై కూర్చొని ఆమె పరిపాలిస్తూ ఉంది అని అన్నాడు.

వ్యాఖ్యానకర్తలు ఆమె పేరు బిల్ ఖీస్‌గా పేర్కొన్నారు. హుద్‌హుద్ ఇలా అన్నాడు; "ఆమెను, ఆమె రాజ్యప్రజలను సూర్యున్ని ఆరాధిస్తూ ఉండగా నేను చూశాను. షైతాన్ వారి పాపాలను ఆకర్షణీయంగా చేసి

చూపుతున్నాడు. వారిని సన్మార్గం నుండి వారించి ఉన్నాడు. అందువల్లే వారు మార్గభ్రష్టతకు గురయ్యారు. అల్లాహ్‌ను వదలి ఇతరుల్ని ఆరాధిస్తున్నారు అని తెలియపరిచాడు.

హాఫిజ్ ఇబ్నె కసీర్ ఇలా వ్రాస్తున్నారు: "హుద్‌హుద్ ఏకదైవారాధన వైపు ఆహ్వానించాడు. బహుదైవారాధన నుండి వారించాడు. అందువల్లే వాడిని చంపటం నిషిద్ధం."

అబూహురైరహ్ ఉల్లేఖనం: "ప్రవక్త (స) నాలుగు రకాల పక్షులను చంపటాన్ని నిషేధించారు. అవి చీమలు, హుద్‌హుద్, తేనెటీగ, ఒకరకమైన ప్రాణి. (అహ్మద్, అబూదావూద్, ఇబ్నెమాజ)

సులైమాన్ (అ) హుద్‌హుద్ మాటలు విని ఇలా అన్నారు: నీవు సత్యం పలుకావో, అసత్యం పలికావో నేను నిన్ను పరీక్షించి చూస్తాను. ఈ ఉత్తరాన్ని తీసుకొని వెళ్లి వారి ముందు పడేయి. ఆ తరువాత ఒక ప్రక్కకు తొలగి నిశ్శబ్దంగా ఏం చేస్తారో చూడు. హుద్‌హుద్ వెళ్లి అలాగే చేశాడు. ఆమె ఒడిలో ఉత్తరం పడేశాడు. ఆ మహారాణి భయపడి ఆ ఉత్తరాన్ని చదివి తన సభికులతో నా వద్దకు ఒక అత్యుత్తమైన లేఖ పంపబడింది. ఇది సులైమాన్ (అ) పంపిన ఉత్తరం. ఇంకా అనంతకరుణామయుడు, అపాకృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభించబడింది. దీని సారాంశం ఇలా ఉంది: మీరు మహారాజుల్లా ప్రవర్తించకండి, అహంకారంగా ప్రవర్తించ కండి. నాకు ఇచ్చి పంపబడిన ధర్మాన్ని విశ్వసించండి మరియు నా సభలోకి హాజరవ్వండి."

బిల్‌ఖీస్ ప్రతినిధులు ఆమె పంపిన విలువైన కానుకలతో సులైమాన్ సభకు వచ్చి వాటన్నిటినీ అతనికి సమర్పించారు. కాని ఆయన వాటిని స్వీకరించలేదు. ఇంకా ఇలా అన్నాడు: మీరు నన్ను ధనం ఇచ్చి సంతోష పరచాలని ప్రయత్నిస్తున్నారు. మీ అవిశ్వాస పాపకార్యాలు చూసీచూడకుండా ఉండాలని. మిమ్మల్ని విడిచిపెట్టాలని అల్లాహ్ (త) నాకు మీకంటే ఎంతో అధికంగా ప్రసాదించాడు. ఆయన నన్ను ప్రవక్త పదవిని కూడా ప్రసాదించాడు. రారాజును చేశాడు. జిన్నులను, మానవులను, పక్షులను, జంతువులను, గాలులను నా అధీనంలో ఉంచాడు. మీరు ఈ కానుకలు వెనక్కి తీసుకు వెళ్ళండి. మీరు ఈ ప్రాపంచిక వరప్రసాదాల పట్ల సంతోషగా ఉన్నారు. మీరు ముస్లింలై నా వద్దకు రాకపోతే ఒక మహాసైన్యాన్ని తీసుకొని వచ్చి వారిపై దాడి చేస్తాను. దాన్ని ఎదిరించే శక్తి వారిలో లేదు. అందరినీ అవమానపరచి సబా నగరం నుండి తీసివేస్తాను."

ఆమె ప్రతినిధులు సులైమాన్ సందేశాన్ని తీసుకొని వెనక్కి వచ్చారు. సులైమాన్ ప్రాపంచిక వ్యామోహాలను అభిలషించే రాజు కాదని, అల్లాహ్ ప్రవక్త అని ఆమెకు తెలిసిపోయింది. విశ్వసించే నిమిత్తం ఆమె బయలుదేరింది. సులైమాన్ (అ)కు జిన్నుల ద్వారా ఆమె వస్తుందనే వార్త తెలిసింది. ఆమె ఇంకా కొంచెం దూరంలోనే ఉండగా, సులైమాన్ (అ) తన సభికులతో ఆమె మహా సింహాసనాన్ని ఆమె రాకముందు ఎవరు తీసుకు వస్తారని అడిగాడు. ఆయన మాటలు విని జిన్నుల్లో ఒకడు సభ ముగిసే లోపల నేను తీసుకు వస్తానని అన్నాడు. మరొకడు రెప్పపాటులో తీసుకు వస్తానని అన్నాడు.

ఏది ఏమైనా ఆ మహాసింహాసనం రెప్పపాటులో సులైమాన్ (అ) ముందు ప్రత్యక్షమయింది. దాన్ని చూసి, "ఇదంతా అల్లాహ్ ప్రసాదమే నాలో ఈ శక్తి ఎక్కడిది" అని అన్నారు. ఎవరు కృతజ్ఞతలు చూపితే, దాని లాభం వారికే కలుగుతుంది. వాస్తవంగా అల్లాహ్ (త) దాసుల అవిశ్వాసాన్ని భరిస్తూ వారికి ఎన్నో వరప్రసాదాలను బహూకరిస్తున్నాడు. (తైసీరుర్రహ్మాన్)

**45-59 వాక్యాల అనువాదం:**

45. సమూద్ జాతి వైపునకు మేము వారి సోదరుడు సాలిహ్‌ను, "అల్లాహ్‌ను ఆరాధించండి" అనే సందేశాన్ని ఇచ్చి పంపాము. అప్పుడు వారు ఒక్కసారిగా ఘర్షించు కునే రెండు వర్గాలుగా చీలిపోయారు. 46. సాలిహ్ ఇలా అన్నాడు, "నా జాతి ప్రజలారా! మేలుకు బదులు కీడు కోసం ఎందుకు తొందరపెడుతున్నారు?

اعْبُدُوا اللَّهَ فَإِذَا هُمْ فَرِيقَانِ يَخْتَصِمُونَ ﴿٤٥﴾
قَالَ يَا قَوْمِ لِمَ تَسْتَعْجِلُونَ بِالسَّيِّئَةِ قَبْلَ
الْحَسَنَةِ لَوْلَا تَسْتَغْفِرُونَ اللَّهَ لَعَلَّكُمْ تُرْحَمُونَ ﴿٤٦﴾
قَالُوا اطَّيَّرْنَا بِكَ وَبِمَن مَّعَكَ قَالَ طَائِرُكُمْ

అల్లాహ్‌ను క్షమాభిక్ష కోసం ఎందుకు అర్థించరు? మీరు కనికరించబడవచ్చుకదా!" వారు ఇలా అన్నారు, 47. "మేము నిన్నూ, నీ సహచరులనూ అపశకునపు సూచనలుగా పరిగణిస్తున్నాము." సాలిహ్ ఇలా జవాబు చెప్పాడు, "మీ మంచి శకునాలు మీ చెడ్డ శకునాలు అన్నీ అల్లాహ్ వద్దనే ఉన్నాయి. అసలు విషయం ఏమిటంటే, మీరు పరీక్షించబడుతున్నారు." 48. ఆ నగరంలో తొమ్మిది మంది ముఠానాయకులు ఉన్నారు. వారు దేశంలో అల్లకల్లోలాన్ని సృష్టిస్తూ ఉంటారు, ఎలాంటి సంస్కరణ కార్యాన్నీ చేసేవారు కాదు. 49. వారు పరస్పరం ఇలా అనుకున్నారు, "దేవునిపై ప్రమాణం చేసి ఇలా ప్రతిజ్ఞ చెయ్యండి, మేము సాలిహ్‌పై, అతని కుటుంబ సభ్యులపై దాడి చేస్తాము. ఆ తరువాత అతని సంరక్షకునితో, అతని కుటుంబం హత్య చేయబడినప్పుడు మేము అక్కడ లేము. మేము నిజమే పలుకుతున్నాము అని చెబుదాము." 50. వారు ఈ విధంగా పన్నాగం పన్నారు. ఒక పన్నాగాన్ని మేము కూడా పన్నాము. దానిని గురించి వారికి తెలియనే తెలియదు. 51. ఇక చూడండి, వారి పన్నాగం పర్యవసానం ఏమయిందో! మేము వారినీ, వారి జాతి మొత్తాన్ని సర్వనాశనం చేసివేశాము. 52. అవిగో వారి గృహాలు, ఎలా ఖాళీగా పడి ఉన్నాయో చూడండి, వారు చేస్తూ ఉన్న దుర్మార్గానికి ఫలితంగా. జ్ఞానులకు ఇందులో ఒక గుణపాఠం ఉంది. విశ్వసించి, 53. అవిధేయతకు దూరంగా ఉన్న వారిని మేము కాపాడాము. 54. మేము లూత్‌ను పంపాము. అతను తన జాతి వారితో, ఇలా అనిన సందర్భాన్ని జ్ఞాపకం తెచ్చుకో, 'మీరు చూస్తూ అశ్లీల కార్యం చేస్తారేమిటి? 55. ఇదేనా మీ నడవడిక, కామతృష్ణను తీర్చుకోవటానికి స్త్రీలను వదలిపెట్టి పురుషుల వద్దకు పోతారేమిటి? వాస్తవానికి మీరు చాలా అజ్ఞానపు పని చేస్తున్నారు." 56. కానీ, ఈ సమాధానం తప్ప మరొకటి అతని జాతివారు ఇవ్వలేదు; వారు ఇలా అన్నారు; "లూత్ కుటుంబాన్ని మీ పట్టణం నుంచి వెళ్లగొట్టండి. వారు మహాపవిత్రులట!" 57. చివరకు మేము అతనినీ అతని కుటుంబాన్నీ రక్షించాము. అతని భార్యను తప్ప. ఆమె, వెనుక ఉండిపోవాలని మేము నిర్ణయించాము. 58. మేము వారిపై ఒక వర్షాన్ని కురిపించాము. అది హెచ్చరించబడిన వారి విషయంలో అత్యంత ఘోరమైన వర్షం. 59. ఓ ప్రవక్తా! ఇలా అను, 'స్తోత్రం అల్లాహ్‌కు మాత్రమే తగినది. ఆయన ఎన్నుకున్న ఆయన దాసులకు శాంతి కలుగుగాక! వారిని ఇలా అడగడి, అల్లాహ్ శ్రేష్ఠుడా లేక ఆయనకు సాటిగా వారు కల్పించే దేవుళ్లు శ్రేష్ఠులా?

عِنْدَ اللّٰهِ بَلْ اَنْتُمْ قَوْمٌ تُفْتَنُوْنَ ﴿٤٧﴾ وَكَانَ فِي
الْمَدِيْنَةِ تِسْعَةُ رَهْطٍ يُّفْسِدُوْنَ فِي الْاَرْضِ وَلَا
يُصْلِحُوْنَ ﴿٤٨﴾ قَالُوْا تَقَاسَمُوْا بِاللّٰهِ لَنُبَيِّتَنَّهٗ وَ
اَهْلَهٗ ثُمَّ لَنَقُوْلَنَّ لِوَلِيِّهٖ مَا شَهِدْنَا مَهْلِكَ
اَهْلِهٖ وَاِنَّا لَصٰدِقُوْنَ ﴿٤٩﴾ وَمَكَرُوْا مَكْرًا وَّمَكَرْنَا

مَكْرًا وَّهُمْ لَا يَشْعُرُوْنَ ﴿٥٠﴾ فَانْظُرْ كَيْفَ كَانَ
عَاقِبَةُ مَكْرِهِمْ اَنَّا دَمَّرْنٰهُمْ وَقَوْمَهُمْ اَجْمَعِيْنَ ﴿٥١﴾
فَتِلْكَ بُيُوْتُهُمْ خَاوِيَةًۢ بِمَا ظَلَمُوْا اِنَّ فِيْ ذٰلِكَ
لَاٰيَةً لِّقَوْمٍ يَّعْلَمُوْنَ ﴿٥٢﴾ وَاَنْجَيْنَا الَّذِيْنَ اٰمَنُوْا وَ
كَانُوْا يَتَّقُوْنَ ﴿٥٣﴾ وَلُوْطًا اِذْ قَالَ لِقَوْمِهٖٓ اَتَاْتُوْنَ
الْفَاحِشَةَ وَاَنْتُمْ تُبْصِرُوْنَ ﴿٥٤﴾ اَئِنَّكُمْ لَتَاْتُوْنَ الرِّجَالَ
شَهْوَةً مِّنْ دُوْنِ النِّسَآءِ بَلْ اَنْتُمْ قَوْمٌ تَجْهَلُوْنَ ﴿٥٥﴾
فَمَا كَانَ جَوَابَ قَوْمِهٖٓ اِلَّآ اَنْ قَالُوْٓا اَخْرِجُوْٓا اٰلَ لُوْطٍ
مِّنْ قَرْيَتِكُمْ اِنَّهُمْ اُنَاسٌ يَّتَطَهَّرُوْنَ ﴿٥٦﴾ فَاَنْجَيْنٰهُ
وَاَهْلَهٗٓ اِلَّا امْرَاَتَهٗ قَدَّرْنٰهَا مِنَ الْغٰبِرِيْنَ ﴿٥٧﴾ وَ
اَمْطَرْنَا عَلَيْهِمْ مَّطَرًا فَسَآءَ مَطَرُ الْمُنْذَرِيْنَ ﴿٥٨﴾
قُلِ الْحَمْدُ لِلّٰهِ وَسَلٰمٌ عَلٰى عِبَادِهِ الَّذِيْنَ
اصْطَفٰى آٰللّٰهُ خَيْرٌ اَمَّا يُشْرِكُوْنَ ﴿٥٩﴾

వెనుకటి వాక్యాల్లో దావూద్(అ) మరియు సులైమాన్ (అ)లను గురించి ప్రశంసించటం జరిగింది. ఈ వాక్యాల్లో సమూద్ జాతిని గురించి పేర్కొనడం జరిగింది. ఈ జాతి చాలా పెద్ద సంఖ్యలో ఉండేది. వీరిలో అనేక వర్గాలు ఉండేవి. వారు ఎప్పుడూ యుద్ధాల్లో నిమగ్నమయి ఉండేవారు. సాలిహ్ (అ) వీరిని సరిదిద్దే ప్రయత్నం చేశారు. కాని వారు సాలిహ్ (అ)ను చంపటానికి కూడా వెనుకాడలేదు. చివరికి వారిపై కఠినమైన దైవశిక్ష అవత రించింది. వారికి గొప్పగొప్ప భవనాలు ఉండేవి. వాటిపట్ల వీరు గర్వపడేవారు. ఇవన్నీ శిథిలాలుగా మారిపోయాయి. మక్కా అవిశ్వాసులు గుణపాఠం నేర్చుకోవడానికి ఈ శిథిలాలు మిగిలి ఉన్నాయి.

**45-59 వాక్యాల వ్యాఖ్యానం:**

ఆ సింహాసనం రాగానే దానిలో కొన్ని మార్పులు చేశారు. ఆమె వచ్చి ఆ సింహాసనాన్ని చూచింది. ఆమె చాలా బుద్ధి, జ్ఞానం, వివేకం గలది. ఇది నా సింహాసనమే అని పలికింది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

మొదటి విషయం సులైమాన్ (అ) ఉత్తరం. రెండవది ఆమె కానుకలు. మూడవది ఆమె ప్రతినిధుల ధృవీకరణ, వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని ఆమె వెంటనే నేను సులైమాన్ (అ)ను అనుసరిస్తూ అల్లాహ్‌ను విశ్వసిస్తున్నాను అని నేను ముస్లిమ్‌నని ప్రకటించింది.

అల్లాహ్ ఆదేశం: మేము సమూద్ జాతి వద్దకు వారి సోదరుడు సాలిహ్‌ను ప్రవక్తగా పంపాము. ఆయన వారిని అల్లాహ్‌నే ఆరాధించమని హితబోధ చేశారు. ఒక వర్గం వారి సందేశాన్ని స్వీకరించింది. ఇతరులు తిరస్కరించి విగ్రహారాధనను ఎన్నుకున్నారు. సాలిహ్ (అ) హితబోధ వారిపై ప్రభావం చూపలేదు. సమాధానంగా వారు, ఓ సాలిహ్! మేము నిన్ను, నీ అనుచరులను అపశకునాలుగా భావిస్తున్నాము.

నువ్వు ఈ కొత్త భావాన్ని ప్రారంభించినప్పటి నుండి మాకు నష్టమే కలుగుతుంది. దానికి సాలిహ్ (అ) మీకు కలిగే లాభనష్టాలకు అల్లాహ్‌యే కారణమని, ఇవ్వడం ఇవ్వకపోవడం అంతా ఆయన ఇష్టమేనని విశదపరిచారు. వాస్తవం ఏమిటంటే మీకు నచ్చిన దాన్ని, మంచిగా నచ్చని దాన్ని చెడుగా అపశకునంగా భావిస్తున్నారు.

ఆ తరువాత అల్లాహ్ (త) తన ప్రవక్తను "ఆ అల్లాహ్ గొప్పవాడా? లేక అల్లాహ్‌ను కాదని వారు పూజిస్తున్నవారు గొప్పవారా?" అని అవిశ్వాసుల్ని ప్రశ్నించమని ఆదేశించాడు. విగ్రహారాధనలో ఎటువంటి లాభం లేదని అవిశ్వాసులకూ తెలుసు. అయితే ఇదంతా అజ్ఞానం, అహంకారం, పక్షపాతం వల్ల జరుగుతుంది.

★ ★ ★